SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక చందా వివరాలు
విజయవాడ ఎడిషన్ మాత్రం
(ఆదివారపు సంచికతోసహా)

	ఏజంటుద్వారా రూ. పై.	పోస్టుద్వారా రూ. పై.
సంవత్సర చందా	64—50	73—00
అర్ధ సంవత్సరం	32—25	36—50
3 నెలల చందా	16—50	18—25
నెల చందా	5—50	6—25

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
క్రొత్త సీరియల్‌తో వ్యంగ్య చిత్రాలతో తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది
తప్పక చదవండి

303981
STATE INFORMATION CENTRE ANDHRA PRADESH HYDERABAD

ఉదయం *** విజయవాడ మంగళవారం 7—3—1972 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 58 సంచిక 332 వెల 16 పైసలు రిక్షాలకు 2 పైసలు మొత్తం 18 పైసలు

రాష్ట్రశాసనసభ మిగతా 126 నియోజకవర్గాలలో రేపే పోలింగ్

రంగంలో మొత్తం 448 మంది అభ్యర్థులు: 30 స్థానాల్లో ముఖాముఖి; 47 స్థానాలలో ముక్కోణం పోటీ

ఎన్నికకు నిలచిన ప్రముఖులలో కాకాని, రామలింగ రాజు సహా 8 మంది మంత్రులు, 5 గురుమాజీమంత్రులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 6:

రాష్ట్ర శాసనసభకు మిగిలిన 126 నియోజకవర్గాలలో ఎల్లుండి 8 వ తేదీన పోలింగ్ జరుగుతుంది. 134 నియోజకవర్గాలలో ఆసక్తి ఈ ఎన్నికలు జరగవలసి ఉండగా 8 స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులు పోటీలేకుండా ఎన్నికైనారు.

8వ తేదిన జరిగే పోలింగ్‌లో 30 స్థానాలలో ముఖాముఖి పోటీ, 47 స్థానాలలో ముక్కోణపు పోటీ, 20 స్థానాలలో చతుర్ముఖ పోటీ, 1.5 స్థానాలలో పంచముఖ పోటీ జరుగుతోంది. తొమ్మిది స్థానాలలో ఆరుగురు అభ్యర్థుల వంతున, మూడు స్థానాలలో ఏడుగురు వంతున ఒక స్థానంలో ఎనిమిది మంది వంతున పోటీ చేస్తున్నారు. 126 స్థానాలకు 448 మంది పోటీ చేస్తున్నారు

మార్చి 8వ తేదీన ఈ పోటీలో ఉన్న ప్రముఖులలో వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం (ఉయ్యూరు) విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు (రాజోలు) సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు (కడియం) ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం ఆలీ అన్సారీ (మహబూబ్ నగర్) పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు, (తాడేపల్లి), సమాచార శాఖ మంత్రి శ్రీ అక్కిరాజు వాసుదేవరావు (పాలకొల్లు), శ్రీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి పద్మా భాస్కరరెడ్డి (సోరంట) ఉన్నారు.

మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. రంగారావు (అశ్వారావుపేట), మాజీ మంత్రులు శ్రీ టి. వి. రాములు (గోపాలపురం) శ్రీ రాజాసాగి సూర్యనారాయణరాజు (నర్సీపట్నం), కె. వి. నారాయణరెడ్డి (కమలాపురం), శ్రీ బలరామిరెడ్డి (ఇం. కాళాపట్టి) పోటీలో ఉన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి టి. రంగారెడ్డి (ఆర్మూరు), కె. వి. కేశవులు (సిరిగారు), పి. పి. కె. శాదిపూర్ శ్రీ భట్టం శ్రీరామమూర్తి (పరవడ) గారలు ఈ పోటీలో ఉన్నారు.

శాసనసభ కాంగ్రెసు ప్రధాన సచేతక్ శ్రీ శ్రీరామరెడ్డి పరిగిలోను, శాసనసభ కాంగ్రెసు పక్షం కార్యదర్శి శ్రీమతి భవనం జయప్రద వినుకొండ నియోజకవర్గంలోనూ పోటీ చేస్తున్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. వి. ఎస్. సుబ్బరాజు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కత్తిపేట నియోజకవర్గం, తెలంగాణా ప్రాంతీయ సంఘం మాజీ అధ్యక్షులు హయగ్రీవాచారి పోటీచేస్తున్న పునీపురం, మితవాద కమ్యూనిస్టు నాయకులు శ్రీ బద్దెల్లా రెడ్డి కమ్యూనిస్టు నాయకుడు పోటీ చేస్తున్న ఇందురి, శ్రీ స్వర్ణ వేమయ్య (నర్సీపట్నం) పోటీ చేస్తున్న నియోజకవర్గాలలో కూడా 8 వ తేదీనే పోలింగు జరుగుతుంది.

ఆ రోజు పోలింగ్ జరగవలసి ఉన్న గజపతినగరం, ఉంగుటూరు, కోడుమూరు, కోయిలకుంట్ల, పాణ్యం, మక్తల్, తాండూరు, చిన్నూరు నియోజక వర్గాలలో కాంగ్రెసు అభ్యర్థులు పోటీ లేకుండా ఎన్నికైనందున అక్కడ పోలింగ్ అవసరము లేకపోయింది. కోయిలకుంట్ల నుండి ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, ఉంగుటూరు నుండి మార్కెటింగ్ శాఖ మంత్రి శ్రీ చింతలపాటి సీతారామచంద్రవరప్రసాద మూర్తిరాజు, తాండూరు నుండి పురపాలక శాఖ మంత్రి ఎం. మాణిక్‌రావు, చిన్నూరు నుండి తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు కోదాటి రాజమల్లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

శ్రీకాకుళంజిల్లాలో ఇచ్ఛాపురం, పాలకొండ, పార్వతీపురం, పెదమనపురం, శ్రీకాకుళం, ఎచ్చెర్ల నియోజకవర్గాల్లో ముఖాముఖి పోటీ, పాతపట్నంలో ముక్కోణపు పోటీ, ఉమరకూరు, పాండురులలో పంచముఖ పోటీ జరుగుతున్నాయి.

విశాఖపట్నం జిల్లాలోని జమి, చోడవరం, నియోజకవర్గాలలో ముఖాముఖి పోటీ, భీమునిపట్నం, పాడుగుల, నర్సీపట్నంలలో ముక్కోణపు పోటీ, పరవడ, పాయకరావుపేట, నియోజకవర్గాలలో చతుర్ముఖ పోటీ, విశాఖపట్నం—1 నియోజకవర్గంలో పంచముఖ పోటీ జరుగుతాయి.

తూర్పు గోదావరి జిల్లా తుని, రాజోలు నియోజకవర్గాల్లో ముఖాముఖి, కడియం, పెద్దాపురం, ప్రత్తిపాడు, కొత్తపేటలలో ముక్కోణపు పోటీ, పిఠాపురంలో చతుర్ముఖ పోటీ, రామచంద్రాపురం, అల్లవరం, నియోజకవర్గాలలో పంచముఖ పోటీ, తాళ్లరేవులో 7 గురు అభ్యర్థుల పోటీ జరుగనున్నది.

పశ్చిమగోదావరి జిల్లా చింతపూడిలో ముఖాముఖి పోటీ, పాలకొల్లు, ఉండి, పెనుగొండలలో ముక్కోణపు పోటీ, తణుకులో చతుర్ముఖ పోటీ, అత్తిలి, గోపాలపురంలలో ఆరుగురు అభ్యర్థుల పోటీ చేస్తున్నారు.

కృష్ణాజిల్లా తిరువూరు, ఉయ్యూరులలో ముఖాముఖి పోటీ, ముదినేపల్లి, నిడుమోలులో ముక్కోణపు పోటీ, బందరు, జగ్గయ్యపేటలలో చతుర్ముఖ పోటీ జరుగనున్నది. కంకిపాడులో ఆరుగురు అభ్యర్థులు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గములో ఎనిమిదిమంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

గుంటూరుజిల్లా మాచెర్లలో ముఖాముఖి పోటీ, దుగ్గిరాల, బాపట్ల, గుంటూరు—2, పెదకూరపాడు, వినుకొండలలో ముక్కోణపు పోటీ, రేపల్లె, తాడికొండలలో పంచముఖ పోటీ జరుగుతాయి.

ఒంగోలుజిల్లా అద్దంకి, సంతనూతలపాడు, కొండపి, కనిగిరి, దర్శి, మార్కాపురంలలో ముక్కోణపు పోటీ, చీరాలలో పంచముఖ పోటీ జరుగుతున్నాయి.

నెల్లూరుజిల్లా గూడూరులో ముఖాముఖి పోటీ, ఉదయగిరి, రాపూర్, సర్వేపల్లి, కోవూరులలో ముక్కోణపు పోటీలు జరుగుతాయి.

చిత్తూరుజిల్లా పలమనేరు, మదనపల్లి నియోజకవర్గాలలో ముక్కోణపు పోటీ, వాయల్పాడులో చతుర్ముఖ పోటీ, కాళహస్తి, పలమనేరు, బంగారుపాళెంలలో పంచముఖ పోటీ, సత్యవేడులో ఆరుగురు అభ్యర్థుల పోటీ జరుగుతాయి.

కడపజిల్లా రాయచోటి, జమ్మలమడుగులలో ముఖాముఖి పోటీ, కోడూరు ప్రొద్దుటూరులలో చతురు పోటీ జరుగుతాయి.

అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో ముఖాముఖి పోటీ, గోరంట్ల, హిందూపురం, తాడిపత్రిలలో ముక్కోణపు పోటీ, మడకశిరలో చతుర్ముఖ పోటీ, గుత్తిలో పంచముఖ పోటీ, సింగనమలలో ఆరుగురు అభ్యర్థుల పోటీ జరుగుతాయి.

కర్నూలు జిల్లా డోణాచలంలో ముఖాముఖి పోటీ, ఆదోనిలో పంచముఖ పోటీ, ఆలూరులో ఏడుగురు అభ్యర్థుల మధ్య పోటీ జరుగుతున్నది.

మహబూబ్‌నగర్ జిల్లా నాగర్‌కర్నూలు, నారాయణపేటలో ముఖాముఖి పోటీ, షాద్‌నగర్ మహబూబ్‌నగర్, ఆలంపూర్‌లలో ముక్కోణపు పోటీలు జరుగుతున్నాయి.

హైదరాబాద్‌జిల్లా పరిగి, ఇబ్రహీంపట్నంలలో ముఖాముఖి పోటీ, చేవెళ్లలో

(మిగతా 3 వ పేజీ)

మంగళవారంనాటి పోలింగ్ డైరీ

న్యూఢిల్లీ, మార్చి 6: రేపు మంగళవారం నాడు మూడు రాష్ట్రాలలో మొత్తం 229 నియోజక వర్గాలలో పోలింగ్ జరుగుతుంది.

రాష్ట్రాలు	మొత్తం సీట్లు	పోలింగ్ జరిగే నియోజకవర్గాలు
ఒస్సా	114	68
బీహార్	218	80
మహారాష్ట్ర	270	81

బీహార్, మహారాష్ట్రలకు రేపు రెండవ ధఫా పోలింగు జరుగుతుంది. బీహార్‌లో 86, మహారాష్ట్రలో 103 స్థానాలకు ఆదివారం నాడు పోలింగు జరిగింది.



షేక్ ముజిబుర్ ఢాకా చేరిక

ఢాకా, మార్చి 6: ప్రధాని షేక్ ముజిబుర్ రహ్మాన్ రష్యాలో అయిదు రోజులు పర్యటించి నేడిచ్చటికి తిరిగి రాగానే ఘనమైన స్వాగతమివ్వబడింది. వేలకొలదిమంది స్త్రీలు, పురుషులు, అవామీలీగు కార్యకర్తలు, విద్యార్థులు విమానాశ్రయానికి వచ్చి, సోవియెట్ విడిచినప్పటి నుంచి "షేక్ ముజిబుర్ దిగుతూ ఉండగా నినాదాలు చేశారు. విమానాశ్రయం వెలుపల కూడా పెక్కుమంది "జై బంగ్లా" —బంగ్లా—సోవియెట్ మిత్రత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు.

"వోటు వేసి కివేరు రాకే చెల్లుతుంది. కాని ముందేసే టప్పుడు నా తరం గుర్తు చూసి వెయ్యకోరుతునా . . ."

800 మంది వోటర్ల కిటుక

గయ, మార్చి 6: గయ జిల్లాలో కాంచే నియోజకవర్గంలోని మహుదూన్ పోలింగు కేంద్రానికి చెందిన 800 మంది వోటర్లు పోలింగులో పాల్గొనడానికి నిరాకరించారు.

ఈ నియోజకవర్గంలో నిన్న పోలింగు జరిగింది. తమ కార్యక్రమాలేవీ అమలు జరగ లేదని, ఏ రాజకీయ పార్టీ కూడా తమ నిషయంలో శ్రద్ధ చూపలేదని వోటర్లు చెప్పారు.

రాజకీయ పార్టీలు కార్యకర్తలు ఈ వోటర్లకు ఎంతగా ప్రలోభాలిచ్చినా ప్రయోజనం లేక పోయింది.

అమెరికా అధ్యక్షుడు శ్రీ నిక్సన్ ఇటీవల చైనా సందర్శించినప్పుడు అడుగు గౌరవార్థం ఏర్పాటైన విందులో చైనా ప్రధాని చౌ ఎన్—లైతో టోస్ట్ కలుపుతున్న దృశ్యం

ఎన్నికల ఫలితాల సమాచారం

తంతి—తపాలా శాఖ ఏర్పాట్లు

న్యూఢిల్లీ, మార్చి 6: రాష్ట్ర శాసన సభల ఎన్నికల ఫలితాలు చెప్పడానికి తంతి—తపాలా శాఖ వారు దేశంలో 71 సమాచార కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఢిల్లీనుంచి టెలిప్రింటర్ ద్వారా ఈ కేంద్రాలకు ఎన్నికల ఫలితాల వివరాలు తెలియజేస్తారు.

ప్రజలు ఈ కేంద్రాలద్వారా రాష్ట్రాలు—పార్టీల వారీగాను, ముఖ్యమంత్రుల నియోజక వర్గాల వారీగాను ఎన్నికల ఫలితాలను అడిగి తెలుసుకోవచ్చు.

ఈ సమాచారం అందజేయడానికిగాను తంతి—తపాలా శాఖ సిబ్బంది 5000 మందిని కోట్లు తెప్పించు కేంద్రాలకు పంపించారు.

తూర్పు గోదావరిజిల్లా నగరం రిజర్వుడ్ నియోజకవర్గంలో ఆదివారంనాడు జరిగిన పోలింగులో 70 శాతం వోట్లు పోలైనాయి. కాంగ్రెసు అభ్యర్థికి ఎక్కువ పడినట్లు చెప్పుకుంటున్నారు.

ప్రజలు భరవసాగా ఉండడం తగదు

దేశం తీవ్ర ప్రమాదాలు ఎదుర్కొనే స్థితిలో వున్నదని శ్రీమతి ఇందిరాగాంధి హెచ్చరిక

లూధియానా, మార్చి 6: భారతదేశం తీవ్ర ప్రమాదాలను ఎదుర్కొనే స్థితిలో వున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు ప్రజలను హెచ్చరించారు.

ఇక్కడకు 32 కిలో మీటర్ల దూరంలో గల జగ్రాలో జరిగిన ఎన్నికల ప్రచారసభలో ప్రసంగిస్తూ పాకిస్తాన్ పై యిటీవల సాధించిన విజయం, పోరు విరమణ దృష్ట్యా ప్రజలు భరవసాతో వుండిపోరాదని శ్రీమతి గాంధి చెప్పారు.

భారత్ ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకోడానికి భారత్‌పై ఒత్తిడి తేవడానికి కొన్ని దేశాలు ప్రయత్నిస్తున్నవని ఆమె అన్నారు. తన ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యాన్ని గాని విదేశాల ఒత్తిడికి గాని భారత్ సహించబోదని ఆమె చెప్పినప్పుడు ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

ఎన్నికల ప్రచారం నిమిత్తం పంజాబ్‌లో శ్రీమతి గాంధి పర్యటించడం యిది రెండవ సారి.

దేశ సరిహద్దులో వున్న పంజాబ్‌లో యిటీవలి కాలంలో బలహీనమైన ప్రభుత్వాలు ఏర్పడినవని, యివి ప్రజల సంక్షేమానికి అంతగా కృషి చేయలేక పోయటయని శ్రీమతి గాంధి చెప్పారు.

సోషలిస్టు విధానాలను అనుసరించి ధనికులు పేదల మధ్య వ్యత్యాసాన్ని తగ్గించే సుస్థిర ప్రభుత్వం పంజాబ్‌కు అత్యవసరమని ఆమె అన్నారు.

వ్యాపారాయిక భూములను స్వాధీనపర్చుకోవాలన్న సంకల్పం ప్రభుత్వానికి ఏ మాత్రం లేదని, పోగా తైతులు ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చి వారిని పటిష్టం చేయడమే ప్రభుత్వ విధానమని ప్రధాని ఉద్ఘాటించారు.

తైతులను పటిష్టం చేయకపోతే, భారత్ ఆర్థికంగా సాధ్యవంతం కాజాలదని శ్రీమతి గాంధి అన్నారు.

—:o:—

రాజస్థాన్‌లో 67 స్థానాల్లో ప్రథమఘట్టం పోలింగు

ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడు, 5 గురు మహిళలు సహా 345 మంది అభ్యర్థుల పో

జైపూర్, మార్చి 6: రాజస్థాన్‌లో నేడు 67 నియోజకవర్గాలలో ప్రథమఘట్టం పోలింగు జరిగింది.

ఈ రాష్ట్రంలోని 25 జిల్లాలలోను 52 లక్షల మంది వోటర్లు వున్నారు. 6903 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

పాలిజిల్లాలో దేసురి నియోజకవర్గంలో పోలింగు జరగలేదు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి పోటీలేకుండా ఎన్నికైనారు.

నేడు పోలింగు జరిగిన కేంద్రాలలో 345 మంది అభ్యర్థులు పోటీలో వున్నారు. వీరిలో రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ బర్కతుల్లాఖాన్, ఆయన మంత్రివర్గ సభ్యులుకూడా వున్నారు.

కాంగ్రెసు టిక్కెట్టు నిరాకరించబడినా ఇండిపెండెంటుగా పోటీచేస్తున్న శాసన సభ సభాపతి శ్రీ ఎస్. ఎస్. ఆచార్య నిలబడిన మాలి నియోజకవర్గంలో కూడా నేడు పోలింగు జరిగింది.

దుంగర్‌పూర్ మాజీ సంస్థానాధీశుడు శాసన సభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీలక్ష్మణ్ సింగ్, జనసంఘం నేత నాయకుడు శ్రీ భైరాన్‌సింగ్ షెకావత్‌లు కూడా నేడు పోటీలో వున్నారు. ఎలుగురు కాంగ్రెసు అభ్యర్థులు, ఒక సంస్థా కాంగ్రెసు అభ్యర్థిని పోటీలో వున్నారు.

నేడు పోలింగు జరిగిన 64 స్థానాలలోను 64 వోట్లు కాంగ్రెసు అభ్యర్థులు వున్నారు. సి. పి. ఐ.తో కుదుర్చుకున్న ఒడంబడిక ప్రకారం కాంగ్రెసు పార్టీ, సి. పి. ఐ.కి అయిదు సీట్లు కేటాయించింది.

స్వతంత్ర పార్టీ—41, జనసంఘం—39, సోషలిస్టు పార్టీ—17, సంస్థా కాంగ్రెసు—13, సూర్యిస్టు పార్టీ—10, సి. పి. ఐ—3, విశాలాంధ్రనాపార్టీ—1, రిపబ్లికన్ పార్టీ—1, ఇండిపెండెంట్లు—156 మంది వున్నారు

అల్వార్ జిల్లాలోని తిజారా నియోజకవర్గంలో ముఖ్యమంత్రి శ్రీ బర్కతుల్లాఖాన్ పోటీచేస్తున్నారు ఇక్కడ పోలింగు మొదటి మూడు గంటలలోనూ మందగించి తరువాత ఊపందుకుంది. ఇక్కడ పోలింగు మొదటి మూడు గంటలలోనుమందకొడిగా వున్నా, ఆ తర్వాత నుంచి ముమ్మరంగా సాగింది

జైపూర్ సమీపంలోని గన్‌హినగర్ నియోజకవర్గంలో జనసంఘం నాయకుడు భైరాన్‌సింగ్ షేఖావత్ పోటీచేశారు. ఇక్కడ పోలింగ్ మొదటి మూడు గంటలలోనుమందకొడిగా జరిగింది. ఉదయం 11 గంటలకల్లా 50 శాతం పైగా వోట్లు పోలయినవి. అయిదుగురు అంధులు కూడా వచ్చి వోటు చేశారు.

గాంధినగర్‌లోని యూనివర్సిటీ పోలింగ్ కేంద్రంలోకూడా పోలింగు హెచ్చుగా జరిగింది.

జోహ్రిబజార్, హవామహల్, కిషన్‌పోల్ కేంద్రాలలో మొదట మందకొడిగా వున్నా ఆ తర్వాత పోలింగు ముమ్మరంగా సాగింది.

మణిపూర్ లో

మణిపూర్‌లో నేడు 19 నియోజకవర్గాలలో ప్రథమఘట్టం పోలింగు జరిగింది.

కర్ఫ్యూవల్ల ఉదయం 8—30 గంటలవరకు పోలింగు బాగా మందకొడిగా జరిగింది. మణిపూర్ దక్షిణ జిల్లాలోని రెండు పోలింగు కేంద్రాలలో మూడు గంటలలో 28 వోటర్లు మాత్రమే వోట్లు వేశారు.

కర్ఫ్యూ తగ్గగానే అన్ని పోలింగు కేంద్రాలలోను పోలింగు ముమ్మరంగా సాగింది.

నల్గొండజిల్లా గ్రామంలో పోలీస్ కాల్పులు: ఇద్దరి మృతి

మూక దౌర్జన్యానికి దిగిన ఫలితం: విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో కూడా ఎన్నికలకొట్లాటలు

హైదరాబాద్, మార్చి 6: నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలో జిజ్ఞ గ్రామం వద్దగల ఒక పోలింగు కేంద్రం సమీపంలో పెచ్చరిల్లిన గుంపును చదరగొట్టడానికి పోలీసులు నిన్న కాల్పులు జరుపగా ఇద్దరు వ్యక్తులు మరణించారని నేడిక్కడకు అధికార పూర్వకంగా సమాచారం చేరింది.

200 మంది గల గుంపును చెదరగొట్టడానికి పోలీసు బృందం వెళ్ళగా గుంపులోని వారు దుర్జన్యానికి దిగి పోలీస్ సబ్‌ఇన్స్పెక్టరును కొట్టారని పేర్కొనబడింది. ఈ సంఘటన నిన్న సాయంత్రం జరిగింది.

పోలింగు కేంద్రానికి సమీపంలో వుండరాదని ధూరంగా వెళ్ళాలని పోలీసులు చెప్పగా గుంపులోనివారు నిరాకరించి, రాళ్ళు విసిరి, సబ్‌ఇన్స్పెక్టరును, ప్రక్కనున్న పోలీసులను కొట్టారు.

గుంపులోవున్న ఒక వ్యక్తి తుపాకితో కాల్పులు జరుపగా పోలీసు అధికారి ఒకరు గాయపడ్డారు. అప్పుడు పోలీస్ కాన్‌స్టేబిల్ రెండు సరులను తుపాకి కాల్పులు జరుపగా ఇద్దరు వ్యక్తులు మరణించారు.

గాయపడిన సబ్‌ఇన్స్పెక్టరును, పోలీసును నల్గొండజిల్లా ఆసుపత్రికి చేర్చారు.

విశాఖపట్నం జిల్లా చోడవరం నియోజకవర్గంలోని పరవగ్రామంలో కొత్త కాంగ్రెసు, సంస్థా కాంగ్రెసు కార్యకర్తల మధ్య జరిగిన కొట్లాటలో పదకొండు మంది గాయపడ్డారు. వీరిలో ఒక కొత్త కాంగ్రెసు కార్యకర్తకు తీవ్రంగా గాయాలు తగిలినవి.

పెద్దకలి నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ లోకనాథం, మరి కొందరు కార్యకర్తలు జీపులో వెడుతున్నారు. బకటూర్పీలో స్వతంత్రకార్టీ కార్యకర్తలు ప్రయాణం చేస్తున్నారు. తటూర్పీ, జీపు నిన్న మధ్యాహ్నం వుండి రైల్వేక్రాసింగ్ సమీపంలో ఒకదానికొకటి ఢీ కొనగా శ్రీ లోకనాథం, అయనతో పాటు వున్న నలుగురు కార్యకర్తలు గాయపడ్డారు.

అనకాపల్లి నియోజకవర్గంలోని కుత్తూరు గ్రామంలో కాంగ్రెసు, సి. పి. ఐ. కార్యకర్తల మధ్య నిన్న కొట్లాట జరుగగా పది మంది కాంగ్రెసు కార్యకర్తలు గాయ పడ్డారని అధికారవార్తలు వచ్చాయి.

అనకాపల్లి నియోజకవర్గంలోని కొత్తూరు గ్రామంలో కాంగ్రెస్, కమ్యూనిస్టు అభ్యర్థుల మద్దతుదార్లు మధ్య జరిగిన సంఘర్షణలలో పది మంది కాంగ్రెస్ కార్యకర్తలు స్వల్పంగా గాయపడ్డారని, ఇక్కడకు వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

కడపజిల్లా ఉప్పరుపల్లి గ్రామంలో ఒక గ్రామస్థుని ఎవరో కత్తితో పొడిచారనే వదంతి పుట్టడంతో ఆ గ్రామస్థులు ఎడికి గ్రామంలో 8 మందల మందికి పైగా వోటర్లున్నారు. తమ గ్రామానికి అధికారులు పంచి నీరు సమకూర్చనందుకు నిరసనగా వారు ఎన్నికలను బహిష్కరించారు.

నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గానికి చెందిన నర్సిల్ల గ్రామంలో ప్రధానమైన సరుపాయాలు యింతవరకు సమకూర్చబడనందున ఎన్నికల్లో పాల్గొనడానికి ఆ గ్రామస్థులు నిరాకరించారు.

మెదక్ జిల్లా అధ్యక్షునికి సంజాయిషి నోటీసు

హైదరాబాదు, మార్చి 6: కాంగ్రెస్ అభ్యర్థులకు వ్యతిరేకంగా పని చేసినందుకు గాను మెదక్ జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ పి. నరసింహారెడ్డిపై ఎందుకు చర్య తీసుకోరాదో సంజాయిషీ చెప్పవలసిందిగా నోటీసు జారీచేసినట్టు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ నేడు తెలియజేశారు.

మానం కూడా అందింది.

అమలాపురంలో

అమలాపురం నియోజక వర్గంలో కొన్ని చోట్ల స్వల్పంగా సంఘటనలు జరిగాయి. పెక్కుమందికి స్వల్పంగా గాయాలు తగిలాయి

అమలాపురంలో రిక్షా కార్మికుల సంఘం అధ్యక్షులు శ్రీ కె. వి. రాఘవులు, శ్రీ వాడేపు రాజేశ్వరరావు గార్లు స్వల్పంగా గాయపడ్డారు. కాంగ్రెస్ — ఇండిపెండెంటు అభ్యర్థుల మధ్య గలాటాలో ఒక వ్యానుకు నష్టం సంభవించింది. ఉద్రిక్త పరిస్థితుల కారణంగా పట్టణంలో పది రోజులు 144 వ సెక్షన్ జారీ చేశారు.

పాకిస్తాన్‌లో ఏమిటి?

న్యూఢిల్లీ, మార్చి 6: పాకిస్తాన్ రేడియోలో అధ్యక్షుడు శ్రీ భుట్టో ప్రసంగించవలసిన సమయం తర్వాత, పది నిముషాల వరకు సైనిక గీతాలాపన వినవస్తున్నది.

రాత్రి 7—45 గం. లకు రాష్ట్రపతి ప్రసంగం వింటారు అని ఆ రేడియో చెప్పింది. కాని 7—55 గం.ం వరకు రాష్ట్రపతి ప్రసంగం వినరాలేదు. సైనిక సంగీతం వినవచ్చింది.

—:o:—

తెలంగాణాలో 2 గ్రామాల ప్రజలచే ఎన్నికల బహిష్కరణ

హైదరాబాద్, మార్చి 6: రెండు గ్రామాలకు చెందిన వోటర్లు, తమ గ్రామాలకు ప్రధానమైన సదుపాయాలు సమకూర్చబడనందుకు నిరసనగా నిన్న జరిగిన శాసన సభా ఎన్నికలలో పాల్గొనడానికి నిరాకరించారని యిక్కడకు అధికార పూర్వకంగా సమాచారం అందింది.

నిజామాబాద్ జిల్లా జుక్కల్ నియోజకవర్గానికి చెందిన పెద్ద ఎడికి గ్రామంలో 8 వందల మందికి పైగా వోటర్లున్నారు. తమ గ్రామానికి అధికారులు పంచి నీరు సమకూర్చనందుకు నిరసనగా వారు ఎన్నికలను బహిష్కరించారు.

ఇందుర్తికి ప్రత్యేక అధికారి: సేన్‌వర్మకు రాష్ట్ర సి.పి.ఐ. విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 6: మార్చి 8వ పోలింగ్ జరగనున్న ఇందుర్తి (కరీంనగర్ జిల్లా)లో స్థానిక కాంగ్రెస్ వారుం ప్రవర్తన పట్టాన్య పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చూచేందుకు ఒక ప్రత్యేకాధికారిని పంపవలసిందిగా కోరుతూ కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ మండలి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ న్యూఢిల్లీలోని ఎన్నికల ప్రధాన కమిషనర్‌కు టెలిగ్రాం పంపారు.



ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్
ముషీరాబాద్, హైదరాబాదు

టెండరు నోటీసు

ఈ క్రింద తెలియపర్చినటువంటి ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్‌ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌కు సంబంధించి ప్రదేశములలో తేది 1—4—1972 నుండి 31—3—1974 వరకు ఈ క్రింద వివరించిన ధంగా కాంటీనులు, సంచ్ఛదుకాణములు, కిళ్లీ, సోడా దుకాణములు, బుక్‌స్టాల్స్, సైకిల్‌స్టాండ్సు, బన్‌క్రీం స్టాల్సు వగైరా రిఫ్రెష్‌మెంటు స్టాల్సును నడుపుకొను బిడ్డరు సరియైన, ప్రఖ్యాతిచెందిన కంట్రాక్టర నుండి నిర్ణీత ఫారములలో సీలు వేసిన టెండరు కోరుచున్నవి.

డివిజను పేరు	స్టాలు తరహా	ప్రదేశము	ధరావతు రు.
1	2	3	4
సిటీ డివిజన్	కాంటీన్	1. బర్కట్‌పురా డిపో	500
		2. సికింద్రాబాద్ డిపో	500
		3. కూకట్‌పల్లి డిపో	500
	బుక్‌స్టాల్	1. రెసిడెన్సి టెర్మినస్ (స్థలం మాత్రం)	100
	పిన్‌షాప్	1. రెసిడెన్సి టెర్మినస్ (స్థలం మాత్రం)	125
హైదరాబాద్ డివిజన్	కాంటీన్	1. సిటి బస్‌స్టేషన్ గౌలిగూడ, హైదరాబాద్	500
		2. తిరుమల (స్థలం మాత్రం)	500
		3. మనుర్తి (డిటో)	500
		4. సటాన్‌చెరువు (డిటో)	500
		5. కడప	500
		6. మహబూబ్‌నగర్ బస్‌స్టాండు స్థలం మాత్రం)	500
		7. మహబూబ్‌నగర్ బస్‌డిపో (డిటో)	500
	బుక్‌స్టాలు	1. సిటిబస్‌స్టేషన్ (స్థలం మాత్రం)	100
		2. నంద్యాల (స్థలం మాత్రం)	100
		3. ఆదోని	100
		4. మహబూబ్‌నగర్(స్థలంమాత్రం)	100
	సైకిలుస్టాండు	1. సిటి బస్‌స్టేషను (స్థలంమాత్రం) (బోర్డింగుపాయింట్)	100
		2. సిటి బస్‌స్టేషన్ (డిటో) (అల్రైటింగ్ పాయింట్)	100
	సోడాస్టాలు	1. నంద్యాల	125
	పిన్‌షాపు	1. మహబూబ్‌నగర్ బస్‌స్టాండు (స్థలంమాత్రం)	125
		2. నంద్యాల	125
	పండ్లస్టాలు	1. నంద్యాల	150
	ఫ్రూట్సిగూడ్స్ వెండర్	1. మహబూబ్‌నగర్ బస్‌స్టాండు	50
	పచ్చిమిరపకాయల బజ్జీ వెండరు	1. మహబూబ్‌నగర్ బస్‌స్టాండు	50
కరీంనగర్ డివిజన్	కాంటీను	1. కరీంనగర్ బస్‌స్టాండు	500
		2. సిద్దిపేట (స్థలంమాత్రం) శాఖాహార కాంటీన్)	500
		3. మెదక్ (కొత్తబస్‌స్టాండు)	500
		4. మెదక్ (పాతబస్‌స్టాండు)	500
		5. సంగారెడ్డి	500
		6. నిజాంసాగర్ (మెడ్)	500
	పిన్‌షాపు	1. కరీంనగర్	125
		2. సిద్దిపేట (స్థలంమాత్రం)	125
		3. హుజురాబాద్ (")	125
		4. నిజాంసాగర్	125
		5. నుంతని స్థలంమాత్రం)	125
		6. జోగిపేట	125
		7. జగిత్యాల (కొత్త బస్‌స్టాండు) (స్థలం మాత్రం)	125
	పండ్లస్టాలు	1. కరీంనగర్	150
		2. సిద్దిపేట	150
		3. మెదక్ (కొత్తబస్‌స్టాండు)	150
		4. నిజాంసాగర్	150
	బుక్‌స్టాలు	1. కరీంనగర్	100
		2. సిద్దిపేట (స్థలం మాత్రం)	100
		3. మెదక్ (కొత్త బస్ స్టాండు.)	100
	సోడాస్టాలు	1. కరీంనగరు	125
	ఫ్రూట్సిస్టాలు	1. సిద్దిపేట (స్థలం మాత్రం)	100
	పూలస్టాలు	1. సిద్దిపేట (స్థలం మాత్రం)	100
వరంగల్ డివిజన్	కాంటీన్	1. హనుమకొండ (కొత్తబస్‌స్టాండు) స్థలం మాత్రం.	500
		2. ములుగు	500
		3. భద్రాచలం (స్థలం మాత్రం.)	500
		4. ఖమ్మం	500
		5. నల్గొండ	500
		6. నరసంపేట	500
	బుక్ స్టాలు	1. హనుమకొండ (పాతబస్‌స్టాండు.)	100
		2. హనుమకొండ (కొత్తబస్ స్టాండు స్థలం మాత్రం.)	100
		3. ములుగు	100
		4. భద్రాచలం	100
		5. మార్కెట్‌పల్లి, (స్థలం మాత్రం.)	100
		6. ఖమ్మం	100
		7. నల్గొండ	100
		8. నరసంపేట	100
	పిన్‌షాపు	1. హనుమకొండ (పాతబస్‌స్టాండు.)	125
		2. హనుమకొండ (కొత్తబస్ స్టాండు. స్థలం మాత్రం)	125
		3. ములుగు	125
		4. భద్రాచలం	125
		5. మార్కెట్‌పల్లి (స్థలం మాత్రం)	125
		6. ఖమ్మం	125
		7. నల్గొండ	125
		8. నరసంపేట	125
	సోడా స్టాలు	1. హనుమకొండ (పాతబస్ స్టాండు.)	125
		2. హనుమకొండ (కొత్త బస్‌స్టాండు. స్థలం మాత్రం)	125
		3. భద్రాచలం	125
		4. మార్కెట్‌పల్లి (స్థలం మాత్రం)	125
		5. ఖమ్మం	125
		6. నల్గొండ	125
	పండ్లస్టాలు	1. హనుమకొండ (పాతబస్ స్టాండు) (స్థలం మాత్రం.)	150
		2. హనుమకొండ (కొత్తబస్ స్టాండు) (స్థలం మాత్రం.)	150
		3. ములుగు	150
		4. భద్రాచలం	150
		5. మార్కెట్‌పల్లి (స్థలం మాత్రం)	150
		6. ఖమ్మం	150
		7. నల్గొండ	150
		8. నరసంపేట	150
కృష్ణా డివిజన్	కాంటీన్	1. తిరువూరు	500
	బుక్‌స్టాలు	1. గుడివాడ	100
		2. హనుమాన్ జంక్షన్	100
	సైకిల్ స్టాండు	1. విజయవాడ (స్థలం మాత్రం)	100
		2. మచిలీపట్నం (—డి టో —)	100
		3. గుడివాడ (—డి టో —)	100
	పండ్లస్టాలు	1. గుడివాడ	150
		2. హనుమాన్ జంక్షన్	150
		3. తిరువూరు (స్థలం మాత్రం)	150
	పూలస్టాలు	1. గుడివాడ	100
	పిన్ షాపు	1. గుడివాడ	125
		2. హనుమాన్ జంక్షన్	125
		3. తిరువూరు (స్థలం మాత్రం)	125
	ఫ్రూట్సీ షాపు	1. హనుమాన్ జంక్షన్	100
	కూల్‌డ్రింక్ షాపు	1. గుడివాడ	100
		2. మచిలీపట్నం	100
పశ్చిమగోదావరి డివిజన్	కాంటీన్	1. ఏలూరుబస్‌స్టాండు (స్థలంమాత్రం)	500
		2. డి. వి. పి. ఆఫీసు (స్థలం మాత్రం)	250
		3. నర్సాపూరు	500
		4. పాలకొల్లు బస్‌స్టాండు	500
		5. తాడేపల్లి గూడెం	500
		6. భీమవరం	500
		7. నిడదవోలు	500
		8. కొవ్వూరు	500
	బుక్ స్టాలు	1. ఏలూరు బస్ స్టాండు (స్థలంమాత్రం)	100
		2. నర్సాపూర్	100
		3. తాడేపల్లి గూడెం	100
	సైకిల్ స్టాండు	1. ఏలూరు బస్ స్టాండు (స్థలంమాత్రం	100
	పిన్‌షాపు	1. నర్సాపూరు	125
		2. తాడేపల్లిగూడెం	125
		3. భీమవరం (స్థలం మాత్రం)	125
		4. కొవ్వూరు (")	125
	పండ్ల స్టాలు	1. నర్సాపూరు	150
		2. తాడేపల్లిగూడెం	150
గుంటూరు డివిజను	కాంటీను	1. గుంటూరు	500
		2. మంగళగిరి (స్థలం మాత్రం)	500
		3. నరసరావుపేట	500
		4. మాచెర్ల (స్థలం మాత్రం)	500
		5. రేపల్లె	500
		6. పొన్నూరు	500
		7. చీరాల	500
		8. ఒంగోలు	500
		9. నిడుకొండ	500
		10. కావలి (స్థలం మాత్రం)	500
	పిన్‌షాపు	1. గుంటూరు	125
		2. మంగళగిరి (స్థలం మాత్రం)	125
		3. మాచెర్ల (స్థలం మాత్రం)	125
		4. రేపల్లె (స్థలం మాత్రం)	125
		5. పొన్నూరు	125
		6. ఒంగోలు	125
		7. నిడుకొండ (స్థలం మాత్రం)	125
	సోడాస్టాలు	1. మంగళగిరి (స్థలం మాత్రం)	1'5
		2. మాచెర్ల (— డి టో —)	125
		3. రేపల్లె (— డి టో —)	125
		4. పొన్నూరు (— డి టో —)	125
		5. ఒంగోలు (— డి టో —)	125
		6. నిడుకొండ (— డి టో —)	125
		7. కావలి (— డి టో —)	125
	పూల స్టాలు	1. గుంటూరు (స్థలం మాత్రం)	100
		2. నరసరావు పేట (డి టో)	100
	బుక్ స్టాలు	1. గుంటూరు	100
		2. మంగళగిరి (స్థలం మాత్రం)	100
		3. నరసరావు పేట (డి టో)	100
	ఫ్రూట్సీషాపు	1. గుంటూరు	100
		2. నరసరావుపేట (స్థలంమాత్రం)	100
	పండ్ల స్టాలు	1. మంగళగిరి (స్థలం మాత్రం)	150
		2. నరసరావు పేట	150
		3. మాచెర్ల (స్థలం మాత్రం)	150
		4. రేపల్లె (— డిటో —)	150
		5. పొన్నూరు	150
		6. చీరాల	150
		7. ఒంగోలు (స్థలం మాత్రం)	150
		8. కావలి (— డి టో —)	150
	స్వీట్ స్టాల్	1. నరసరావుపేట (స్థలంమాత్రం)	150
	ఐస్‌క్రీమ్ స్టాల్	1. ఒంగోలు	100

టెండరు ఫారములను 1 కి రు. 5—00 వంతున ఆయా డివిజనల్ కంట్రోలర్ల నుండి పొందవచ్చును. పూర్తి చేసిన టెండరు ఫారములు ఆయా డివిజనల్ కంట్రోలర్‌లకు 17—3—1972 తేది మ: 12 గంటలలోపు చేరవలెను. వాటిని అదే రోజు హాజరైన టెండరర్లు లేక వారి ప్రతినిధుల సమక్షమున తెరచెదరు.

జనరల్ మేనేజర్

విజయవాడ మహిళాదండలివారు, భారత్—పాక్ యుద్ధంలో అమరులుబాసిన సిపాయిల సతీమణులకు కుట్టుమిషన్‌లను జిల్లా కలక్టరు సతిమణి శ్రీమతి మణి శాస్త్రి ద్వారా బహూకరిస్తున్న దృశ్యం.

రాష్ట్రంలో వివిధ పార్టీల ఎన్నికల ప్రచారం

శ్రీకాకుళం జిల్లాలో

(శ్రీకాకుళం, మార్చి 6 :) శ్రీకాకుళం జిల్లాలో ఎన్నికల ప్రచార సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థులను బలపరుస్తూ విద్యుత్ శాఖ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు, పరిషత్ అధ్యక్షుడు శ్రీజి. శ్రీరాములనాయుడు పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. రాజగోపాలరావు జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. వెంకట నారాయణదొరలు ఒకే వేదికపై నుండి ప్రసంగించాలని నిర్ణయించారు. జిల్లాలో ఎన్నికల పరిస్థితి సమీక్షించిన అనంతరం కాంగ్రెసు పార్టీ ప్రదేశ్ సంఘంవారు సై నిర్ణయం తీసుకున్నారు. ఎ. పి. సి. సి. పరిశీలకుడు శ్రీ వి. ఎస్. శేఖర్ కూడా జిల్లాలో పర్యటిస్తారు.

స్వతంత్ర పార్టీ రాష్ట్ర నాయకులందరు శ్రీకాకుళంలో జరిగిన సభలో ప్రసంగించారు. ఇండిపెండెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న నల్లా లక్ష్మీనారాయణను బలపరచవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఆ నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ తంగి సత్యనారాయణ పోటీ చేస్తున్నారు. ఆయన లోగడ స్వతంత్ర పార్టీ కార్యదర్శిగా వ్యవహరించారు. గత ఎన్నికలలో స్వతంత్రపార్టీ అభ్యర్థిగా శాసన సభకు ఎన్నికయినారు. తెలంగాణా సమస్యపై పార్టీతో అభిప్రాయభేదం వచ్చి కాంగ్రెస్‌లో చేరారు.

ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ చల్లాలక్ష్మీ నారాయణను బలపరుస్తూ ప్రొ. ఎస్. జి. రంగా, శ్రీ లచ్చన్న, శ్రీ మంకర సత్యనారాయణ, శ్రీ వీరాచారి ప్రభృతులు ప్రసంగించారు.

పార్లమెంటు మధ్యంతర ఎన్నికల తరువాత పన్నులు పెరగడం మినహా వచ్చిన ప్రయోజనమేమిటో పరామర్శించుకోవలసినదిగా వారు విజ్ఞప్తి చేశారు.

జనసంఘం అధ్యక్షులు శ్రీ కె. వి. హనుమంతరావు ఇండిపెండెంటు అభ్యర్థిని బలపరచవలసిందిగా కోరారు.

పిలూరు గిరిజన నియోజక వర్గంలో కాంగ్రెసు అభ్యర్థి జబ్బి మల్యాలును బలపరచవలసిందిగా జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కోరుసెట్టి వెంకట నారాయణ నాయుడు సమావేశాలలో ప్రసంగించారు. రెండు సమావేశాలలో విద్యుత్ శాఖామంత్రి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు ప్రసంగించారు.

శ్రీ బి. రాజగోపాలరావు, శ్రీ టి. వి. జనరావు పెక్కు ఎన్నికల సమావేశాలలో ప్రసంగించారు.

పాలకొల్లు నియోజక వర్గంలో డి. సి. సి. అధ్యక్షుడు శ్రీ పి. వై. శాస్త్రి, కన్నెగంటి సుబ్బారావు, రఘునాథపండా ప్రభృతులు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎల్. లక్ష్మణదాసు అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ప్రసంగించారు. శ్రీ లక్ష్మణదాసు పాతనట్టం నియోజక వర్గం నుండి రెండు సార్వత్రికములు ఎన్నికయినారు. గత ఎన్నికలలో పాలదూరుపుంచి స్వతంత్ర పార్టీ అభ్యర్థి చేతిలో పరాజయం పొందారు.

అభ్యర్థుల ఎన్నిక తరువాత శ్రీ చౌదరి సత్యనారాయణ స్వతంత్ర పార్టీని విడనాడారు. పాలదూరు నుండి ఇండిపెండెంటు అభ్యర్థిగా నామినేషనువేసి తరువాత పోటీ నుండి తప్పుకున్నారు. అయితే ఆయన యింత వరకు ఎవరిని బలపరచేది చెప్పలేదు. ఆయన కొంతమేరకు బడి గల వ్యక్తి. కళింగ ప్రాంతంలో ఆయనకు పలుకుబడి ఉంది. ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ టి. అక్కలనాయుడు నిల్లుగయజమాని. సమితి అధ్యక్షుడు కాపుకులస్థుడు.

వీరుభయులూ కాక స్వతంత్ర పార్టీ అభ్యర్థి శ్రీ జి. స్వామినాయుడు కూడా పోటీ చేస్తున్నారు. ఇది ప్రతిష్ఠకు సంబంధించిన పోటీ.

ప్రస్తుతం ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ టి. అక్కలని యుడుకు విజయావకాశాలు కలవని పరిశీలకులు భావిస్తున్నారు.

స్వతంత్ర అభ్యర్థిని బలపరుస్తూ ప్రొ. ఎన్. జి. రంగా నాయుడు బహిరంగ సభలలో ప్రసంగించారు.

ఇచ్ఛాపురం, సోంపేట, హరిశ్చంద్రపురం, నర్సన్నపేట, శ్రీకాకుళం.పాలదూరు,కొత్తూరు నియోజక వర్గాలలో స్వతంత్ర పార్టీ ప్రచార సందర్భంగా సభలు జరిగాయి. నాయకులు ప్రసంగించారు.

పాతపట్నం, పెక్కలి, సోంపేట, పలాస, హరిశ్చంద్రపురం, నరసన్నపేట నియోజకవర్గాలలో శ్రీ గౌతులచ్చన్న ప్రసంగించారు.

కొత్తూరు నియోజకవర్గంలో మితవాద కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ బి. బిడ్డికి లక్ష్మీ నారాయణ విజయం కోసం శ్రీ డి. గోవింద రాజులు, శ్రీ సుంకు అప్పారావు, ఎం. అబ్బులు నాయుడులు అహోరాత్రాలు కృషి చేస్తున్నారు. (స్వ. వి.)

దుగ్గిరాల

తెనాలి, మార్చి 6 : దుగ్గిరాల నియోజక వర్గంలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతున్నది. కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ బొంతు గోపాలరెడ్డి సంస్థా కాంగ్రెసు అభ్యర్థిగా డాక్టరు పమిపులేటి కృష్ణమూర్తి, జనసంఘం తరపున శ్రీ టి. నాగేశ్వరరావు పోటీ చేస్తున్నారు. సంస్థా కాంగ్రెసు తరపున పోటీ చేస్తున్న డాక్టరు పమిపులేటి కృష్ణమూర్తి నియోజకవర్గంలో చిరపరిచితుడు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ బొంతు గోపాలరెడ్డి ఈమని సమితి అధ్యక్షులు వీరిరువురి మధ్య పోటీ తీవ్రతరమైంది. (స్వ.వి.)

రాజోలు

రాజోలు, మార్చి 6: రాజోలు నియోజక వర్గములో స్త్రీలు ఇంటింటికీ తిరిగి పేరంటమునకు పిలిచినట్లుగా స్త్రీలకు కుంకుమ బొట్లను పెడుతూ ఎన్నికల ప్రచారము జరుపుచున్నారు. స్వర్గీయ అల్లూరి కోడలు శ్రీమతి భారతి, ముప్పర్తి వెంకటరత్నం సోదరి శ్రీమతి బోణం సత్యవతి బృందము స్వతంత్ర అభ్యర్థి శ్రీ బిక్కిన గోపాలకృష్ణ సతీమణి శ్రీమతి రాజ్యలక్ష్మి, డాక్టరు బిక్కిన జానకిరామారావు కుమార్తెలు ప్రచారము చేయుచున్నారు. దున్నత కుటుంబములకు చెందిన వీరు పూరూరా ఇంటింటా తిరిగి ప్రచారము చేయుట కొత్త కాబట్టి దీనిని వింతగా తిలకిస్తున్నారు. (స్వ. వి.)

అస్సాంలో 61 స్థానాలకు ప్రచారం ముగింపు

షిల్లాంగ్, మార్చి 6 : అస్సాం లోని 61 శాసనసభా నియోజకవర్గాలు, ఒక లోకసభా నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిన్నటితో ముగిసింది. స్థానాలోత్తం 116 శాసనసభా నియోజకవర్గాలు ఉన్నాయి.

శ్రీ వాణి నికేతన్ వార్షికోత్సవం

విజయవాడ, మార్చి 6 : శ్రీ వాణి నికేతన్ పంచమ వార్షికోత్సవం గవర్నమెంటు హాస్టిటల్ సూపరింటెండెంటు శ్రీ వి నాగ భూషణము అధ్యక్షతన జరిగింది. ఈ సంస్థలో పెక్కువమంది రిటైర్డు హెడ్‌మాస్టర్లు, పనిచేయుటగ మనార్‌హామని ఆయన అధ్యక్షోపన్యాసంలో చెప్పారు.

ప్రధాన వక్త, (ఆంధ్ర ఆయోలా) శ్రీ వి. వి. కృష్ణారావు ఈ సంస్థలో ఏర్పరచిన లేబరేటరీ విశిష్టతను వివరిస్తూ ఇలాంటి లేబరేటరీ ప్రయివేటు సంస్థలు ఏర్పరచటాన్ని ప్రశంసించారు. భర్తుకు చెందుచక ఇంటర్ మీడియట్‌వరకు వినియోగపడు పూర్తి ఆధునిక లేబరేటరీని ఏర్పరచినందుకు వ్యవస్థాపకులైన శ్రీ కోనేరు రామచంద్రరావుగారిని అభినందించారు.

శాస్త్రీయ విజ్ఞానాన్ని విద్యార్థులకు బోధించనిదే దేశపురోభివృద్ధి జరుగదని చెబుతూ ప్రభుత్వం తరచు విద్య విధానంలో చేయు మార్పులను విమర్శించారు. ప్రపంచ అగ్ర రాజ్యాలన్ని శాస్త్రీయ విజ్ఞాన బోధనతో ఆ స్థాయికి వచ్చాయి కాబట్టి విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞాన సముపార్జనపై ఎక్కువ ఉత్సాహము చూపాలని హితబోధ చేశారు

గాంధిజీ మునిసిపల్ హైస్కూలు హెడ్ మిస్ట్రెస్ కుమారి యస్. బాలార్క వర్మేశ్వరి విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. కాలేజి ప్రిన్సిపాల్ టి. రంగనాథంగారు వార్షిక నివేదికను సమర్పించారు. శ్రీ బలరామమూర్తి వందన సమర్పణ చేశారు.

గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు

పాదిలిలో ఎరుకల గృహాల కాలనీ

ఒంగోలు, మార్చి 6 : పాదిలిలోని ఎరుకలవారి గృహాల కాలనికి ఒంగోలుజిల్లా కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య శంకుస్థాపన చేశారు. పెదరికట్ల గ్రామం పక్క రాగినాగుకు చెరువు నిర్మాణానికికూడా శంకుస్థాపన చేశారు ఈ చెరువుక్రింద 46 ఎకరాలు సాగు అవుతుంది. (స్వ.వి)

ఇప్పటంలో పాటశాల భవనం

మంగళగిరి, మార్చి 6 : ఇక్కడకు పాలగు మైళ్ళ దూరంలో గల ఇప్పటంలో పాటశాల భవనానికి గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ కె. జయభారతరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. గ్రామస్థులు తమ వంతు విరాళం యివ్వడానికి ముందుకు వచ్చి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేబూనినన్నారు. సమితి అధ్యక్షులు శ్రీ జి. గంగాధరరెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు. బి. డి. ఒ. శ్రీ ఎ. మోహనరావు, సర్పంచ్ ఐ. రాఘవయ్య, సమితి ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. రామకృష్ణయ్యలు ప్రసంగించారు. పౌరసంబంధాల అధికారి శ్రీ ఎం. రాఘవయ్య స్వాగతం చెప్పారు.

లింగరాజుపాలెం హరిజన కాలనీ

నక్కపల్లి, మార్చి 6 : నక్కపల్లి సమితి లోని లింగరాజు పాలెంవద్ద 40 గృహాలు కల హరిజన కాలనీకి మంజూరు లభించింది. విశాఖపట్నంజిల్లా కలెక్టరు శ్రీ ఎన్. ఎస్. ఆచంట కాలనీకి శంకుస్థాపన చేశారు.

సమితి అధ్యక్షుడు శ్రీ సీతారామరాజు బహిరంగసభకు అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఎస్. ఆచంట, ఎలమంచిలి సమితి అధ్యక్షులు శ్రీ వి. సన్యాసినాయుడు, లింగరాజుపాలెం సర్పంచ్ శ్రీ డి. నారాయణ మూర్తిరాజులు ప్రసంగించారు. జాతీయ రక్షణనిధికి విరాళాలు ఇవ్వవలసినదిగా కలెక్టరు కోరారు.

సమితి నుండి మొత్తము రక్షణనిధికి రు. 16329 లు వసూలు చేశారు

ఉత్తరపల్లిలో హరిజన కాలనీ

వియ్యంపేట, మార్చి 6 : విశాఖపట్నంజిల్లా వియ్యంపేట సమితి ఉత్తరపల్లి గ్రామంవద్ద హరిజన కాలనికి రెవిన్యూబోర్డు మొదటి సభ్యుడు శ్రీ ఎస్. భగవాన్‌దాసు శంకుస్థాపన చేశారు. సహకార గృహ నిర్మాణ పథకంకింద ఆ కాలనీని నిర్మిస్తారు. 40 గృహాలు కడ్తారు. పథకంకు మొత్తం రు 72 వేలు వ్యయం అవుతుంది.

బహిరంగ సభకు కలెక్టరు శ్రీ ఎస్ ఎస్. ఆచంట అధ్యక్షత వహించారు. శ్రీ భగవాన్ దాసు ప్రసంగించారు.

అక్కడికక్కడ ప్రజలు రక్షణ నిధికి రు. 979 లు యిచ్చారు. సమితి సిబ్బంది వసూలు చేసిన రు. 4633 లు కలెక్టరుకు జాతీయ రక్షణ నిధికి అందజేశారు శాసన సభ్యుడు శ్రీ కోళ్ల అప్పలనాయుడు ప్రసంగించారు.

బి. డి. ఒ. స్వాగతం చెప్పారు ఉత్తరపల్లి సర్పంచి శ్రీ లాగుడు పైడిరాజు వందన సమర్పణ చేశారు.

చినమత్తేవిలో పశు వైద్యశాల భవనం

మొవ్వ, మార్చి 6 . మొవ్వ పంచాయితీ సమితిలోని చినమత్తేని గ్రామంలో నిర్మించిన పశు వైద్య శాల భవనానికి బందరు రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ ఎం. జె. ఎస్. మూర్తి ప్రారంభోత్సవం జరిపారు.

సభకు శ్రీ ఉచా కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

బి. డి. ఒ. శ్రీ ఎస్. దశరథరామయ్య, లైవ్‌స్టాక్ అధికారి శ్రీ ఆర్. నాగిరాజన్‌లు ప్రసంగించారు. గ్రామస్థులు రక్షణనిధికి రు. 290లు విరాళంగా ఇచ్చారు.

నల్గొండజిల్లాలో పాడుపు ఉద్యమం

నల్గొండ, మార్చి 6 . జాతీయ పాడుపును సమకూర్చడంలో మరింతగా కృషి చేయవలసిందిగా జాతీయ పాడుపు కేంద్ర సలహా సంఘం సభ్యురాలు శ్రీమతి గ్యానీ కుమారిపాండ జిల్లా అధికారుల సమావేశములో ప్రసంగించారు. ఈ మొత్తంలను అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించవచ్చునన్నారు. నల్గొండ జిల్లాకు రు.1725000లు వసూలు లక్ష్యంగాఉన్నది

జాతీయ పాడుపునకు జిల్లా పరిషత్ వారి మొత్తం లక్ష రూపాయలకు చెక్కును జిల్లా కలెక్టరు శ్రీ కె. నోబయ్య శ్రీమతి గ్యాన కుమారికి అందజేశారు.

శాసనమండలి సభ్యుడు శ్రీ కె రామచంద్రారెడ్డి, నేషనల్ సేవింగ్స్ రీజినల్ డైరెక్టర్ శ్రీ గణేశన్‌లు ప్రసంగించారు.

వీరజవానుల సతీమణులకు లోన్లు

కాకినాడ, మార్చి 6 . యుద్ధంలో మరణించిన తొండంగి గ్రామ కాపరస్థుడు శ్రీ చిన అప్పారావు, బెండపూడి హవాల్దారు శ్రీ తాతబ్బాయిల భార్యలకు తూర్పుగోదావరి జిల్లా కలెక్టరు శ్రీ ఎల్. మాలకొండయ్య రెడ్‌క్రాస్ సంస్థ వారి కట్టుబట్టలను, రూ. 300 లు నగదు ఒక్కొక్కరికి అందచేశారు. ఒక్కొక్కరికి అయిదేసి ఎకరాల భూమి కేటాయించవలసిందిగా తహసీల్దారులకు ఉత్తర్వులు చేశారు. ప్రతి కుటుంబానికి రు 5 వేలు ఇప్పించడానికి ప్రభుత్వం మంజూరు పొందుతామని వాగ్దానం చేశారుకూడా

ఆకాశవాణి

బుధవారం మార్చి 8

హైదరాబాద్—ఎ
(405.4 మీ)

విశాఖపట్నం: 322.6 మీ
కడప: 333.3 మీ
సా. 5.30 నుండి రా. 10.30 వరకు

ఉ. 6.00 వందేమాతరం 6.04 మంగళధ్వని 6.10 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 గానమృత 6.55 పాడిపంటలు 7.15 మండా సావిత్రిదేవి 7.45 నగరవాణి 8.20 వీణ, వయోలిన్

మ. 11.45 ఉపశ్రుతి పాటశాలలకు 12.05 చిత్రసీమ 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 వీణ, వయోలిన్ 1.30 మహిళాసమాజం 2.10 చిత్రసీమ

సా. 5.30 విజయవాడనుండి 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామసీమలు 7.00 అనగా అనగా 7.15 ఇల్లూ వాకిలి 7.30 చిత్రసీమ 7.45 మాధురి 8.15 మండా సావిత్రిదేవి 9.15 నుళ్లి విందాం 10.30 జనగణమన.

హైదరాబాద్—బి
(217.4 మీ)

ఉ. 6.30 వందేమాతరం 6.40 ఈశ్వర అల్లా తేరేనామ్ 7.05 యువవాణి 8.00 కర్నాటక సంగీతం 8.20 చిత్రసీమ 8.35 ఫిల్మ్‌గానే 9.00 ఫిల్మ్‌గానే

మ. 2.00 వయోలిన్ 2.20 ఫిల్మ్‌గానే 2.50 సుగం సంగీత్

సా. 5.30 హిందూస్తానీ సంగీతం 5.45 ఫిల్మ్‌గానే 6.40 జర్బ 7.05 పాశ్చాత్య సంగీతం 7.20 పల్లెపట్టు 8.35 సుగంసంగీత్ 9.00 ఫిల్మ్‌గానే 10.30 జనగణమన.

విజయవాడ
(357.1 మీ)

విశాఖపట్నం: 322.6 మీ
ఉ. 6.00 నుండి 9.00 వరకు
మ. 11.45 నుండి 2.30 వరకు

ఉ. 5.55 వందేమాతరం 6.04 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.55 దేశభక్తి గేయాలు 7.15 గోటువాద్యం 8.20 హైదరాబాద్‌వలె

మ. 11.45 పాటశాలలకు 12.05 చిత్రతరంగిణి 12.40 కార్మికుల కార్యక్రమం 1.10 పసిడిపంటలు 1.20 చిత్రతరంగిణి 1.30 మహిళా సమాజం 2.10 గోటువాద్యం

సా. 5.30 జి. రామమూర్తి శాస్త్రి 5.55 స్థానిక ప్రకటనలు 6.15 లలిత సంగీతం 6.30 మధురవీ 6.45 పెలుగు బాట 6.55 కబుర్లు 7.15 పంటసీమలు 7.45 నాటిక 8.15 లలితసంగీతం 8.30 యువభారతి 9.15 ఉభయ సంగీతం 9.45 ప్రాదేశిక్ సుగం సంగీత్ 10.00 జి. రామమూర్తిశాస్త్రి 10.30జనగణమన.

మద్రాస్—ఎ
(416.7 మీ)

ఉ. 5.55 వందేమాతరం 6.35 సంగీతామృతం 7.00 తమిళమనం 7.30 వాద్య గోష్ఠి 7.45 సంగీతమాల 8.00 లలితా కేషాద్రి 9.04 చిత్రగానం

మ. 12.00 ప్రత్యేక కార్యక్రమము 12.04 రుక్మిణి రామచంద్రన్ 12.50 మెల్లిన్లై 1.04 పెజ్జాలగం 1.30 వయోలిన్ 2.10 రుక్మిణి రామచంద్రన్ 2.30 వయోలిన్

సా. 5.00 ప్రకటనలు 5.04 వీణ 6.30వాద్యసంగీతం 6.55 చిత్రగానం 7.25 నాలోడికలె 8.04 నాటిక 8.30 వీణ 9.15 రూపకం 9.45 పామాలై 10.00 విరుంబి కేట్టవై 11.04 జనగణమన.

కొత్త పరిశ్రమలకు సబ్సిడీ పథకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 6: 50 లక్షల, రూపాయలకు మించని పెట్టుబడిగల కొత్త పారిశ్రామిక సంస్థల పెట్టుబడిలో పదిశాతం మొత్తం గ్రాంటుగానూ, సబ్సిడీగానూ, ఎంప్లాయిమెంట్ జనరేషన్ పథకం క్రింద వెనుకబడిన ప్రాంతాలు అని మొదటిగా ప్రణాళికా సంఘం ప్రకటించింది.

ఏతావాతా జిల్లాలో చంద్రగిరి బ్లాకు కడప జిల్లాలో ప్రొద్దుటూరు, కమలాపురం, పెద్దముడియం, పులివెందుల, రాజంపేట, కోడూరు, జిడ్డేబోయిన బ్లాకులు, అనంతపురం జిల్లాలో సింగనమల, లాడిపల్లి, గుత్తి బ్లాకులు, కర్నూలు జిల్లాలో కర్నూలు, దోన్ బ్లాకులు, నెల్లూరు జిల్లాలో సిద్ధిపేట బ్లాకు, కరీంనగర్ జిల్లాలో పెద్దపల్లి, మంథనీ, కరీంనగర్, వేములవాడ బ్లాకులు, వరంగల్ జిల్లాలో హనుమకొండ, పరకాల, జహీరాబాద్ బ్లాకులు, ఖమ్మం జిల్లాలో ఖమ్మం, తిరుమలాయపాలెం బ్లాకులు, నల్గొండ జిల్లాలో సూర్యాపేట, నల్గొండ, నేరేడుగొమ్ము, నకిరేకల్ బ్లాకులు, మహబూబ్‌నగర్ జిల్లాలో కల్వకుర్తి, అమ్రాబాద్ బ్లాకులు, పై ప్రాంతాలలోని మున్సిపల్ పట్టణాలలోగల పారిశ్రామిక సంస్థలకు కూడా ఈ 10 శాతం సబ్సిడీ వర్తిస్తుంది. 1970 అక్టోబరు తరువాత పరిశ్రమల స్థాపనకు నిర్ణయం తీసుకొన్న వారికి ఈ సబ్సిడీ పథకం వర్తిస్తుంది.

—:o:—

రక్షణనిధి సేకరణలో మేడ్‌చల్ అగ్రస్థానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 6: రక్షణ నిధికి రాష్ట్రంలో ప్రజలు తలకొక రూపాయి చొప్పున విరాళ మివ్వాలని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని రక్షణ నిధికి ఒకలక్షా మూడు వందల రూపాయలు వసూలు చేసి మేడ్‌చల్ పంచాయతీ సమితి మొత్తం రాష్ట్రంలో ప్రథమ స్థానాన్ని పొందింది.

మేడ్‌చల్ జనాభా ఒక లక్షా వంద మ్మిది వేలని చెప్పబడుతున్నది.

లక్షా మూడువందల రూపాయల చెక్కును ముఖ్యమంత్రికి పంపడానికిగాను నేడు జిల్లా కలెక్టరు శ్రీ లక్ష్మారెడ్డికి అందజేయడం జరిగింది

నిధాల సేకరణలో పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ వీరారెడ్డి, జనాభాల్దార్ శ్రీ సేబ్రహ్మణ్యం బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ గులాం దస్తగిర్ తదితరులు పాల్గొని కృషి చేశారు.

జాతీయ రక్షణ నిధికిగాను జనవరి 21 వ తేదీవరకు రాష్ట్ర ముఖ్యమంత్రికి చెక్కుల ద్వారా 26,43,417.17 రూపాయలు, నగదుగా 62,227.67 రూపాయలు అందాయి.

—:o:—

పద్య రచనకు హైదరాబాద్‌లో శిక్షణ

హైదరాబాద్, మార్చి 6 : ఆంధ్ర విశ్వసాహితి, శ్రీ. ఎం. సి. ఎ. హైదరాబాద్ వారి ఆధ్వర్యాన తెలుగులో పద్యరచన కావించడానికి శిక్షణ తరగతిని శ్రీ. ఎం. సి. ఎ.లో ప్రారంభించారు. సాహితి విద్యాలయ వారు నిర్వహిస్తున్న ఈ కోర్సుకు డా. దివాకర్ల వెంకటావధాని ప్రారంభోత్సవం చేశారు. శ్రీ బోయి భీమన్న అధ్యక్షత వహించారు.

తెలుగు పద్య విభాగంలోని పరిణామాలను శ్రీ వెంకటావధాని వివరించారు. పద్యరచనకు సంబంధించిన నిఘంటువులు తెలుసుకొనుడా వానిని వ్రాయరాదన్నారు. ప్రీ వర్స్ వ్రాయవచ్చునన్నారు.

ఆధునిక పద్యరచనకు ప్రత్యేక పరిశీలన దృష్టి అవసరమని శ్రీ బోయి భీమన్న చెప్పారు.

కార్యక్రమం వివరాలను శ్రీ పోతుకూచి సాంబశివరావు వివరించారు.

శ్రీ ఎం. సి. ఎ. ప్రధాన కార్యదర్శి శ్రీ చిన్నదొర్లై అతిథులకు స్వాగతం చెప్పారు.

(8 వ కాలం తరువాయి)

నారల కగాదా పోటీ చేశారు కాని వారి పోటీ పెద్దగా కనిపించలేదు. కాంగ్రెసు మితవాద, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థుల మధ్యనే తీవ్రంగా పోటీ జరిగింది. పరిశీలించినట్లయితే చెప్పటం కష్టమే అయినా కాంగ్రెసు పార్టీల వారు విజయం గురించి బాగా విశ్వాసంతో వున్నట్లు కనిపించారు. ఇక్కడ కాంగ్రెసుకు యితర పార్టీల పోటీ మాత్రమే తప్ప కాంగ్రెసులో తిరుగుబాటుదారుల పోటీ లేదు.

ఈ నియోజక వర్గంలో కాంగ్రెసుకు మంచెలన, తరిగొప్పుల, వేగిరాల గ్రామాలలో మంచి మెజారిటీ రాగలదని, మార్క్సిస్టు కమ్యూనిస్టులకు ఆతుకూరు, పాట్నిపాడు పేంపాడు, వీరవల్లి గ్రామాలలో మెజారిటీ లభించగలదని మితవాద కమ్యూనిస్టులకు కామవరాలు, తిన నగుంటు, చిరివాడ గ్రామాలలో మెజారిటీ లభించగలదని భావించబడుతోంది

ఈ నియోజక వర్గం పరిధిలో మార్క్సిస్టు ప్రభావంలో వుంది. మొట్టమొదటి సారిగా కీ. శే. పెరిమ సీతారామయ్య కాంగ్రెసు కైవసం చేశారు. ఉభయకమ్యూనిస్టు వర్గాలలో మార్క్సిస్టులదే యిప్పటికీ పెద్దపీట ప్రభావం అని చెప్పబడుతోంది.

గుర్రపు పందెంలో మోసానికి యత్నం

హైదరాబాదులో నలుగురి అరెస్టు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 6 : 1971 లో జరిగిన గుర్రపు పందెములలో గుర్రపు పందెముల అధికారులను 35591 రూపాయల మేరకు దగా చేసినందులకు హైదరాబాద్ రేస్‌క్లబ్ బుకింగ్ క్లర్కు మరో నలుగురిని అరెస్టు చేశారు.

1971 లో సెప్టెంబరు 12 వ తేదీన తనాలా రేసు ఫలితాలు ప్రకటిస్తున్నప్పుడు ఈ మోసం జరిగినట్లు ఆరోపణ. శ్రీయుతులు మహమ్మద్ హనీఫ్, ఇక్బర్ అలీ మీర్జా జాఫర్ అల్వాసి, మహమ్మద్ హనీఫ్‌ఉద్దీన్ ఖాన్‌లను అరెస్టు చేశారు. హైదరాబాద్ రేసులో మొదటిసారి టూనాలో ప్రవేశపెట్టారు. దీని ప్రకారం ప్రతి రేసు రోజున ప్రథమ ద్వితీయ, తృతీయ స్థానాలలో రాసున్న గుర్రాలను చెప్పగలిగాలి. అయితే సెప్టెంబర్ 12 వ తేదీన టూనాలో ఫలితాలు ప్రకటింపబడ్డ తరువాత బుకింగ్ ఒక దొంగ టిక్కెట్టును దృష్టించాడు. ఈ ఒక్క టిక్కెట్ మాత్రం సరియైన ఫలితాన్ని పేర్కొన్నది. అయితే ఈ టిక్కెట్టుగల వ్యక్తికి పైకం చెల్లిస్తున్నప్పుడు అధికారులకు అనుమానం వచ్చి దాన్ని పట్టుకున్నారు. దర్యాప్తు ఆరుమాసాలు సాగింది. పోలీసులు ఇప్పుడు వీరిని అరెస్టు చేశారు.

—:o:—

ఖాజీపేటలో కుటుంబ నియంత్రణ

హైదరాబాద్, మార్చి 6: దక్షిణ మధ్య రైల్వే వైద్య విభాగంవారు ఖాజీపేటలో నిర్వహించిన కుటుంబ నియంత్రణ శిబిరంలో రెండు రోజులలో 37 స్టెరిలైజేషన్ శస్త్రచికిత్సలు చేశారు.

24 మంది రైల్వే పని వారు వాసెక్టమీ చేయించుకున్నారు. 13 మంది మహిళలు ట్యూబెక్టమీ చేయించుకున్నారు. చీఫ్ కమ్యూనియల్ సూపరింటెండెంట్ శ్రీ కె. కె. పూరయ్య శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు.

ప్రధాన వైద్య అధికారి డా. కె. రామేంద్రరావు, సికింద్రాబాద్ డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ పి. కె. శ్రీనివాసులు ప్రసంగించారు.

—:o:—

తూర్పుగోదావరిలో దుర్భిక్షం నివారణ పనులు

కాకినాడ, మార్చి 6: అవాస్తవ్య సభకాలుగా జిల్లాలో చేబూనిన 109 పనులు పూర్తి అయినట్లుగాని తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ ఎల్. మాలకొండయ్య చెప్పారు. రూ. 1876000లు ఖర్చు పెట్టారు. 624600 ల మందికి పని కల్పించారు.

పంచాయితీ సమితి పనులకు ప్రాధాన్యత ఈయడం జరిగింది. అవాస్తవ్య వల్ల ఇబ్బందికి గురయిన కూలీలకు పని కల్పించడం జరిగింది.

అవాస్తవ్య పనుల క్రింద ఈ దిగువ పనులు జరిపారు.

రోడ్ల నిర్మాణం— 27.7 కి. మీ. రబ్బీను రోడ్డుగా మార్చిన మట్టి రోడ్లు 26.8 కి. మీ. కంకర రోడ్లుగా మార్చిన మట్టి రోడ్లు, రబ్బిను రోడ్లు 47 కి.మీ. పంతెనలు లేని చోట్ల కట్టిన పంతెనలు, వస్టా పంతెనలు— 14.

రేపే పోలింగ్

(1 వ పేజీ తరువాయి)

ముక్కోణపు పోటీ జరుగుతున్నాయి.

మెదక్ జిల్లా దొమ్మాట్, నారాయణఖేడ్‌లో ముఖాముఖి పోటీ, వర్నూల్, ఎంగాన్ పల్లితో ముక్కోణపు పోటీ, రామాయణపేటలో ఏడుగురు అభ్యర్థుల పోటీ జరుగుతున్నది.

నిజామాబాద్ జిల్లా బాలకొండ, ఆర్మూరులలో ముక్కోణపు పోటీ, బోధన్‌లో ఐదు అభ్యర్థుల పోటీ, నిజామాబాద్‌లో పంచముఖ పోటీ జరుగుతాయి.

ఆదిలాబాద్ జిల్లా లక్షెట్టిపేటలో ముఖాముఖి పోటీ, ఆదిలాబాద్, సిరిస్పూర్‌లలో చతుర్ముఖ పోటీ జరుగుతాయి.

కరీంనగర్ జిల్లా కమలాపూర్‌లో ముఖాముఖిపోటీ, ఇందుర్తి, నేరెళ్ళలో చతుర్ముఖ పోటీ, పెద్దపల్లి, సుల్తానాబాద్, బెజ్జంకి లలో ఆరుగురు అభ్యర్థుల పోటీ జరుగుతున్నాయి.

వరంగల్ జిల్లా నర్సంపేటలో ముఖాముఖి పోటీ, భూపాలపురం ములుగులలో ముక్కోణపు పోటీ, నెల్లుట్ల, జనగామలలో చతుర్ముఖ పోటీ, హన్మకొండలో ఆరుగురు అభ్యర్థుల పోటీ జరుగుతున్నది.

ఖమ్మం జిల్లా మధిరలో ముఖాముఖిపోటీ, బూర్గంపాడు, పాలేరులలో ముక్కోణపు పోటీ భద్రాచలంలో చతుర్ముఖ పోటీ జరుగుతాయి.

నల్గొండజిల్లా నిలుకుర్తి, రామన్నపేటలలో ముక్కోణపు పోటీ, హుజూర్‌నగర్, ఆలేరులలో చతుర్ముఖపోటీ, నకిరేకల్‌లో పంచముఖ పోటీ, తుంగతుర్తిలో తొమ్మిది మంది అభ్యర్థుల పోటీ జరుగు తున్నది.

8వ తేదీన 126 స్థానాలకు పోటీలో 448 మంది అభ్యర్థులలోను 126 మంది కాంగ్రెస్ వారు, 14 మంది మార్క్సిస్టు కమ్యూనిస్టులు, 25 మంది మితవాదకమ్యూనిస్టులు, 25 మంది జన సంఘం వారు, 9 మంది స్వతంత్రపార్టీ వారు, 13 మంది సంపూర్ణ తెలంగాణా ప్రజా సమితివారు, ఆరుగురు సంస్థా కాంగ్రెస్ అభ్యర్థులు, ఆరుగురు రిపబ్లికన్ పార్టీ వారు, అల్పసంఖ్యాక కార్మిక పక్షం, ముస్లింలీగ్, సోషలిస్టు పార్టీలనుండి ఒక్కొక్కరు చొప్పున 219 మంది ఇండిపెండెంట్లు పోటీచేస్తున్నారు.

ఆరోజు పోటీచేస్తున్నవారిలో 70 మంది ప్రస్తుత సభ్యులు వున్నారు. వీరిలో కాంగ్రెస్ వర్గాన 56 మంది వుండగా, కాంగ్రెస్‌తిరుగుబాటుదారులు 8 మంది ఇండిపెండెంట్లుగా పోటీ చేస్తున్నారు. మితవాద కమ్యూనిస్టు పార్టీ ప్రస్తుత సభ్యులు యిద్దరు, అతివాద కమ్యూనిస్టు పార్టీ ప్రస్తుత సభ్యుడు ఒకరు, రిపబ్లికన్ పార్టీ ప్రస్తుత సభ్యుడు ఒకరు, యిద్దరు రంగంలో వున్నారు. ప్రస్తుతం ఇండిపెండెంట్లుగా వున్న యిద్దరు మరల యిండిపెండెంట్లుగా పోటీ చేస్తున్నారు.

రక్షణనిధి సేకరణకు కూపన్‌ల అమ్మకం

మోసంఉన్నట్లు తమ్మారెడ్డి సత్యనారాయణ ఆరోపణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 6 : ఆంధ్రప్రదేశ్ రక్షణ మండలి తరపున ఒక రూపాయి కూపన్‌లను వెంబరుగాని, కౌంటర్‌ఫాయిల్‌గాని లేకుండా, యీ మండలి అధ్యక్షుడయిన ముఖ్యమంత్రి పాపిమిరి పంతకంతో హైదరాబాద్‌లోను, ప్రభుత్వ కార్యాలయాలు మొదలైన చోట్ల అమ్ముతున్నారనీ, వీటిని ప్రయివేట్ గ్రూపులో మామూలు కాగితంపై అచ్చువేశారని ఆంధ్రప్రదేశ్ మితవాద కమ్యూనిస్టుపార్టీ మండలి కార్యదర్శి శ్రీ తిమ్మారెడ్డి సత్యనారాయణ ఆరోపిస్తున్నారు.

రక్షణ నిధి సేకరణకు ఇలాంటి కూపన్‌లను జారీ చేయాలని రక్షణమండలి నిర్ణయం తీసుకున్న విషయం యీ మండలి సభ్యులైన తమకు తెలియదన్నారు.

ఈ కూపనుల అమ్మకాన్ని కేంద్రం వెంటనే నిలిపివేయించి, ఈ కూపన్‌లు జారీ చేయడంలోని కుంభకోణంపై ఉన్నత స్థాయి దర్యాప్తు, జరపాలని ఆయన కోరారు.

చైనా కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ మావో సే టుంగ్‌తో అమెరికా అధ్యక్షుడు శ్రీ నిక్సన్

ప్రశాంతంగా ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో పోలింగ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 6 : పాల్వంచ, ఎల్లందు నియోజక వర్గాలలో అరవై శాతం పోలింగ్ జరిగినట్లు అంచనా వేయబడింది.

పాల్వంచ నియోజకవర్గంలోని దజను పోలింగ్ కేంద్రాలు సందర్శించిన ప్రతికా రచయితల బృందం గిరిజనులు, లంబాడీలు తమ సంప్రదాయపు దుస్తులు ధరించి వోట్లు వేయడానికి పరిసరాల్లో నిలబడివుండడం చూశారు.

మూలకోణాల్లో మొదటి మూడు గంటల కాలంలో 324 మంది వోటు వేశారు. పాత పాల్వంచలో ఒక అంధ వోటరు వోటు చెయ్యడం జరిగింది. కొత్తగూడెంలో పోలింగ్ ప్రారంభం కావడానికి చాలా ముందుగా వోటర్లు పోలింగ్ కేంద్రాలకు వచ్చారు. పూసగూడెంలో ముగ్గురు అంధస్త్రీలు, ఒక అంధ పురుషుడు వోటు చేశారు.

ఎల్లందు నియోజక వర్గంలో 14 మంది అంధులు వోటు చేశారు. గాంధినగర్‌లోని వోటర్లలో మూడింట రెండు వంతుల మంది సాయంత్రం 4 గంటలుకల్లా వోటు చేశారు.

కలెక్టర్ శ్రీ ఆర్. పార్థసారథి, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఆర్. కె. రాగల స్వయంగా ఉభయ నియోజకవర్గాలలోని మారు మూల గ్రామాలకు వెళ్లి పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. మధ్యాహ్నానికి నూటికి 50 మంది వోటు చేశారని ఎల్లందు రిటర్నింగ్ ఆఫీసర్ చెప్పారు.

వరంగల్, వర్ధన్నపేట, పర్వాల్, మహబూబాబాద్, చిమూర్ నియోజక వర్గాల్లో పోలింగ్ నిన్న ప్రశాంతంగా ముగిసింది.

నర్సంపేట, ఆర్లగడ్డ నియోజకవర్గాల్లో పోలింగ్ చురుకుగా సాగించిన నూటికి 75 మంది వోటు చేశారని తెలియవచ్చింది. కర్నూలు నియోజకవర్గంలో 45 శాతం, ఎమ్మిగనూరు, పత్తికొండ నియోజకవర్గాలలో సుమారు 60 శాతం పోలింగ్ జరిగింది. కర్నూలు జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.

—:o:—

న్యూఢిల్లీ, మార్చి 6 : రష్యా జాతీయ సైద్ధాంతిక మండలి అధ్యక్షులు శ్రీ ఎ. ఎం. శ్మిర్నోవ్ నాయకత్వాన సోవియెట్ సాంస్కృతిక బృందం సోమవారం ఇక్కడికి వచ్చింది.

సిద్దిపేట నియోజకవర్గంలో 60 శాతం వోట్లు పోలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 6 : మెదక్‌జిల్లా సిద్దిపేట నియోజకవర్గంలో నిన్న జరిగిన పోలింగ్‌లో 60 శాతం వోటర్లు తమ వోటు వేశారు. ఈ నియోజక వర్గంలో 8095 మంది వోటర్లు ఉన్నారు.

రాజధానికి 104 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ నియోజక వర్గంలో జరుగుతున్న చతుర్ముఖ పోటీలో రాష్ట్ర సాంకేతిక విద్య, యువజన వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ ఎ. మదన్‌మోహన్ (కాం) శ్రీ ఎమ్. వెంకటరావు (ఇం)ల మధ్య పోటీ చాలా తీవ్రంగా ఉన్నది. మిగిలిన ఇరువురు అభ్యర్థులు శ్రీ రాజమల్లయ్య (ఇం) శ్రీ గౌరీశంకర్ (టి. పి. ఎస్) ఈ నియోజక వర్గంలో ఉన్న 104 పోలింగ్ కేంద్రాలలో 15 కేంద్రాలలో సిద్దిపేట పట్టణంలోను, మిగిలినవి సమీప గ్రామాలలోను ఉన్నాయి. గ్రామాలలో 34442 మంది పురుష వోటర్లు, 33590 మంది స్త్రీ వోటర్లు, పట్టణంలో 6466 మంది పురుష వోటర్లు 6459 మంది స్త్రీ వోటర్లు ఉన్నారు. పోలింగ్ ఈ నియోజక వర్గంలో చాలా మంద కొడిగా సాగింది. ముఖ్యంగా పట్టణంలో చాలా వోట్లు 15 శాతానికి మించలేదు. అయితే గ్రామాలలో మాత్రం ఉదయం నుంచి వోటర్లు అధిక సంఖ్యలో వచ్చి వోట్లు వేశారు.

ఈ నియోజక వర్గం ఎన్నికోద్యోగి రాజధాని నుంచి అక్కడకు వెళ్లిన పత్రికా ప్రతినిధులతో నిన్న సాయంత్రం మాట్లాడుతూ మధ్యాహ్నం 12 గంటల తర్వాత పోలింగ్ అన్ని చోట్ల చాలా చురుకుగా త్వరితగతిగా సాగిందని అన్నారు. అయితే సాయంత్రం 5 గంటలవరకు అందిన సమాచారాన్నిబట్టి నియోజక వర్గం లోని పట్టణ ప్రాంతంలో ఉన్న కొన్ని పోలింగ్ కేంద్రాలలో ఏడుగురు వ్యక్తులు దొంగవోట్లు వేశారని, ఆ తర్వాత అసలా అసలయిన వోటర్లు వచ్చినప్పుడు పోలింగ్ అధికారులు వాస్తవాన్ని తెలుసుకొని అసలు వోటర్ల వోట్లను సేకరించి విడిగా ఉంచారని, వోట్ల లెక్కింపు సమయంలో ముఖ్యమయిన అభ్యర్థుల ఇరువురి మధ్యఉండే తేడాను బట్టి వాటిని పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని వివరించారు. ఒక స్త్రీ మరొక ఆమె వోటు వేయడానికి దొంగతనంగా ప్రయత్నం చేసినప్పుడు, ఆ పోలింగ్ కేంద్రంలో పోలింగ్ అధికారి ఒకరు ఆమెను గుర్తించి పొచ్చరిక చేయగా ఆమె వెంటనే రావడం జరిగిందని ఆమెపై చర్య తీసుకొనే ప్రయత్నం జరుగుతోందని కూడా ఆయన చెప్పారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో అచ్చంపేట, కల్వకుర్తి, జడ్చర్ల, కొల్లాపురం, గద్వాల, కోడంగల్ నియోజక వర్గాలలో నిన్న పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. అచ్చంపేటలో అటవులశాఖ మంత్రి శ్రీ మహేంద్రనాథ్, శ్రీ పి. ఆర్. రాధాకృష్ణ (స్వతంత్రుడు)తో తీవ్ర పోటీలో వున్నారు. నిజాంబాద్ జిల్లా కామారెడ్డి, ఎల్లారెడ్డి బన్సువాడ, జుక్కల్, నియోజక వర్గాలలో నిన్న పోటీ జరిగింది. కామారెడ్డిలో కాంగ్రెస్ పోటీ కాంగ్రెస్ ఎల్లారెడ్డిలో కాంగ్రెస్ రిపబ్లికన్ అభ్యర్థురాలు శ్రీమతి తుక్కారీబాయికి పోటీ తీవ్రంగావున్నది.

ఆదిలాబాద్ జిల్లాలో ఆసిఫాబాద్ నియోజక వర్గంలో గిరిజన శాఖామంత్రి శ్రీ కె. భీమారావు ప్రస్తుత సభ్యుడు శ్రీ దేవ్‌షా పోటీ చేస్తున్న బోథ్ నియోజక వర్గంలోను సాయంత్రానికి 35— 40 శాతం వోట్లు పడ్డాయి.

హైదరాబాద్ జిల్లా మేడ్చల్ నియోజక వర్గంలో ప్రస్తుత సభ్యురాలు శ్రీమతి సుమిత్రాదేవి, సంపూర్ణ తెలంగాణా ప్రజా సమితి అభ్యర్థి శ్రీ ఎ. ఎం. శివశంకరయ్య స్వతంత్ర అభ్యర్థి శ్రీ వేదప్రకాశ్‌ల మధ్య నిన్న జరిగిన పోటీ తీవ్రంగా వున్నది.

విశాఖ జిల్లాలోని తొమ్మిది నియోజక వర్గాలలో విజయనగరం, భోగాపురం, వార్డు—2 శృంగవరపు కోట, పాడేరు, గొంప, అనకాపల్లి ఎలమంచిలి, చింతపల్లిలో పోలింగ్ కొన్ని చోట్ల మందకొడిగాను మరి కొన్ని చోట్ల హుమ్మరంగాను జరిగింది.

కృష్ణా జిల్లాలో 70 శాతం ఓట్లు పోలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గన్నవరం, మార్చి 6: నిన్న కృష్ణా జిల్లాలో 8 నియోజక వర్గాలలో పోలింగు ప్రశాంతంగా జరిగింది. ప్రత్యేక జాగరూకతతో వ్యవహరిస్తున్న పోలీసు బలాలు ఎక్కడా బోక్యం చేసుకోవలసిన అవసరం కలుగ లేదు. అధిక పోలీసు దళాలు ఎక్కడికి పంపవలసిన అవసరం కూడా కలుగలేదని జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ కె. విజయరామరావు ఆంధ్రపత్రిక ప్రతినిధికి తెలిపి జేశారు.

జిల్లా మొత్తం మీద 65 శాతం నుండి 70 శాతం దాకా వోట్లు పోలైనా కొన్ని కొన్ని చోట్ల 80 నుండి 85 శాతం దాకా పోలైన ప్రాంతాలున్నాయి. పగటు వోటర్ల శాతం చూచుకుంటే గుడివాడ పల్లేశ్వరం నియోజక వర్గంలో ఎక్కువ శాతం వోట్లు పోలైనాయి. ఈ రెండు నియోజక వరాలలో నగటు పోలింగు 75 శాతం పోలైనట్లు, నందిగామ, స్టేజీవరంనియోజకవర్గాలలో 70శాతంవోట్లు పోలైనట్లుతెలుస్తోంది. ఇల్లాలో అన్నిటికన్నా తక్కువశాతంపోలైంది నూజివీడు నియోజక వర్గంలో అక్కడ 50 శాతం కన్నా పోలు కాలేదనితెలుస్తోంది.

గన్నవరం నియోజకవర్గంలో పోలైనవోట్లు సగటు65శాతమే అయినా గన్నవరంపట్టణంలో మాత్రం 85 శాతం దాకా పోలైనాయి. కేసరి పల్లిలో 75 నుండి 80 శాతందాకా వోట్లు పోలైనాయి. స్త్రీలు దాదాపు పురుషులతో సమానంగానో, ఎంతో ఎక్కువగానో వోటు చేశారు. కృష్ణా జిల్లాలో ఒక గమ్మత్తయిన సంఘటన జరిగింది. ఆమె పెద్ద అవిటివాడు. ఆమె అనుచరులు ఆమెను తీసుకొని వచ్చిన మంచం మీద పడుకోబెట్టి వోటు చేశారు.

ఈ నియోజకవర్గం కాంగ్రెసు పెట్టని కోట అయింది. పెనమలూరు నియోజకవర్గం శ్రీమతి ఎలిజబెత్ సరోజిని ఆనందరాయిక్కడ కాంగ్రెసు అభ్యర్థిగా పోటీలో నియోజక వర్గం అభ్యర్థిని కాగా అధికంగా వున్న యీ నియోజక ఒక క్రైస్తవ అభ్యర్థిని అందులో ఒక రాయిక్కడ కాంగ్రెసు నిర్ణయించడం మొదట్లో కొంత వ్యతిరేకత తరువాత అందరు కలసి ఎంపిక గెలిపించటం యీ ఎన్నికలో ప్రత్యేకత అనే ఉద్దేశంతో దీక్షతో పని కనిపించింది.

మితవాద కమ్యూనిస్టు పార్టీ శ్రీ కాట్రగడ్డ పేద వెంకటరావు మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ తరపున అబ్బూరి శ్రీమన్నారాయణ పోటీచేశారు. ముగ్గురు ఇండిపెండెంటులు అభ్యర్థులు బోయపాటి సూరారావు నీతాపతి (ప్రజాపార్టీ) కనుకుర్తి వెంకట

(మిగతా 1 వ కాలంలో



లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్ సంపూర్ణ రామాయణము చూడండి! లక్ష్మీ సినిమా

సీమెన్స్ 'పంప్‌మాస్టర్' అంటున్నాడు...

SIEMENS



యావత్తు భారతదేశంలో ఒక్క సీమెన్స్ వారే పంప్ మరియు దానిని పనిచేయించి సరఫరాచేసే అన్ని యంత్రాలను తయారుచేస్తున్నారు. సీమెన్స్ మోనో బ్లాక్ మరియు కవుల్డ్ పంప్‌లు, జర్మన్ టెక్నికల్ ఆధారంతో భారతీయ గ్రామీణ ప్రాంతాల అవసరాలకు తగినట్లు తయారు చేయబడుతున్నాయి. అందువల్లనే సీమెన్స్ పంప్ సర్వోత్కృష్టమైనది.

పంపింగ్ సెట్ యొక్క అన్ని యంత్రాల కోసం ఒకే ఒక పేరు—సీమెన్స్.

సీమెన్స్ ఇండియా లి.

బొంబాయి ● కలకత్తా ● మద్రాసు ● న్యూ ఢిల్లీ
అహమదాబాదు ● బెంగుళూరు ● హైదరాబాదు ● లక్నో

ఆతర్నై జాతు డీలర్లు : బోవేగిర్ : రవీంద్ర & రవీంద్ర ✱ చీరాల : యునైటెడ్ ఎలెక్ట్రిక్ సిస్టమ్స్. ✱ పిఠాపురం : స్టూడియో ఎలెక్ట్రిక్. ✱ కాకినాడ & రాజమండ్రి : చౌదరి అగ్రికల్చరల్ సిస్టమ్స్. ✱ తెనాలి : యునైటెడ్ ఎలెక్ట్రికల్ కార్పొరేషన్. ✱ నూజివీడు, ఏలూరు, టి. నరసాపురం : ఇండస్ట్రీస్. ✱ విజయవాడ : శ్రీ వెంకటగోపాల్ ఇంజనీరింగ్ కంపెనీ. ✱ సికింద్రాబాద్ : ఇంజనీరింగ్ సర్వీస్ ఇండియా సర్వీస్ కార్పొరేషన్, పత్తు అండ్ కో ప్రైవేట్ లిమిటెడ్. ✱ తిరుపతి : యునైటెడ్ ఎలెక్ట్రికల్ కంపెనీ. ✱ విజయవాడ : శ్రీ సుబ్బారావు, ఎలెక్ట్రికల్

ఎన్నికల సంఘర్షణలు

బొంబాయి, మార్చి 6: ఉత్తర బొంబాయిలోని విక్రోలి, ఘట్కోపర్‌లలో నిన్న మధ్యాహ్నం శివసేన, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఎన్నికల కొట్లాటలు జరగడంతో 20 మంది గాయపడారని పోలీసులు తెలియచేశారు.

విక్రోలిలో కాంగ్రెస్ పూలేగింపు పై శివసేన వారు పెద్ద ఎత్తున రాళ్ళవర్షం కురిపించడంతో 25 మంది కాంగ్రెస్‌కార్యకర్తలు గాయపడ్డారని బి. పి. సి. సి. ప్రకటించింది.

బీహార్‌లో 44 మంది అరెస్టు

పాట్నా, మార్చి 6: పాట్నా, గయ, బెగుసరాయ్, గొరియారోలీలలో అనుమతి లేకుండా ఆయుధాలను తీసుకొని వెడుతున్నందుకు కనీసం 44 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

పాయుధులైన వ్యక్తులు ప్రయాణం చేస్తున్న మూడుజీపులను, కారులను కూడా స్వాధీనం చేసుకున్నారు.

సోన్‌బాల్పాలో కాల్పులు!

సీతామర్హి, మార్చి 6: జిల్లాలో నియోజక వర్గంలోని సోన్‌బార్సా గ్రామంలో నిన్న ఇరు వర్గాల మధ్య దొంగ వోట్లు విషయంలో తగాదా వచ్చినప్పుడు ఒక వర్గం వారు మరో వర్గం పై కాల్పులు జరపడంతో ఒక వ్యక్తి మరణించాడు, మరో వ్యక్తి గాయపడ్డాడు.

బెంగాల్‌లో ఆరుగురి మృతి

కలకత్తా, మార్చి 6. గత 24 గంటల కాలంలోపల కలకత్తా, బర్దవాన్, 24 పరగణాల జిల్లాలలో జరిగిన ఎన్నికల కొట్లాటలలో ఆరుగురు మరణించారు. ఎనిమిది మంది గాయపడ్డారు.

యూకుత్పురాలో లాఠీఛార్జీ

హైదరాబాద్, మార్చి 6: సాతబస్తీలోని యూకుత్పురా నియోజక వర్గంలో తమ పై రాళ్ళు విసురుతున్న మూకలను చెదర గొట్టడానికి పోలీసులు నిన్న మధ్యాహ్నం స్వల్పంగా లాఠీఛార్జీ జరిపారు.

పోలీసు కారు అద్దం బద్దలయిపోయింది.

చోయిరాలపల్లి శాసనసభ్యునికి గాయాలు

వరంగల్లు నియోజక వర్గం మంచి పోటీ చేస్తున్న ప్రస్తుత శాసన సభ్యుడు శ్రీ జి. వెంకటరెడ్డి చీరాల సమీపంలోని చోయిరాల వద్ద జరిగిన సంఘర్షణలో గాయపడి చీరాల ఆసుపత్రిలో చేర్చబడినట్లు పి. టి. ఐ. వార్తాసంస్థ తెలియజేస్తోంది ఇండిపెండెంటు అభ్యర్థి ఆనుయాయులు ముగ్గురు తనను కొట్టారని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

—:o:—

విజయవాడలో 67.6 శాతం వోట్లు పోలు

విజయవాడ, మార్చి 6: విజయవాడ గ్రామీణ నియోజకవర్గంలో నిన్న 67.6 శాతం వోట్లు పోలయ్యాయి. ఈ నియోజక వర్గంలో మొత్తం 87877 మంది వోటర్లలోను 59482 మంది తమ వోటింగ్ హక్కును వినియోగించుకొన్నారు.

—:o

పంచాంగం

విశ్వావసు సం. ఫాల్గుణ బ. పంచమి 1893వ సం. మార్చి 7 మంగళవారం సూర్యోదయం బ. పంచమి రా. 1.39, అనూరాధ రా. 9.28, నక్షత్రం రా. 3.31 మొదలు శుభకృత్ సం. 1972వ సం. మార్చి 8 బుధవారం బహుళ. బ. షష్ఠి రా. 1.23, జ్యేష్ఠ రా. 12.40, నక్షత్రం లేదు.

ఆంధ్రపత్రిక

ఒకజేయవి యొనరించిన
సరవర యిచ్చియు తన మనంబునకు దా
నొదిలెను నవి సియకునికి
పరాయణము పరమ ధర్మపథము లెల్లన్
(మహాభారతము)

శ్రీ విరోధికృత్ సం. ఫాల్గుణ బ. పంచమి
మంగళవారం

జపాన్ — భారతదేశం

—:o:—

ఇటీవల జపాన్, భారతదేశం ప్రతినిధి వర్గాలు ఉభయ దేశాల సమస్యలను గురించి చర్చలు జరుపుకున్నారు. ఈ చర్చలు మామూలుగా ప్రతి సంవత్సరం ద్వైరాజ్య పద్ధతిలో జరుగుచూనే ఉన్నాయి. అట్లా అయినప్పుడు ఇవి గత డిసెంబరులో జరగవలసి ఉండగా వాయిదా పడ్డాయి. ఇప్పుడు జరిగాయి.

కొంచెం ఆలోచిస్తే ఈ మంతనాలు ఇప్పుడు జరగడంలోనే ప్రయోజనం కన్పిస్తున్నది. డిసెంబరు — ఈ మార్చికి మధ్య అనేకమైన సంఘటనలు జరిగాయి. ఆసియాలో మాడా పరిస్థితులు పూర్వంలాగా లేవు. వానిలో పెద్ద మార్పు వచ్చింది బంగ్లాదేశ్ అవతరణము, చీనా ఛాయకులతో అమెరికా అధ్యక్షుని మంతనాలు ఈ మొదలైన సమస్యలు చరిత్రాత్మకమైనవటువంటివి. అటువంటి సంఘటనల నేపథ్యంలో ఈ మంతనాలు జరగడం, ఈ అన్ని పరిస్థితులను గురించి ఉభయదేశాలు ఒకరి అభిప్రాయం మరొకరు తెలుసుకొనడానికి వీలు ఏర్పడింది. అందులోనూ అమెరికా — చీనా సమిష్టి ప్రకటన అనంతరం సాదాపు వెనువెంటనే ఈ మంతనాలు జరగడం విశేషం.

ఇటువంటి విషయాలలో ఈ రెండు దేశాల ఆలోచనలలోను సామ్యస్థానాలు విభేదస్థానాలు ఉండవచ్చు. ఉభయ ప్రతినిధి వర్గాల నాయకులు ఈ మంతనాలు నిర్మొగమాటంగా స్నేహపూర్వ భావంతో జరిగినట్లు చెప్పారే గాని వివరాలు చెప్పలేదు. అందువల్ల ఈ మంతనాల ధోరణి ఇట్లా ఉన్నదని చెప్పడం సాధ్యం కాని పని. అయినా ఉభయ దేశాలు ఒక్కటి మాత్రం అనుకున్నాయి. ఉభయ దేశాల మధ్య అన్ని స్థాయిలలోను సన్నిహితమైన సంబంధాలు ప్రోత్సహించుకోవాలని అనుకున్నాయి. అంతేగాక ఈ ప్రాంతంలో శాంతిని స్థిరత్వాన్ని ప్రోత్సహించడమే తమ విధానాలకు ప్రాతిపదిక గావాలని అనుకొనడం గూడా జరిగింది. ఆ శాంతికి, స్థిరత్వానికి ప్రోత్సాహం ఇవ్వాలి అంటే ఈ ప్రాంతంలోని అన్ని రాజ్యాల మధ్యను సత్సంబంధాలు, మంచి ఇరుగు పొరుగు తనం పెంపొందడం అవసరమని కూడా ఈ రెండు దేశాలు భావించాయి.

ఇవి బహిరంగంగా ఉభయదేశాల ప్రతినిధుల మంతనాలు ముగిసిన అనంతరం వెలువడిన ప్రకటనలో తెలియచేయబడిన విషయాలు. వానిని ఒక క్రమంలో పెట్టినప్పుడు ఈ రెండు దేశాలున్నూ ఈ ప్రాంతాన్ని అనగా ఆసియా ప్రాంతాన్ని గురించి అనుకొన్న మాటల పద్ధతి ఇంకా స్పష్టంగా తెలుస్తుంది. ఆ అనుకున్న మాటలు ఇవి:—

(1) భారతదేశం జపాన్‌లు ఆసియాలో త్వరితగతిని మారుతున్న పరిస్థితిని గమనించాయి (2) ఈ ప్రాంతంలో శాంతి సుస్థిరత్వం అవసరం అనుకున్నాయి. వానిని ప్రోత్సహించడం విధానంగా ఉండాలనుకున్నాయి. (3) ఈ ప్రాంతాల వివిధ రాజ్యాల మధ్య ఇందు నిమిత్తం శాంతియుతమైన మంచి ఇరుగు పొరుగుతనం కలిగిన పద్ధతి అవసరం అనుకున్నాయి.

ఈ మూడు సూత్రాలను న్యాయంగా భారత్, జపాన్‌లు తమ విధానాలకు ప్రాతిపదికలుగా గుర్తించి ఆమోదించినట్లే చెప్పుకోవచ్చు. ఇటు శాంతి, స్థిరత్వము సత్సంబంధాలు కొనసాగాలి అంటే అందుకు ఈ రెండు రాజ్యాలు తమ మధ్యనే గాక, ఆసియా రాజ్యాలలో గూడా కొంత పని చేయవలసి ఉంటుంది. ఇటువంటి స్థితికల్పనకు ఈ రెండు రాజ్యాలు పూనుకొని పని చేయవలసి ఉంటుంది. ఇందులో ఏ పనిచేయాలన్నా ముందు ఈ ప్రాంతపు రాజ్యాలన్నింటి మధ్య బహువిధ సన్నిహిత సంబంధాలు ఏర్పడాలి; ఆర్థిక రంగంలో, రాజకీయ రంగంలో, ఇంకా ఇతర రంగాలలో అసాన్నిహిత్యం ఎక్కువ కావలసి ఉంటుంది. కాబట్టే ఇక్కడ అన్ని స్థాయిలలో మంతనాలు, సంబంధాలు కొనసాగించుకొంటూ ఉండాలని ఈ ఉభయదేశాలు అనుకొనడం జరిగింది. ఇదే విధంగా ఈ సూత్రాలను ఆమోదించే ఈ ప్రాంతపు రాజ్యాలతో కూడా ఇదే విధమైన సాన్నిహిత్యాన్ని సాధించడానికి కృషి చేసినప్పుడు ఆసియాలో నిజంగా ఒక కొత్త అధ్యాయం ప్రారంభం కాగందనే చెప్పవచ్చు.

రాజమండ్రిలో స్టేట్ బ్యాంకుఉద్యోగుల రిలే నిరాహారదీక్ష

రాజమండ్రి, మార్చి 6 : విజయవాడలో నిరాహారదీక్ష జరుపుతున్న స్టేట్ బ్యాంకు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వి. రాజకు మద్దతు నూనేనా స్థానిక స్టేట్ బ్యాంక్ ఉద్యోగులైన శ్రీయుతులు పి. కళ్యాణరావు, ఎ. ఎస్. రామచంద్రరావు, పి. వి. ఎల్.నరసింహారావు, పి.బి. కృష్ణకుమార్‌లు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు.

మాజీ ఎం. పి., కార్మిక నాయకుడైన శ్రీ బి. కె. కుమారన్ నేడు నిరాహారదీక్షలు శిబిరాలకు వచ్చి రైల్వే ఉద్యోగులు, ఎ. ఐ. టి. యు. సి., ఇతర కార్మిక సంఘాల తరపున స్టేట్ బ్యాంక్ ఉద్యోగులకు మద్దతు ప్రకటించారు. (స్వ. వి.)

తాడేపల్లిగూడెం స్టేట్‌బ్యాంకు సిబ్బంది మూకుమ్మడి సెలవు

తాడేపల్లిగూడెం, మార్చి 6 : స్టేట్ బ్యాంకు స్థానిక సిబ్బంది మార్చి మొదటి తేదీన మూకుమ్మడి సెలవు పెట్టారు. స్టేటు బ్యాంకు సిబ్బంది సంఘం ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి శ్రీ పి. వి. రాజు కోర్కెలను బలపరుస్తున్నారు. అన్ని బ్యాంకులవారు ప్రదర్శనలు ప్రారంభించారు. (స్వ. వి.)

—:o:—

పత్తిపల్లిలో షెడ్యూల్డ్ కులాల బాలుర హాస్టలు

ఖమ్మం, మార్చి 6 : కల్లూరు సమితిలోని పత్తిపల్లి గ్రామంలో షెడ్యూల్డ్ కులాల బాలుర హాస్టలు భవనానికి జిల్లా కలెక్టర్ శ్రీ ఆర్. పార్థసారథి శంకుస్థాపన చేశారు. సర్పంచ్‌లు శ్రీ ఎ. నరసింహారావు ఉత్సవ సభకు అధ్యక్షత వహించారు.

ఎనిమిదేళ్ల సంవత్సరం నత్తిపల్లిలో కళాశాల విద్యార్థుల హాస్టలు ప్రారంభించగలరన్నారు. అక్కడికక్కడ హరిజన వాడలకు 5 మంచినీటి బావులను మంజూరు చేశారు.

శ్రీ జి. వి. శ్రీరామమూర్తి, శ్రీ మోహనరావు, శ్రీ అప్పారావు, శ్రీ కె. ఎస్. స్వామి ప్రభృతులు ప్రసంగించారు.

బస్సు షెల్టర్లు

సత్తుపల్లిలో రు. 6700 వ్యయంతో ఏర్పాటు చేసే బస్సు షెల్టర్లను కలెక్టరు శ్రీ ఆర్. పార్థసారథి శంకుస్థాపన చేశారు. 75 పెంట్ల భూమిని విరాళంగా ఇచ్చిన పట్టూర శ్రీ సోమరాజు హనుమంతరావును కలెక్టరు ప్రశంసించారు. త్వరలోనే మునిసిపాలిటీగా మార్చడం జరుగగలదన్నారు.

బంగారు జాలులో గిరిజన కాలనీ

కొత్తగూడెం సమితి బంగారుజాలు గ్రామంలో గిరిజన హౌసింగ్ కాలనీకి జిల్లా కలెక్టరు శ్రీ ఆర్. పార్థసారథి శంకుస్థాపన చేశారు.

ఇల్లూరులో హరిజన కాలనీ

మధిర సమితి ఇల్లూరులో 60 కుటుంబాల వారి కోసం హరిజన కాలనీ ఏర్పాటు చేశారు.

మధిర సమితి ఆళ్లపాడు, గోవిందాపురంలో 88 ఇళ్ల స్థలాల పట్టాలను కలెక్టరు అందజేశారు.

బంగ్లాదేశ్‌కు రష్యా ఆర్థిక, రాజకీయ మద్దతు

సోవియట్ నాయకులతో బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబ్ చర్చల అనంతరం ప్రకటన

మాస్కో, మార్చి 6 : బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి షేక్‌ముజిబుర్‌రెహ్మాన్ సోవియట్ నాయకులతో చర్చలు జరిపిన దరిమిలా నిన్న రాత్రి సోవియట్ వార్తా సంస్థ ఇక్కడ ప్రచురించిన ఒక ప్రకటనలో సోవియట్ యూనియన్ బంగ్లాదేశ్‌కు ముఖ్యమైన సహాయపడ్డ, రాజకీయ సహాయం అందజేయడానికి వాగ్దానం చేసింది.

ఆర్థికాభివృద్ధి సమితిలో ప్రవేశం కోసం బంగ్లాదేశ్ అభ్యర్థనకు సోవియట్ యూనియన్ మద్దతు లభించగలదని ఆ ప్రకటన తెల్పింది.

ప్రకటనపై సోవియట్ యూనియన్ ప్రధాని శ్రీ కోసిగిన్, బంగ్లాదేశ్ ప్రధాని షేక్‌ముజిబుర్‌రహ్మాన్‌మొన్నటంతకాలుచేశారు. షేక్‌ముజిబ్ మాస్కోలో సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బ్రెజ్నేవ్‌తోనే, సోవియట్ అధ్యక్షుడు శ్రీ పొడ్గోర్నీతోనూ, ఇతర సోవియట్ ఉన్నతాధికారులతోనూ చర్చలు జరిపారు.

భారత ఉపఖండంలోని రాజ్యాలు బయటి వారి జోక్యం లేకుండా మంతనాలు జరిపినట్లయితే నిజమైన రాజకీయ పరిష్కారం సాధ్యం అవుతుంది అని ఆ ప్రకటన నొక్కి చెప్పినట్లు టాస్ తెల్పింది.

అలాంటి మంతనాలు వాస్తవ పరిస్థితిని పరిగణనలోకి తీసుకోవాలని భారత ఉపఖండంలోని ప్రజల పక్కాలు, ప్రయోజనాలు ఆ చర్చలకు ప్రాతిపదిక కావాలని విపరించింది.

బంగ్లాదేశ్‌లో జరిగిన పోరాటంవల్ల మానవ స్వతంత్ర రాజ్యానికి ఎవరు నిజమైన మిత్రులో, ఎవరు శత్రువులో వెల్లడి అయింది అని ఉభయపక్షాలు అంగీకరించాయి.

బంగ్లాదేశ్ అనుసరిస్తున్న విజయవిధానం పట్ల, అన్ని దేశాలపట్ల అది వ్యక్తం చేసిన స్నేహభావంవల్ల సోవియట్ యూనియన్‌కు గౌరవం కలదని ప్రకటన తెల్పింది.

సోవియట్‌యూనియన్ అందజేసిన సహాయ సహకారాలకు షేక్‌ముజిబ్ తమ దేశం తరపున కృతజ్ఞత వ్యక్తం చేశారు.

సమానత ప్రాతిపదికగా ఉభయదేశాలు వాణిజ్య ఒప్పందాలపైన సంతకాలు చేసినవని, విజ్ఞానశాస్త్రం, లలితకళలు, విద్య, వైద్యం, కమ్యూనికేషన్లు, క్రీడారంగాలకు సంబంధించికూడా ఒప్పందాలు కుదుర్చుకున్నవని ప్రకటన వివరించింది.

వ్యవసాయం, పరిశ్రమల రంగాలలో బంగ్లాదేశ్ సాంకేతిక నిపుణులకు సోవియట్ యూనియన్ శిక్షణ ఇస్తుంది. బంగ్లాదేశ్ రైల్వేల పునర్నిర్మాణానికి, వాణిజ్య, తదితర నౌకల నిర్మాణానికికూడా తోడ్పడుతుంది.

విద్యుత్సాన సమస్యకు విద్యుత్కాంగ్ సమస్యా పథకం ప్రాతిపదికగా పరిష్కారం పరిధించాలన్న నూనిన సహా ఇతర అంతర్జాతీయ సమస్యలపైన కూడా సోవియట్ యూనియన్ వైఖరిని బంగ్లాదేశ్ బలపరిచింది.

బంగ్లాదేశ్ సందర్శించవలసిందిగా షేక్ ముజిబ్ ఇచ్చిన ఆహ్వానాన్ని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బ్రెజ్నేవ్, సోవియట్ అధ్యక్షుడు శ్రీ పొడ్గోర్నీ, ప్రధాని శ్రీ కోసిగిన్ ఆమోదించినట్లు టాస్ తెల్పింది.

తాష్కెంట్‌కు ముజిబ్ ప్రయాణం

షేక్ ముజిబ్ నిన్న లెనిన్‌గ్రాడ్ నుంచి తాష్కెంట్‌కు బయలుదేరి వెళ్లారు. సోవియట్ ప్రధాని శ్రీ కోసిగిన్‌తో షేక్ ముజిబ్ చర్చలు మొన్న పూర్తి అయ్యాయి.

ఉభయ దేశాల ప్రధాన మంత్రులు మొన్న లెనిన్‌గ్రాడ్‌లో ప్రపంచ ప్రఖ్యాతమైన చిత్ర కళా ప్రదర్శనను, ఎలెక్ట్రికల్ ప్యాక్టరీని సందర్శించారు.

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో దాదాపు మూడు సంవత్సరాలపాటు కనసాగిన లెనిన్‌గ్రాడ్ ముట్టడిలో ప్రాణాలు కోల్పోయిన 5 లక్షల మంది జనం స్మారక చిహ్నంపై షేక్ ముజిబ్, శ్రీ కోసిగిన్ పుష్పగుచ్ఛాలు ఉంచారు. యుద్ధానికి పూర్వం శ్రీ కోసిగిన్ లెనిన్ గ్రాడ్ మేయర్‌గా పని చేశారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5 : బంగ్లాదేశ్‌ను రుమేనియా త్వరలో గుర్తించగలదని అనుకుంటున్నారు.

వార్సా సంధి దేశాలలో బంగ్లాదేశ్‌ను ఇంతవరకు గుర్తించని ఏకైక దేశం రుమేనియా. ఇటీవల అది ఢాకాకు ఒక వాణిజ్య ప్రతినిధిని పంపింది.

—:o:—

ఎస్. ఐ. సి. ఆఫీసర్‌లచే నిబంధనల ప్రకారం పని ఉద్యమం

మచిలీపట్నం డివిజన్ ఎల్.ఐ.సి. క్లాస్ 1 ఆఫీసర్‌లు మార్చి 1 నుంచీ నిబంధనల ప్రకారం పని ఉద్యమం పాటిస్తున్నారు. 25వ తేదీనుంచి నిరాహార దీక్ష ప్రారంభించాలని కూడా యోచిస్తున్నారు. మార్చిలోనే, మూకుమ్మడిగా రాజీనామా లీవు పెట్టాలనుకూడా వారు సంకల్పించారు. అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, అఖిలభారత కార్యాచరణ సంఘం సభ్యుడు (శ్రీ పి.వి.ఎస్. రామశర్మ ఈ విషయం తెలియచేశారు. క్లాస్—1 ఆఫీసర్‌లలో మూడు శాతం మందికి మిగిలిన క్లాస్—1 ఆఫీసర్‌లకు లేకుండా అర్హతకన్నా ప్రయోజనాలు చేకూర్చగల పథకాన్ని వేనేజిమెంటు వారు ప్రవేశపెట్టినందులకు నిరసనగా, ఫిబ్రవరి 16 నుంచి, ఈ ఆఫీసర్‌లు ప్రతిఘటనోద్యమం ప్రారంభించి ఉన్నారు.

చీరాలలో వస్త్రవ్యాపారుల సంఘ భవనం

చీరాల, మార్చి 6: స్థానిక వస్త్ర వ్యాపారుల సంఘం వారు రు. 2 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనానికి ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి గుంటూరు వాణిజ్యమండలిఅధ్యక్షులు శ్రీ బి. హనుమంతరావు అధ్యక్షత వహించారు. తమ గౌరవప్రతిష్ఠలు జాపిడుకోవానికి న్యాయపరమైన తమలోని విభేదాలు మరచి పోయి కలసి కట్టుగా జీవించాలని శ్రీ హనుమంతరావు చెప్పారు.

శ్రీ సుద్దు సాంబమూర్తి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సంఘ కార్యదర్శి శ్రీ సీరాం జగన్నాథం అతిథులకు స్వాగతం తెలియచేశారు.

విజయవాడ వాణిజ్య పరిశ్రమల మండలి అధ్యక్షులు శ్రీ పచ్చిపులుసు వెంకటసుబ్బారావు ప్రభుత్వం వారు తయారు చేసిన చట్టాలు లోపభూయిష్టంగా వున్నాయన్నారు. వ్యాపారస్థుల ఆందోళనవలన తిరిగి వస్త్రాల మీద విధించ దలచిన సేల్స్‌టాక్సు అమలు లోకి రాలేకపోయిందని పత్రికలు తమ ప్రయోజనాలు కాపాడుటకు సంఘటితం కావాలని కోరారు.

శ్రీపూలుకూరి టోపీంద్రగుప్త వ్యాపారస్థులు లాంఛన్లలో తగిన ప్రాతినిధ్యం కావాలన్నారు.

శ్రీయుతులు కిల్‌పోలు వెంకటేశ్వర్లు నాథం రామచంద్రరావు తదితరులు ఉపన్యసించారు. (స్వ.వి)

విదేశకార్ల దిగుమతికి వికలాంగులకు అవకాశం

ప్రభుత్వంచే పాత ఉత్తర్వు సవరణ

న్యూఢిల్లీ, మార్చి 6: విదేశాలనుంచి కార్లను దిగుమతి చేసికొనడానికి వికలాంగులకు ఇప్పుడు అవకాశం ఇచ్చారు. అయితే ఈ దిగుమతికి రు 30 వేలు పరిమితిని విధించారు.

విదేశాలనుంచి బస్సులు, స్టేషన్ వ్యాగన్‌లు తేవులు మొదలైన వస్తువుల దిగుమతికి సంబంధించిన నిబంధనలను కొంతవరకున్నూ ఎగుమతి దిగుమతి కంట్రోలర్ చేసిన ప్రకటనలో వికలాంగుల విషయంలో కార్లదిగుమతిపై నిషేధాన్ని సడలించినట్లు పేర్కొన్నారు. ఇందువల్ల ఇటీవలి యుద్ధంలో వికలాంగులైన సైనిక సిబ్బంది పలువురికి కార్లను దిగుమతి చేసికొనే వీలు చిక్కుతుంది.

అయితే దిగుమతి చేసికొన్న కార్లను దిగుమతి చేసికొన్న తేదీనుంచి పది సంవత్సరాలపాటు అమ్మడానికి వీలులేదు.

విదేశీ మహిళలు తమ తలిదండ్రుల నుంచి బహుమతిగా కార్లను దిగుమతి చేసుకొనడానికి, ప్రభుత్వము, విదేశీ సంస్థ భాగస్వాములుగా గల కంపెనీలు కార్లను దిగుమతి చేసికొనడానికి కొన్ని షరతులకు లోబడి నిబంధనలను సడలించారు.

భారత సంతతికి చెందిన విదేశీమహిళలు, భారతదేశంలో స్థిర నివాసం ఏర్పరచుకున్న భారతీయులను వివాహంచేసుకున్న మహిళలకు ఉభయ పక్షాలకు యీ సడలింపువర్తిస్తుంది. అయితే వీరు 1170 పౌండు స్టెర్లింగు మించి యీ కార్లపై వినియోగించే వీలు లేదు.

ఆర్థిక, సాంకేతిక సహకారాలను అందజేసిన విదేశీ సంస్థలు విదేశీ సాంకేతిక నిపుణులు పర్యవేక్షణకు అవకాశం ఇస్తూ ఒప్పందాలుచేసికొన్న సంస్థల కొత్త నిబంధనల ప్రకారం కార్లను దిగుమతి చేసికోవచ్చు.

విదేశీకార్ల దిగుమతి నిబంధనలను సడలిస్తూ చేసిన ఉత్తర్వులో మరో రెండు ముఖ్య విషయాలు ఉన్నాయి. భారతీయులు యీ దిగుమతి చేసుకునే కార్లను తిరిగి అమ్మడం పై గల ఏడుఏళ్ల నిషేధాన్ని ఐదేళ్లకు తగ్గించారు. దిగుమతిచేసికొన్న నాటినుంచి ఐదేళ్ల వరకు యాజమానికి కార్లను అమ్మరాదు.

ఇది వరకే ఉన్న ఉత్తర్వు ప్రకారం విదేశాలలో రిజిస్ట్రేషన్ చేసిన నాటి నుంచి ఏడేళ్ళుగాని, దిగుమతి చేసికొన్న నాటినుంచి ఐదేళ్ళుగాని(ఏది ఆలస్యమైతే అది శిక్షా) గాని అమ్మేవీలు లేదు. విదేశాలనుంచి తరలి వచ్చే వారికి కూడా కొత్త నిబంధన వర్తిస్తుంది.

సుచేతా కృపలాని

అహ్మదాబాద్, మార్చి 6: సంస్థాకాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి సుచేతాకృపలాని క్రమంగా కోలుకుంటున్నట్లు తెలిసింది. మొన్న శ్రీమతి కృపలానికి రెండుసార్లు గుండెపోటు వచ్చింది. నిన్న సలుగురు వైద్యనిపుణులు శ్రీమతి కృపలానీని పరీక్ష చేశారు. ఆచార్య జె. బి. కృపలాని నిన్న ఢిల్లీనుంచి ఇక్కడికి వచ్చారు.

వోటర్‌లుగా నమోదుచేసే సమస్య

పార్లమెంటుకు తమప్రతిపాదనపై సేన్‌వర్మ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 6: 1971 జనవరి 1, అనంతరం 21 సంవత్సరాలు వయసు వచ్చే వారందరినీ ఓటర్లుగా నమోదుచేయాలని పార్లమెంటుకు తాము చేసిన ప్రతిపాదనలు ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అమలుచేసి వుంటే తాము ఎక్కువగా సంతోషించివుండేవారమని ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ సేన్‌వర్మ నేడు పేర్కొన్నారు.

ఈ ప్రతిపాదనను చట్టం చేయకపోవటం మూలంగా, అనేక మంది బాలబాలికలకు ప్రస్తుత ఎన్నికలలో వోటుహక్కు వినియోగించే అవకాశం పోయిందని ఆయన అన్నారు.

కొందరు జర్నలిస్టులబృందం శ్రీ సేన్ వర్మను ఇంటర్వ్యూ చేసిన సందర్భంలో ఆయన మాట్లాడుతూ అత్యున్నత ప్రతిపత్తిగల పార్లమెంటుయెడ తమకు అత్యధికమైన గౌరవం వున్నదనీ, అందుచేత తమ ప్రతిపాదనలను అమలు చేయటంలో జరిగిన జాగుకు బాధ్యత పార్లమెంటుదనీ తాము నిందించజాలమనీ ఆయన అన్నారు.

ఉభయసభల సంయుక్త సంఘం ఒకటే తాముచేసిన ప్రతిపాదనలను ప్రస్తుతం పరిశీలిస్తున్నది అని ఆయన చెప్పారు. వోటింగు చేసే అర్హతకు వయోపరిమితిని 21 నుంచి 18కి తగ్గించాలనే కోర్కె విషయంలో తాము ఆ కోర్కెకు వ్యతిరేకులముకాదు, అనుకూలురమూకాదు అని ఆయన చెప్పారు. బ్రిటన్, అమెరికాలలో వోటింగ్ వయస్సును 18 ఏళ్ళకు తగ్గించటంతో యీ కోర్కెకు బలం చేకూరింది.

భారత్‌లో వోటర్ల మొత్తం సంఖ్య, ప్రస్తుతం 30 కోట్లు అనీ, అనగా, ఒక్కచైనా మినహా ఏ యితర దేశంలో మొత్తం జన సంఖ్య కంటే భారతదేశంలో వోటర్ల సంఖ్య ఎక్కువ అనీ ఆయన అన్నారు. ఈ కోర్కెను భారతదేశంలో ఆమోదించే పక్షంలో వోటర్ల సంఖ్య దాదాపు 40 కోట్లు అవుతుందని అన్నారు.

పనిపరిమాణం ఎక్కువ అయిందనే కారణం చేత ఎన్నికల సంఘానికి ఏమాత్రం ఆందోళన కలుగలేదనీ, ఎన్నికల సంఘం గత ఎన్నికలలో 29 కోట్లమంది వోటర్‌లతో వ్యవహరించ గలిగినప్పుడు, 40 కోట్ల మంది వోటర్‌లు అయినప్పటికీ, ఎన్నికల సంఘం విజయవంతంగా తన విధి నిర్వహించగలదని ఆయన అన్నారు.

అయితే మనం యీ జటిల సమస్యలోని వివిధ అంశాలను ప్రశాంతంగా ఆలోచించవలసి వుందనీ, ఆయన అన్నారు.

దుగ్గిరాల నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం

తెనాలి, మార్చి 6 : దుగ్గిరాల నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతున్నది. కాంగ్రెసు అభ్యర్థి శ్రీ బొంతు గోపాలరెడ్డిగారి వెంట నియోజకవర్గంలోని కాంగ్రెసు నాయకులు శ్రీ పుతుంబాక శ్రీరాములు శాసన సభ్యులు శ్రీ ఆగుమాటి రామిరెడ్డి, శ్రీ లంకిరెడ్డి సుబ్బారెడ్డి డా: చందు సుబ్బారావు ప్రభృతులు వోటర్లను కలుసుకోవడానికి గ్రామాలు తిరుగుతున్నారు. శ్రీ బొంతు గోపాలరెడ్డి (కాంగ్రెసు)తో సంస్థా కాంగ్రెసు అభ్యర్థి డా: మనుపులేటి కృష్ణమూర్తి, జనసంఘం అభ్యర్థి శ్రీ వాగేశ్వరరావుగార్లు కూడా పోటీ చేస్తున్నారు. ఆ నియోజకవర్గంలో బలమైన అభ్యర్థి లేని కారణంగా అధికార కాంగ్రెసు అభ్యర్థి శ్రీ బొంతు గోపాలరెడి గారు గెలుస్తారని సూచనలున్నవి. ఈ నియోజకవర్గంలో పోలింగు 8వ తేదీనాడు జరుగనున్నది. (స్వ.వి.)

రాష్ట్ర శాసన సభకు 8 వ తేదీన పోలింగ్ జరిగే నియోజక వర్గాలు

హైదరాబాద్, మార్చి 6:

మార్చి 8వ తేదీనతీర్చింది 134 నియోజక వర్గాలలోను పోలింగు జరుగుతుంది :—

శ్రీకాకుళంజిల్లా :— ఇచ్ఛాపురం, పరిశుద్ధేంద్రపురం, పాతపట్నం (షె. కు.) పార్వతీపురం, పెదమానాపురం, పునుకూరు, శ్రీకాకుళం, ఎచ్చెర్ల, పాండూరు.

విశాఖపట్నంజిల్లా : — గజపతినగరం ఏకగ్రీవ ఎన్నిక, భీమునిపట్నం, విశాఖపట్నం—1, జమ్ము, మాడుగుల, చోడవరం, పరవాడ, పాయకరావుపేట (షె. కు.) నరసీపట్నం.

తూర్పు గోదావరిజిల్లా :— కడియం (షె. కు.) పెద్దాపురం, ప్రత్తిపాడు, తుని, పిఠాపురం, తాళ్లరేవు (షె. కు.) రామచంద్రపురం, అల్లవరం (షె. కు.) కత్తిపేట, రాజోలు.

పశ్చిమ గోదావరిజిల్లా :— పాలకొల్లు, ఉండి, పెనుగొండ, తణుకు, అత్తిలి, ఉంగుటూరు ఏకగ్రీవ ఎన్నిక, గోపాలపురం (షె.కు.) చింతలపూడి.

కృష్ణాజిల్లా :— జగ్గయ్యపేట, విజయవాడ పశ్చిమం, కంకిపాడు, తిరువూరు(షె.కు.) ఉయ్యూరు. మచిలీపట్నం, బందరు, నిడుమోలు (షె. కు.)

గుంటూరుజిల్లా— రేపల్లె, దుగ్గిరాల, బాపట్ల, గుంటూరు—2, తాడికొండ, పెదకూరపాడు, మాచెర్ల, వినుకొండ.

ఒంగోలుజిల్లా :— చీరాల, అద్దంకి, సంతనూతలపాడు (షె. కు.), కొండపి, కనిగిరి, దర్శి, మార్కాపురం.

నెల్లూరుజిల్లా :— ఉదయగిరి, కోవూర్, రాపూర్, నర్సాపట్ల (షె. కు.), గూడూరు.

చిత్తూరుజిల్లా :— కాళహస్తి, సత్యవేడు (షె.కు.), పీలేరు(షె.కు.), బంగారుపాళెం (షె. కు.), పలమనేరు, పుదిపట్ల, వాయల్పాడు.

కడపజిల్లా:—కమలాపురం (షె.కు.), రాయచోటి, ఒద్దెలి, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు.

అనంతపురంజిల్లా :యర్రగొంట్ల, హిందూపూర్, మడకశిర (షె. కు.), కల్యాణదుర్గ (షె. కు.), గుత్తి, సింగనమల, తాడిపత్రి.

కర్నూలుజిల్లా :— ఆలూరు (షె. కు.), ఆదోని, కోడుమూరు ఏకగ్రీవ ఎన్నిక, (షె.కు.) దోర్నిపాడు, కోయిలకుంట్ల ఏకగ్రీవ ఎన్నిక, పాణ్యం.

మహబూబ్‌నగర్‌జిల్లా :— నాగర్‌కర్నూలు, షాద్‌నగర్ (షె. కు.), మహబూబ్‌నగర్, వనపర్తి, ఆలంపూర్, మక్తాల్ ఏకగ్రీవ ఎన్నిక.

హైదరాబాద్‌జిల్లా :— తాండూరు ఏకగ్రీవ ఎన్నిక, పర్గి, వికారాబాద్, ఇబ్రహింపట్నం.

మెదక్‌జిల్లా :— దుబ్బాక్, నర్సాపూర్, సంగారెడ్డి, నారాయణఖేడ్, రామాయణపేట, నిజామాబాద్‌జిల్లా : — బాల్కొండ, ఆర్మూర్, బోధన్, నిజామాబాద్.

ఆదిలాబాద్‌జిల్లా :— ఆదిలాబాద్, సిర్పూర్, లక్సెట్టిపేట, చిన్నూరు (షె. కు.) ఏకగ్రీవ ఎన్నిక.

కరీంనగర్‌జిల్లా :— పెద్దపల్లి, కమలాపూర్, జెండుర్తి, సుల్తానాపూర్ (షె. కు) బుగ్గారం, నేరెళ్ల (షె. కు.)

వరంగల్‌జిల్లా :— పర్వాల్ (షె. కు.) జనగాం, నరసంపేట పరకాల, వర్ధన్నపేట, మరిపెడ, మహబూబాబాద్, మానుకోట.

ఖమ్మంజిల్లా :— భద్రాచలం (షె.జా.), బూర్గంపహాడ్ (షె. జా.), మధిర, పాలేరు (షె. కు.).

నల్గొండజిల్లా :— తుంగతుర్తి, నకిరేకల్, నాగార్జునసాగర్, భువనగిరి, సూర్యాపేట (షె. కు.), ఆలేరు.

—:o:—

నూటికి నూరు వోట్లు పోలు

గిద్దలూరు నియోజకవర్గంలో 3 గ్రామాలలో రికార్డు

గిద్దలూరు, మార్చి 6 : ఈ నియోజకవర్గంలోని మూడు గ్రామాలలో మొత్తం వోటర్లు, ఆదివారంనాడు తమ వోట్లు పోలు చేశారు.

ఈ నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా శాసనసభలో అధ్యక్షుడు శ్రీ పీడతల రంగారెడ్డి జనసంఘం, స్వతంత్ర పార్టీల అభ్యర్థులతో ముక్కోణపు పోటీ ఎదుర్కొన్నారు. రంగారెడ్డి స్వగ్రామమైన కొంగలపీడులో మొత్తం 450 వోట్లు ఉన్నాయి. 400 వోట్లు పోలైనాయి. మరుమడు అనే మరో గ్రామములో 1949 వోట్లుండగా 1874 వోట్లు పోలైనాయి. ఒండుట్ల అనే గ్రామములో గల మొత్తం 225 వోట్లు పోలైనాయి. సగటున పోలైన వోట్లు 70 శాతం. శ్రీ రంగారెడ్డికి జయం లభించవచ్చునని అనుకుంటున్నారు.

కడపలో 60 శాతం పోలింగ్

కడప, మార్చి 6: కడప నియోజకవర్గంలో నిన్న 60 శాతం వోట్లు పోలయినట్లు అంచనా వేస్తున్నారు. కడప పట్టణంలో నిన్న జరిగిన కొట్టాటలో కొందరికి బాగా దెబ్బలు తగిలాయి. సెంబల్లి సంవాయతీలో గల 6 వేల మంది వోటర్లలో సుమారు 60 శాతం మంది వోటు వేశారని తెలుస్తున్నది.

నిన్న మధ్యాహ్నానికి పులివెందుల పట్టణంలో 55 శాతం వోటు పోలయినవి. సాయంత్రం పోలింగ్ కేంద్రం వద్ద యింకా బారులు తీరి వోటర్లు నిల్చుని వున్నారు. ఈ నియోజకవర్గంలో ముమ్మరంగా పోలింగ్ జరిగిందనే చెప్పవచ్చు. సుమారు 70 శాతం వోట్లు పడివుంటాయని అంచనా.

లక్కిరెడ్డిపల్లి, కమలాపురం నియోజకవర్గాలలో

144 అసెంబ్లీ నియోజక వర్గాలలో 45 శాతం ఓట్లు పోలు

కృష్ణా, కర్నూల్, కరీంనగర్, ప. గోదావరి జిల్లాలలో హెచ్చు ఓట్లు : పరుచూరు

నియోజకవర్గంలో మినహా ఇతరచోట్ల ప్రశాంతంగా పోలింగ్:ప్రతిచోటా మహిళలముందంజ

హైదరాబాద్, మార్చి 6:

ఆంధ్రప్రదేశ్‌లో నిన్న 144 శాసనసభా నియోజకవర్గాలలో పోలింగు జరిగింది. ఒక్క పరచూరు నియోజకవర్గంలో మినహా మిగతా 143 నియోజకవర్గాలలో పోలింగు ప్రశాంత వాతావరణంలో జరిగింది. పరచూరు నియోజకవర్గంలో చీరాలకు 12 మైళ్ళ దూరంలోవున్న చిన్న గంజాంలో ఇరు వర్గాల మధ్య జరిగిన సంఘర్షణ పోలీసుల కాల్పులకు దారితీసిన ఫలితంగా ఒకవ్యక్తి మరణించాడు, ఇద్దరు గాయపడ్డారు.

ప్రాథమిక అంచనాలప్రకారం 144 నియోజకవర్గాలలోను సగటున 40 నుంచి 45 శాతం వరకు వోట్లు పోలయినట్లు ఇక్కడకు వార్తలు అందాయి.

కర్నూలు, కృష్ణా, కరీంనగర్, పశ్చిమ గోదావరి జిల్లాలలో అత్యధికంగా వోట్లు పోలయ్యాయి. కృష్ణా జిల్లాలో 60 నుంచి 65 శాతం వరకు, కర్నూలు జిల్లాలోని నంద్యాల, ఆళ్ళగడ్డలో 70 శాతం వరకు, కరీం నగర్ జిల్లాలోని కరీంనగర్, మంతనిలలో 50 నుంచి 55 శాతం వరకు వోట్లు పడ్డాయి.

గ్రామీణ ప్రాంతాలలోను పట్టణాలలోని శ్రామిక జనం నివసించే ప్రాంతాలలోను పోలింగ్ చురుకుగా ఉన్నది. ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఆయన మంత్రివర్గ సభ్యులు 9 మంది, శాసనసభాపతి శ్రీ వేమారెడ్డి (కదిరి) శాసన మండలి అధ్యక్షుడు శ్రీ పి. రంగారెడ్డి, ప్రతిపక్ష నాయకులు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సి.పి.ఐ) శ్రీ జి. లచ్చన్న (స్వతంత్ర) శ్రీ ఎ. మాధవరావు (జనసంఘం) శ్రీ బద్రి విశాల్ పిత్తీ (సోషలిస్టు) మొదలుగా గల ప్రముఖులు పోటీ చేసిన నియోజక వరాలలో నిన్న పోలింగ్ జరిగింది

హైదరాబాద్ నగరంలో పోలింగ్ చాలా మందకొడిగా—35 నుంచి 40 శాతంమాత్రం జరిగింది.

ఏలూరులో 70 శాతం వోట్లు పోల

ఏలూరు : ఏలూరు పట్టణంలో 70శాతం వోట్లు పోలయినాయి. కార్మికవాడల్లో 80 శాతం వరకు వోటర్లు తమ వోటింగ్ హక్కును వినియోగించుకొన్నారు. ప్రతిచోట పురుషులు కన్నా స్త్రీ వోటర్లే అధిక సంఖ్యలో వచ్చి వోటు చేశారు జిల్లాలోని ఇతర నియోజక వర్గాలలో 45 నుంచి 50 శాతం వరకు వోట్లు పడినట్లు వార్తలు అందాయి. పరిస్థితి అంతటా ప్రశాంతంగా ఉన్నది. ఏలూరు నియోజక వర్గంలో కాంగ్రెసు అభ్యర్థికీ, శ్రీరాములుకు మధ్య పోటీ తీవ్రంగా ఉన్నది (స్వ. వి)

తొట్టిలో 60 శాతం

తెనాలి : తెనాలి నియోజక వర్గంలో నేటి మధ్యాహ్నం మూడు గంటలకు 60 శాతం స్థైగా వోట్లు పడ్డాయి. అంగలకుదురు, పేటేరులో పరిస్థితి ఉద్రిక్తంగా ఉన్నందువల్ల అక్కడకు ప్రత్యేక సాయుధ పోలీసు దళాలు పంపారు. నేటి ఉదయం 7గంటల నుంచి పట్టణంలోని పెద్ద పోలింగ్ కేంద్రాలలో వోటర్ల క్యూలు ఉన్నాయి.

వేమూరు నియోజక వర్గంలో కూడా స్త్రీలు అధిక సంఖ్యలో వోటు వేశారు. పరిస్థితి అంతటా ప్రశాంతంగా ఉన్నది. (స్వ. వి)

నర్సాపురం

నరసాపురం నియోజక వర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మొత్తం నియోజక వర్గంలో కాజ, మొగల్తూరు, నర్సాపురం పిర్కాలలో 29 గ్రామాలు ఎన్నికలలో పాల్గొన్నాయి. నరసాపురం పట్టణంలో 60 శాతం వోట్లు పోలయ్యాయి. గ్రామాలలో 70 శాతం ప్రజలు ఉత్సాహంగా వోటింగ్‌లో పాల్గొన్నారు. ఆచంట నియోజక వర్గంలో కారుగోరుమిల్లి, ముప్పర్రు, వల్లూరు, భీమలాపురం, పండితి వల్లూరు, కంచి స్తంభంపాలెం, అయోధ్యలో తదితర గ్రామాలలో 75 శాతం వరకు వోట్లు పోలయ్యాయి.

బొబ్బిలి

శ్రీకాకుళం:— బొబ్బిలి నియోజకవర్గంలో నేటి మధ్యాహ్నానికి చురుకుగా వోట్లు పోలయ్యాయి బొబ్బిలి పట్టణంలో 50 శాతం గ్రామీణ ప్రాంతాలలో 45 శాతం వోట్లు పడ్డాయి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ పి. హెచ్. వి ఎల్ కృష్ణారావుకు మాజీ శాసన సభ్యుడు శ్రీ కె. కూర్మినాయుడుకు మధ్య పోటీ తీవ్రంగా ఉన్నది. సాంపేట, పెక్కాలి, పరనన్నపేట, నారికటుకం, సాలూరు నారి, కొత్తూరు పాలకొండ సీట్లకు కూడా పోలింగ్ జరిగింది.

నిన్న సాంపేట నియోజక వర్గంలో కాంగ్రెస్ స్వతంత్ర పార్టీ కార్యకర్తల మధ్య సంఘర్షణ సంభవించింది. స్వతంత్ర పార్టీ కార్యకర్తలు ముగ్గురికి కత్తి పోటు గాయాలు తగిలాయి ఒకరిని శ్రీకాకుళం ఆసుపత్రిలో చేర్చారు (స్వ.వి)

అళ్ళగడ్డ, నంద్యాలలో అత్యధికశాతం వోట్లు పోలు

కర్నూలు:— ఆళ్ళగడ్డ నంద్యాల నియోజక వర్గాలలో అత్యధిక శాతం వోట్లు పోలయ్యాయి. ఆళ్ళగడ్డలో 80 శాతం నంద్యాలలో 75 శాతం వోట్లు పడ్డాయి. స్త్రీలు అధిక సంఖ్యలో వచ్చి వోట్లు చేశారు. కర్నూలు పట్టణంలో 50 శాతం వోట్లు పోలయినాయి. వోటర్లు జాబితాలో చాలా మంది పేరు కన్పించలేదు. చాలా కేంద్రాలలో అభ్యర్థులకు ఏజెంట్లు లేరు. (స్వ. వి.)

ఎర్రగొండ పాలెం

మార్కాపురం, మార్చి 6: ఎర్రగొండ పాలెం నియోజక వర్గంలో నిన్న ఉదయం పోలింగ్ చాలా మందకొడిగా ఉన్నది. కొత్త కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కందులపోబులరెడ్డి పోటీ చేస్తున్న ముషిరాబాద్ నియోజక వర్గంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం లోని పోలింగు కేంద్రంలో సాయంత్రం 4.30 గంటలకు 30 శాతం వోట్లు పడినాయి. మేధావులకు నిలయమైన ఈ కేంద్రంలో ఇంత తక్కువ వోట్లు పడడం చాలమందికి ఆశ్చర్యం కలుగచేసింది.

గగన్ మహాల్

అయితే గగన్‌మహాల్ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీమతి టి. శాంతాబాయ్ పోటీ చేస్తున్న టి పోటీ చాల తీవ్రంగా ఉంది. ప్రజాసమితి అభ్యర్థి శ్రీ కె. శ్రీనివాసరావు కూడా ఇక్కడ తీవ్రమైన పోటీలో ఉన్నారు. హిమాయత్‌నగర్‌లోని ఒక పోలింగ్ కేంద్రంలోని 800 ల మంది పురుషులలో 500ల మంది పురుషులు వోట్లు వేశారంటే ఇక్కడి మేధావులు పోలింగులో హెచ్చు శ్రద్ధ చూపినట్లు వ్యక్తమైంది.

అయితే లోక్‌సభ ఎన్నికల లో వోటర్లు చూపిన ఉత్సాహం శ్రద్ధ ఈ ఎన్నికలలో చాల తొట్టు కనిపించలేదు. రాజధాని నగరంలో యువకులు విద్యార్థులు, ప్రజాసమితి అభ్యర్థుల పక్షాన స్వచ్ఛందంగా పని చేయడం కనిపించింది.

వరంగల్లు

వరంగల్లు నియోజక వర్గంలో 55 నుంచి 60 శాతం వోట్లు పోలయినట్లు అధికారుల అంచనా. పోలింగు సమయం పూర్తి అవుతుండగా పోటీ చేస్తున్న పార్టీల వారు, హనుమకొండ, దేవాయ్‌పేట, వాడపల్లి, పోలింగ్ కేంద్రాలలోనికి నల్లురు వోటర్లను ఉరికించారు. ఎట్టి అవాంతర సంఘటనలు జరుగలేదు. (స్వ. వి)

కందుకూరు

శ్రీ చెంచు రామానాయుడుకు, ఆదినారాయణరెడ్డి, ఇండిపెండెంటుకి ము ఖా ము ఖి పోటీ జరిగింది. ఎండలో చెట్ల కింద బారులు తీర్చి నిల్చిన వోటరుల వరుసలు క్యూలు వారిలో ఎక్కువ మంది కార్మిక వర్గాలవారు పుండటం గమనించబడింది.

కాకినాడలో 60 శాతం వోట్లు పోలు

కాకినాడ నియోజక వర్గంలో సుమారు 60 శాతం వోట్లు పోలయినవని తెలుస్తున్నది. 1967 లో 63.07 శాతం పోలయినవి ప్రశాంతంగా జరిగింది. ఆరుగురు పోటీలో వున్న యీ నియోజక వర్గంలో, కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మొహియుద్దీన్‌కు, ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ సి. వి. కె. రావుకు మధ్య ప్రధానంగా పోటీ జరుగుతున్నది. మొత్తం వోటర్లు, 84458 మంది. వీరిలో స్త్రీలు 43068, పురుషులు 41390 మంది.

కాకినాడ, మార్చి 6 : కాకినాడ నియోజక వర్గంలో 40 శాతం వోటర్లు మధ్యాహ్నం 12—30 గంటలకు వోటు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ మొహియుద్దీన్‌కు ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ సి. వి. కె. రావుకు మధ్య గట్టి పోటీ ఉంది. ఇలాంటి అవాంతరాలు సంఘటనలు జరుగలేదు. (స్వ. వి)

తాడేపల్లిగూడెంలో

ఈ నియోజక వర్గంలో నిన్న మధ్యాహ్నం ఎర్రని ఎండలో మహిళలు విరివిగావచ్చి వోటు చేయటం కనిపించింది. 80 శాతం దాకా వోటు పోలయినవి. ప్రశాంతంగా జరిగింది. హరిజనులు ఎక్కువగా కాంగ్రెసు అభ్యర్థికి వోటు చేసినట్లు గోచరించినది

గుడివాడ

గుడివాడ నియోజక వర్గంలో, కైకలూరు నియోజక వర్గంలో ఎట్టి అవాంతరాయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. గుడివాడ పట్టణంలో 75 శాతం వోట్లు పోలు కాగా, గ్రామాలలో 72 శాతం, కైకలూరు నియోజక వర్గంలో 55శాతం, వోట్లుపోలయ్యాయి.

గుడివాడ నియోజక వర్గంలో చేదుర్తి పాటులో మధ్యాహ్నానికి 65 శాతం వోట్లు పోలు కాగా, పోలింగ్ ముగిసే సమయానికి తిజ్జవరంలో 80 శాతం వోట్లు పోలయ్యాయి. అన్ని చోట్ల పురుషులతోపాటు సమానంగా స్త్రీలు కూడా వోటింగ్‌లో పాల్గొన్నారు. పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ ఎ. సుబ్బారాయుడు పర్యవేక్షణ క్రింద అన్ని చోట్ల గట్టి పోలీసు బందోబస్తు జరిగింది.

కైకలూరు నియోజక వర్గంలో మధ్యాహ్నం 12గంటలకు 50 శాతం వోట్లు పోలు అయినాయి. కాంగ్రెసుఅభ్యర్థి శ్రీమతి కమ్మిశెట్టి మంగతాయారమ్మలో పోటీ మరి ముగ్గురు ఇండిపెండెంటులు పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్‌కు ఈ స్థానం గట్టిగా లభిస్తుందని పరిశీలకులు భావిస్తున్నారు ఆటపాక గ్రామంలో ఇద్దరు ఆంధ్ర వోటర్లు వోటు చేశారు.

భీమవరంలో 70 నుంచి 75 శాతం, కొవ్వూరులో 65 శాతం, పాలకొల్లులో సుమారు 50 శాతం, ఆచంటలో 65 శాతం వోట్లు పోలయినవి. పశ్చిమ గోదావరిజిల్లాలో ఇంకా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.

కాకినాడలో

కాకినాడ, మార్చి 6 : కాకినాడ నియోజక వర్గంలో మొత్తం 84902 వోట్లకు 57506 వోట్లు పోలైనాయి. అంటే 62 శాతం పోలైనాయి. కాకినాడ పట్టణంలో చాలా పోలింగ్ కేంద్రాలలో దొంగ సంతకాలతో కొన్ని వోట్లు పడినట్లు తెలుస్తున్నది.

పోలింగు విశేషాలు

హైదరాబాదు, మార్చి 6 :— హైదరాబాద్ నగరంలో నిన్న ఉదయం పోలింగ్ ప్రారంభమయినప్పుడు అసలు వోటర్లే కన్పించలేదు.

నగరంలోని కొన్ని పోలింగ్‌కేంద్రాలలో వయోవృద్ధులు, అంధులు కొందరు ఇతరుల సాయంతో వోటువేశారు.

గన్నవరం నియోజక వర్గంలో పురుషుల క్యూలకంటే స్త్రీల క్యూలే ఎక్కువగా కనిపించాయి. ఇటీవలే శస్త్రచికిత్స చేయించుకొని ఆసుపత్రిలో ఉన్న ఒక మహిళా వోటరు పోలింగ్ కేంద్రానికి వెళ్లి తన వోటు వేసింది.

నల్గొండ పట్టణంలో 80 ఏండ్ల అంధుడు తన వోటు వేశాడు.

కడప జిల్లాలో వోటింగ్‌హక్కున్న వినియోగించుకొన్న వారిలో స్త్రీలే అధికంగా ఉన్నారు. వీరిలో బురఖాలు ధరించి స్త్రీలు కూడా అనేక మంది ఉండడం విశేషం.

రాష్ట్రంలోకల్లా ఎక్కువ శాతం వోట్లు పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏలూరు నియోజక వర్గంలో పోలు అయినాయి. అక్కడ 80 శాతంవరకు వోట్లు పడ్డాయి. పురుషులకన్నా స్త్రీలే అధికంగా వచ్చి వోటు వేశారు.

పాట్నా, మార్చి6 : బిహార్‌లోని నిహార్ నియోజక వర్గంలోని ఒక గ్రామంలో ఒక అభ్యర్థి అనుయాయులు బ్యాలెట్ పత్రాలను తస్కరించుకొని పోయినందువల్ల అక్కడ పోలింగ్‌ను నిలిపివేయవలసి వచ్చింది.

అహ్మదాబాద్‌లో కొంత మంది వోటర్ల బ్యాలెట్ పత్రాల కౌంటర్ సాయిల్‌వల్ల వోటింగ్‌కు రవాన్యం లేకుండా పోయిందని ఫిర్యాదు చేశారు. ఒక వోటరుకు ఈవడ్డతి మీద ఎంత కోసం వచ్చినదంటే బ్యాలెట్ పత్రం అంతటా ముద్రలువేసి, పత్రాన్ని ముక్కలు ముక్కలు చేసివేశాడు.

మైసూరులోని పలు ప్రాంతాలలో చాలా మంది వోటర్లు తమకు లోక్‌సభ ఎన్నికల సమయంలో వోటు ఉన్నదని, ఈసారి వోటర్ల జాబితాలో తమపేరు కన్పించడం లేదని ఫిర్యాదు చేశారు.

నూతన వధువు వోటు

మంగళూరు—1 నియోజక వర్గంలోని ఒక వోట నూతన వధువు పెండ్లి దుస్తులతోనే వచ్చి వోటు వేసి వెళ్లింది.

అసెంబ్లీ ఎన్నికలలో తొలిరోజున ఆరు రాష్ట్రాలలో మొత్తం మీద ప్రశాంతంగా పోలింగ్

40 నుంచి 55 శాతం వోట్లు పోలయినట్లు వార్తలు

న్యూఢిల్లీ, మార్చి 6 :

దేశంలో వివిధ రాష్ట్రాల అసెంబ్లీలకు జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలలో నిన్న తొలిరోజు పోలింగ్ మొత్తంమీద ప్రశాంతయుతంగాను, క్రమబద్ధంగాను జరిగినట్లు వార్తలు తెల్పుతున్నవి. 40 నుంచి 55 శాతం వోట్లు పోలయినవి.

నిన్న పోలింగ్ జరిగిన ఆరు రాష్ట్రాలు— ఆంధ్రప్రదేశ్, బీహార్, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, మహారాష్ట్ర, మైసూరు — నుంచి వచ్చిన వార్తలవలన, అక్కడక్కడ మాత్రం కొన్ని దవర్జన్య సంఘటనలు జరిగినట్లు కూడా తెలుస్తున్నది. ఈ రాష్ట్రాలలో మొత్తం 576 నియోజక వర్గాలలో వోటర్లు తమ వోటు హక్కును వినియోగించుకొన్నారు.

మహారాష్ట్రలో 55 శాతం, హిమాచల ప్రదేశ్‌లో 40నుంచి 45 శాతం ఇతరరాష్ట్రాలలో 50 శాతంవోట్లు పోలయినవని అంచనా వేయబడింది.

మొత్తం 16 రాష్ట్రాలకు 2 కేంద్ర పాలిత ప్రాంతాలకు ప్రస్తుతం జరిగే సార్వత్రిక ఎన్నికలలోని మొత్తం వోటర్లు 19 కోట్ల 50 లక్షల మందికాగా నిన్న, అందులో అయిదవవంతు మంది వోటర్లకు సంబంధించిన 576 నియోజక వర్గాలలో పోలింగు జరిగింది.

ఆంధ్రప్రదేశ్‌లోని, ఒంగోలు జిల్లాలో ఉన్న చిరంజాంలో నిన్న మిగిలిన అన్ని చోట్లకంటె తీవ్రమైన దవర్జన్య సంఘటన జరిగింది. అక్కడ ఇద్దరు అభ్యర్థులకు చెందిన మద్దతుదార్ల మధ్య సంఘర్షణలు చెలరేగి, పోలీసు కాల్పులకు దారితీసింది. కాల్పులలో ఒకవ్యక్తి పట్టపెండటం ఇరువురు గాయపడటం జరిగింది.

మైసూరులోని తుమ్‌కూరులో జనసంఘం, కాంగ్రెసు మద్దతుదార్ల మధ్య రాళ్లు విసురుకొనటం, తదితర సంఘర్షణలు జరిగాయి. బీహారులోని పాట్నా జిల్లాలో మూడు పోలింగ్ కేంద్రములపద్ద స్వల్ప సంఘర్షణలు జరిగాయి. మైసూరులో

నిన్న మైసూరు అసెంబ్లీ ఎన్నికలలో మొత్తం 216 నియోజక వర్గాలలోను107 నియోజక వర్గాలలో పోలింగ్ పూర్తి అవటంతో 423 మంది అభ్యర్థుల భవితవ్యం ఏమవుతుందో తెలియదు కాని తేలిపోయింది. మిగిలిన నియోజక వర్గాలలో మార్చి 9వ తేదీన పోలింగు జరుగుతుంది. వోట్ల లెక్కింపు మార్చి 11న జరగవలసి అవుతుంది.

మైసూరులో మొత్తం 216 నియోజక వరాలలో నిన్న పోలింగు జరిగిన 107 నియోజక వరాలలో 45 శాతం నుంచి 60 శాతం వోట్లు పోలయినట్లు అంచనా వేయబడింది. మొత్తం వోటర్లు సుమారు 75 లక్షల మంది వున్నారు.

రాష్ట్రం అంతటా కూడా పోలింగ్ ప్రశాంతంగాను క్రమబద్ధంగాను జరిగిందని పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం వలన తెలుస్తున్నది.

తుమ్‌కూరు పట్టణంలో మాత్రం వోటరుల జాబితాలో కొందరి పేర్లు చేర్చి ఉండనందున కొంత ఉద్రిక్తత ఏర్పడింది. జిల్లా కేంద్ర పట్టణానికి పోలీసు డెప్యూటీ సూపరింటెండెంటు జనరల్ హుటాహుటిగా వెళారు.

బెంగుళూరులో పోలింగ్ మామూలు పద్ధతులోనే సాగింది. మధ్యతరగతి, ధనిక వర్గం వారికంటె, కార్మిక వర్గంవారు' ముఖ్యంగా బెందిన ప్రజానీకం హెచ్చుగా వోటువేశారు.

ముఖ్యంగా స్త్రీలు వోటింగ్‌లో మంచి ఆసక్తి చూపారని, ఆ ప్రాంతాలలోని కొన్ని పోలింగ్ కేంద్రాలలో 60 శాతం దాకా వోట్లు పోలయినై, కాని మధ్యతరగతివారు ఆర్థికంగా ఇంకా చెరుగైన వర్గాలవారి ప్రాంతాల్లో పోలింగు చాల తక్కువ స్థాయిలో జరిగిందని, బెంగుళూరు నగరంలోని 9 నియోజక వర్గాల రిటర్నింగ్ ఆఫీసర్లుగా నియుక్తులైన కార్పొరేషన్ కమిషనర్ పోలింగు ఒక గంటలో ఆయి పోతుందనగా విలేకరులకు తెలియ జేశారు.

బెంగుళూరు నగరంలో సగటున 40శాతం నుంచి 50 శాతం దాకా పోలింగు జరిగి ఉంటుందని తొలి అంచనాలు తెల్పుతున్నవి.

ముదికిపాడలో పోలింగ్ చురుకుగాప్రారంభం అయింది. కొన్ని పోలింగ్ కేంద్రాలలో, స్త్రీ వోటర్లు పెద్ద వరుసలలో నిలబడి ఉండడం కనిపించింది.

శాంతినగర్‌కు చెందిన ఒక ముదికిపాడలోని రెండు పోలింగు కేంద్రాలలో 60శాతం స్థైగా పోలుకాగా బాగా ఉన్నత తరగతులకు చెందిన వారు ఉండే అదేనియోజకవర్గంలోని మెక్కెవర్ టవున్‌లోని ఒక మిషనరీ బాలుర హైస్కూల్‌లో నెలకొలిపిన కేంద్రంలో 455 మంది వోటర్లకు 90 మంది స్త్రీలు వచ్చి వోటు చేశారు. 20 నుంచి 30 మంది దాకా ఆంగ్లో ఇండియన్ స్త్రీలు మహిళలువచ్చి వోటు చేశారు. బిషప్ కాటన్‌బాలికల హైస్కూల్‌లో పోలింగ్ కేంద్రంలో 723 మందికి 160 మంది వోటు చేశారు. వారిలో చాల మంది సిస్టర్‌లు, ఫాదర్‌లు దాదాపు 40 మంది ఆంగ్లో—ఇండియన్‌లు వోటువేశారు.

మంగళూరు ప్రాంతంలో మధ్యాహ్నానికి 50 శాతం పోలింగ్

మంగళూరు ప్రాంతంలో మధ్యాహ్నం 12 గంటలకు అయినను నియోజక వర్గాలలో ప్రారంభంలో పోలింగ్ మందకొడిగా ప్రస్తుతం 50 శాతం వోట్లు పోలైనాయి, 10 గంటలలగాయితు, చాలా పోలింగు కేంద్రాలలో వోటర్లు పెద్ద పెద్ద వరుసలలో నిలబడటం గమనించామని మంగళూరునుంచి పి. టి. ఐ. విలేఖరి తెలియజేశారు. అక్కడ కూడా జీడి లోటం కార్మికులు హెచ్చుగా వచ్చి వోటు చేశారు.

మైసూరు నగరంలో పోలింగు ప్రారంభంలో మందకొడిగా వుండి, తరువాత కొంచెం చురుకు కనపడింది. యువకులు పెద్ద సంఖ్యలో బారులు తీర్చి నిలబడి వుండటం కనిపించింది.

నిన్నటి పోలింగ్‌లో అభ్యర్థులలోని ప్రముఖ వ్యక్తులలో ఇదివరకటి శాసన సభలో కొత్త కాంగ్రెసు వర్గం నాయకుడు, ముఖ్యమంత్రి పదవిని ఆశిస్తున్న శ్రీ హెచ్. సిద్ధవీరప్ప పరిషార్, మాజీ మంత్రులు శ్రీ కె. పుట్టస్వామి, శ్రీ ఆర్. ఎస్. పాటిల్, (పై యిద్దరూ కొత్త కాంగ్రెస్) శ్రీ ఎస్. రాజశేఖరమూర్తి, శ్రీ వై. రామకృష్ణ, శ్రీ పి. ఎస్. నందగౌడ (విరంతా సంస్థా కాంగ్రెస్) వున్నారు. ఇంకా శ్రీ ఎస్. పి. రాజన్న, శ్రీ బి. వి. కాకిలయా, శ్రీ ఎస్. ఎమ్. కృష్ణ, (పై యిద్దరూ పి.పి.ఐ.) శ్రీ ఎస్. మల్లికార్జునయ్య (జనసంఘం) శ్రీ కె. జి. మహేశ్వరప్ప (సోషలిస్టు పార్టీ) శ్రీ కె.హెచ్.పాటిల్, శ్రీ ఎస్.హెచ్. పాటిల్, శ్రీ ఎస్. హెచ్. మని గౌడ (విరిద్దరూ ప్రదేశ్ కొత్తకాంగ్రెసు మాజీ ప్రధాన కార్యదర్శులు) వున్నారు.

శ్రీ హెచ్. ఎస్. చెన్నబసప్ప (కొత్తకాంగ్రెసు నాయకుడు మాజీ మంత్రి), మైసూరు జిల్లాలోని పెరియపట్నంనుంచి పోటీ చేస్తున్నారు. (వీరికి శ్రీ పి. కరియప్ప) సంస్థా కాంగ్రెసు ఏకైక ప్రత్యర్థిగా వున్నారు.

మహారాష్ట్రలో 55 నుంచి 60 శాతం వోట్లు పోలు

మహారాష్ట్రలో నిన్న తొలిరోజు పోలింగు సందర్భంగా 103 నియోజకవర్గాలలోని 97,33,453 మంది వోటర్లలో 55 శాతం నుంచి 60 శాతం మంది వోటు వేశారని నిన్న రాత్రి ఎన్నికల సంఘం అధికారులు అంచనా వేశారు.

పోలింగు చివరి దశలో వోటర్లు పెద్ద నియోజక వర్గాలలో అధిక సంఖ్యలో వోటు చేసేందుకు రావటంలో పోలయిన వోట్ల శాతం యింకా హెచ్చుగల అవకాశం వుందని కూడా యీ అధికారులు తెలియ చేశారు. ఆ నియోజక వర్గాలలో ఆరంభదశలో తక్కువ మంది పోలింగు కేంద్రాలకు రావటంజరిగింది. ముగింపు దశలో ఎక్కువ సంఖ్యలో వచ్చి వోటు చేశారు.

ఇద్దరు మంత్రులు (ముఖ్యమంత్రి శ్రీ నాయక్, హవాకారమంత్రి శ్రీ వై. జి. మోహితే) పోటీ చేసిన పూసాద్, కరాడ్ దక్షిణ నియోజక వర్గాలలో 75 శాతం వోట్లు పోలయినై. పూసాద్‌లో శ్రీ నాయక్ చతుర్ముఖ పోటీ ఎదుర్కొనగా శ్రీ వై. జి. మోహితే, కరాడ్ దక్షిణలో తన జ్ఞాతి (సోదరుని వరుస),పెజెంట్స్ అండ్ వర్కర్స్ పార్టీకి చెందిన శ్రీ శంకరరావు మోహితే తో తీవ్రమైన పోటీని ఎదుర్కొన్నారు. కాలక్రమేణా ముగిసే ప్రస్తుత అసెంబ్లీలో పెజెంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ ప్రధాన ప్రతిపక్షంగా వుండనుంది.

పుస్తకములు

తేడియోలు (ట్రాన్సిస్టర్లు) క్రొత్తగా నిర్మించుట మరియు బాగుచేయుట నేర్చుటకు పేరుపొందిన తెలుగు పుస్తకములు 3 భాగములు రు. 22—00. సు బా ష్ ప బ్లి కే ష న్స్, నకిరేకల్లు పోస్టు, నల్లగొండ జిల్లా, (ఎ.పి.)

తంతితపాల శాఖ

కర్నూలు ఆసంతపూరు అని రెండు విభాగములుగా చేయబడియున్న కర్నూలు టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ డివిజన్‌యందు తంతి తపాల శాఖ భవనములకు 1972—73 సంవత్సరములో రు. 5000 లకు మించని పెట్టి వర్క్స్, వార్షిక మరమతులు చేయు పనులకు రాష్ట్ర పి. డబ్ల్యు. డి, పి అండ్ టి సివిల్ వింగ్, పి అండ్ టి ఇంజనీరింగ్, కైట్రేస్, పి. పి. డబ్ల్యు. డి, ఎం. ఇ. ఎస్. లలో నమోదు బడిన కంట్రాక్టర్లనుండి భారత ప్రభుత్వం తరపున సీలుచేసినటెండర్లను 25—3—72 వరకు డివిజనల్ ఇంజనీర్, టెలిగ్రాఫ్, కర్నూలు వారు కోరుచున్నారు.

టెండరు ఫారములు, నిబంధనలను సెట్టు ఒకటికి రు. 2 వంతున స్వయంగా లేక మనిఆర్డరు ద్వారా చెల్లించి (తిరిగి యివ్వబడదు) 20—3—72 తేదివరకు ఈఆఫీసు నుండిపొందవచ్చును. davp. 710(910)71

రాజస్థాన్ సేట్ లాటరీస్

26 వ డ్రా

రోజువారీ డ్రా వివరములు

డ్రా తేది : 4—3—1972

1 వ బహుమతి రు. 3,000/—

A 400815

రు. 500 వంతున 4 బహుమతులు

B 121101 C 303556

D 084966 E 010740

ఇతర సీరీలలోని పై నెంబర్లకు ఒక్కొక్కటికి రు. 50 వంతున కన్‌సోలేషన్ ప్రైజులు

డైరెక్టర్, స్మాల్ సేవింగ్స్ & స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పశు సంవర్ధక శాఖ

టెండరు నోటీసు

క్రింది ఉపకరణము చిత్తూరు ప్రభుత్వ కోళ్ళు, గుడ్లు విక్రయ కేంద్రములకు సప్లయి చేయుటకు సీలుచేసిన టెండరు కోరబడుచున్నది.

అంశము	వస్తువు వివరము	ఒక్కొక్కదాని విలువ	మొత్తం విలువ
1.	డి ఫ్రీజర్ పరిమాణము : 424 లీటర్లు	3	రూ. 5000

టెండర్లు 10—3—72 సాయంత్రము 3 గంటలవరకు స్వీకరించబడును.

(సం) శ. పెద్దిరెడ్డి, డిప్యూటీ, మార్కెటింగ్ ఆఫీసర్, చిత్తూరు.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు

వారిఅర్హకపరీక్షలు తిరుపతి

1972 సంవత్సరం ఏప్రిల్ 28, 29 మరియు 30 తేదీలలో ప్రవేశ, వర, ప్రవర అర్హక పరీక్షలు వైశాఖ, పాంచరాత్ర, శైవ, స్మార్త ఆగమములలో, కాళహస్తి, తెనాలి, సింహాచలం, వరంగల్, యాదగిరి సిట్టి నగరముల / సెంటరులు/లో జరుపబడును.

ఈ పరీక్షలలో ఉత్తీర్ణులు కాదలచిన అర్హకులు పరీక్షకు కావలసిన దరఖాస్తులు, నీలబనులూ దిగువ అడ్రసుకు, వ్రాసి, 0.35 పైసల పోస్టల్ స్టాంపులు అతికించిన 4½ × 9" కవరును చిరునామాతో పంపించిన, ఒక్కొక్కరికి, ఒక దరఖాస్తు, నీలబన్‌పంపించబడును.

దరఖాస్తు ఫారములు తిరిగి చైర్మెన్ గారి ఆఫీసుకు 20—3—72 తేదీలోగా చేరవలెను. తర్వాత వచ్చిన దరఖాస్తులు రు. 2—00లు లేటుఫీజుతో 27.3.72 వరకు తీసుకొనబడును. 27—3—72 తేదీ దాటిన దరఖాస్తులు అంగీకరించబడవు. దరఖాస్తు ఫారములు రిజిస్ట్రారు పోస్టు ద్వారా పంపించవలెను. దరఖాస్తు ఫారములు పనియార్థరు రశీదును జతపరచి పంపినది మాత్రము పరిశీలించబడును. దరఖాస్తు ఫారములలో తప్పులుయున్న యెడల అంగీకరించబడవు.

చైర్మెన్,
బోర్డు ఆఫ్ ఎగ్జామినర్స్,
ఫర్ కండక్టింగ్ అర్హకా ఎగ్జామినేషన్సు,
టి. టి. డి. 1వ వత్రము, తిరుపతి.

వేలం ప్రకటన

విశాఖపట్నం ఫారెస్టు డివిజను

విశాఖపట్నం ఫారెస్టు డివిజన్‌లో తేలు లోటులు వేయుటకు దర్శించిన కూపులు, వెదురు వాటులకు దర్శించిన కూపులు, నరుగుడు లోటులు, ఇతర కూపులు, తదితర అటవీ ఫలసాయము తేది 20—3—72 ఉదయము 11 గంటలనుండి విశాఖపట్నం ఫారెస్టు ఆఫీసువారిచేత గాని, వారిచే అధికారము మంజూరుబడిన ఏ ఇతర అటవీశాఖాధికారిచేత గాని బహిరంగముగా వేలము వేయబడును.

వేలంలో పాల్గొనువారు సీలుచేయబడిన ఫారెస్టు ఆఫీసు వారి విశాఖపట్నం జిల్లా ఫారెస్టు ఆఫీసు వారి కార్యాలయములో గాని దాని అనుబంధ ఫారెస్టు రేంజి ఆఫీసులోగాని, పాల్గొనుట ద్వారా లేక వ్యక్తిగతముగా పంపించవచ్చును.

ఏ. వేణుగోపాల్,
జిల్లా ఫారెస్టు ఆఫీసరు, విశాఖపట్నం

ఆమదాలవలస కోఆపరేటివ్

అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటీ కమిటీ, లి. ఏ. 300 పంచదార ఫ్యాక్టరీ, ఆమదాలవలస

టెండరు నోటీసు

వంశధార నదిని ఆనుకుని ఉండు పంచదార ఫ్యాక్టరీ పడ్డపు తెరువున నీట ఎక్కువ నీటి చేయుటకు నీటి వేసిన పెండరు వాటులకు దర్శించిన కూపులు, నరుగుడు లోటులు, ఇతర కూపులు, తదితర అటవీ ఫలసాయము తేది 20—3—72,

తెలుగు సందేశాలతో
ఉగాది
గ్రీటింగ్ కార్డులు
పలు నగరాలనుంచి
సంపిణీకి ఏర్పాట్లు
వివిధ ప్రాంతాలలోని డీలర్లకు గ్రీటింగ్ కార్డులు చౌకగా సరఫరాచేయగలంతటి స్థాయి కింద పట్టణాలలో ఏర్పాట్లుచేశాము.
హైదరాబాద్
ప్రోగ్రెస్సివ్ సెల్స్ ప్రైవేట్ లిమిటెడ్
5-4-776 బర్కత్
విజయవాడ
మెస్సర్స్ మోడరన్ హ్యూస్ ఏజెన్సీ
గవర్నరుపేటపోస్టాఫీసు
గుంటూరు
మెస్సర్స్ కామ్రేడ్ ట్రేడర్స్
పట్టాభి బజార్
తెనాలి
మెస్సర్స్ వరళ పబ్లికేషన్స్
లాడ్ లాడ్
రాజమండ్రి
మెస్సర్స్ బెజవాడ వెంకన్న & సన్స్
సైదపరి అండ్ ప్యాన్సీ గుడ్స్ మర్చెంట్స్
మెయిన్ రోడ్
కాకినాడ
మెస్సర్స్ రాజా ఎంపోరియం
ఫ్యాన్సీ సైదపరి అండ్ జనరల్ మర్చెంట్స్
సుభాస్ రోడ్
విశాఖపట్నం
మెస్సర్స్ పి నాగరాజు & బ్రదర్స్
రిపేర్ మెంట్ స్టోర్స్
27-4-30 మెయిన్ రోడ్
చిత్తూరు
మెస్సర్స్ ఓంకార్ స్టోర్స్
పేపర్ అండ్ జనరల్ మర్చెంట్స్
శ్రీ వేదవ్యాస సెంటర్, మెయిన్ బజార్
తిరుపతి
శ్రీ వేంకటేశ్వర బుక్ డిపో
బజార్ స్ట్రీట్
పైన పేర్కొన్న నగరాలకు వరసలాలో గల డీలర్లు తమకు కావలసిన గ్రీటింగ్ కార్డులను మేము సూచించిన కంపెనీ వారివద్ద తీసుకోవచ్చు మేము ఇచ్చు నష్టకమిషన్ పైవారు కార్డులు ఇవ్వగలరు. అయితే ఒక్కమాట: ఈ నగరాలనుంచి పార్సిల్స్ పంపేందుకు ఏర్పాట్లులేవు కనుక డీలర్లు స్వయంగా వెళ్లగలరు. లేదా పంపినిన పంపినగాని కార్డులు తెప్పించుకోవాలి. ఇందుకు వసతిలేనివారు మాకే వ్రాస్తే మేము మద్రాసునుంచి కార్డులు పంపించగలము.
Script Arts
6 State Bank St. P B No 2248 Mount Road
Madras-2 Phones 85103 & 812208

కలం స్నేహితులు
మీ తీరిక సమయాలలో వినోదం, విజ్ఞానం అందించే మంచి కాలాక్షేపానికి స్వదేశంలోను విదేశాలలోను ఆదర్శవంతులైన స్త్రీ, పురుష అస్తమిత్రులను మా సంఘ సభ్యులై పొందండి.
వివరాలకు 25 పైసల స్టాంపులు పంపండి.
అభ్యుదయ కలం స్నేహితుల సంఘం,
16.9.3 అప్పర్‌రెల్లిస్ట్రీట్, విశాఖపట్నం—1

సిపిడబ్ల్యుడి. మద్రాసు
మద్రాసు, అవడి వద్ద సెంట్రల్ స్కూలు భవనములను నిర్మించునందుకు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, మద్రాసు సెంట్రల్ డివిజన్ నెం.II సి. పి. డబ్ల్యు. డి., మద్రాసు—6 వారు సీలువేసిన టెండర్లను 15—3—1972 వరకు కోరుతున్నారు. సబ్‌హెడ్ : బిల్డింగ్ వర్క్స్, నీటివరఫరా మరియు శానిటరి ఇన్‌స్టలేషన్స్‌లో నమూ.
అంచనా విలువ రు. 5,39066/—
టెండరు ఫారం రు. 15 వంతునను సేల్సు టాక్సు అదనంగావెల్లించి 13—3—1972 వరకుపొందవచ్చును. వివరములకు 1—3—72 తేది ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవచ్చును.
davp. 635(1677)71

లలితా
మోడల్ టెస్టు పేపర్లు
(జవాబులతో)
10వ తరగతి, ఇంటర్మీడియట్లకు
అన్ని పబ్లిక్ పరీక్షలలో
1, 2 పేపర్లు విడివిడిగా
లలితా అండ్ కో.,
ఎడ్యుకేషనల్ పబ్లిషర్సు,
ఏలూరు (పిన్ 457) వ.గో.జిల్లా
బ్రాంచీలు:— తెనాలి—విజయవాడ—హైదరాబాదు—20(పిన్ 33164)



ఉచిత పుస్తకములకు
"ధర్మ విజయము"
పి. బి. 1654, సికింద్రాబాదు—3

ఉగాది
ఆంధ్రప్రజ లందరికీ వారి ఉగాది పండుగ చిరస్మరణీయమైనది అవాడు వారు ఆనందకోలాహలంగా గడిపెదరు.
నృత్యములు — నాటకం, సంగీత కచ్చేరీ — సంతోషమైన సమావేశములు — ఆంధ్ర స్త్రీ అందరు ఉత్సాహంగా ఆనాడు మేలి ఆంధ్ర సరిగ చీరలను ధరించెదరు.
మీరు కొనుటకు ఆకర్షణీయమైన అనేక నమూనాలు గలవు. ఏర్ కండిషన్డ్
హాండ్‌లూమ్ హౌస్
నకు విచ్చేసి యేరి కోరి కొనండి.
ఎన్నుకొనేందుకు అన్ని ప్రాంతాల చీరలు
వెంకటగిరి, గద్వాల్, ధర్మవరం కేరళ, బెనారసి, బెంగాల్, కాశ్మీర్, యింకా యెన్నో గలవు.
హాండ్‌లూమ్ హౌస్
9, రతన్ బజారు, మద్రాసు—3.
FD5HHTv

శస్త్రచికిత్స లేకుండా విశ్రాంతి పొందగలరు

డా॥ రాయ్
బలహీనత మరియు అనేక విధములుగా సాధారణమైన మందులను తీసుకొనుటవలన జబ్బు నయమునాక విసుగు చెందిన యెడల వెంటనే 20 సంవత్సరాల అనుభవంతో ప్రఖ్యాతి గాంచిన డా॥ రాయ్ (గవర్నమెంటు రిజిష్టర్డు) సెక్సు స్పెషలిస్టు (గుప్త రోగములస్పెషలిస్టు)ను సంప్రదించి తమ జీవితమును సుఖవంతం చేసుకొనుడు. సరమల యొక్క బలహీనత మందువల్ల కాక విద్యుచ్ఛక్తి యంత్రములవలనకూడా బాగు చేయబడును. దీనివలన అతి త్వరలో విశ్రాంతి పొందగలరు.
సంప్రదించు సమయం
ఉదయం గం. 8—00 నుండి మ. 1—00
సాయంత్రం గం. 4 00 నుండి రా. 9—30
రాయ్ మెడికల్ హాల్
BRANCH OFFICE: మొదటి అంతస్తు, గాంధి నగర్, (అలంకార్ టాకీస్ ఎదుట) విజయవాడ-3
HEAD OFFICE: మొదటి అంతస్తు, పెయింట్ మీటింగ్ రోడ్, మనోహర్ టాకీస్ వద్ద సికింద్రాబాద్ (ఎ.పి.) ఫోన్: 72184.

చినగంజాంలో పోలింగ్ వాయిదా

చీరాల, మార్చి 6 : పరుచూరు నియోజక వర్గంలోని చినగంజాంలో నిన్న జరిగిన అల్లరులు కారణంగా పోలింగ్ కార్యక్రమం వాయిదావేయడింది.

అల్లరులు జరిగిన ప్రాంతానికి జిల్లా కలెక్టరు శ్రీ చంద్రయ్య, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ రాధాకృష్ణమూర్తి, ఇతర అధికారులు వెళ్లారు. పరిస్థితి అదుపులో వున్నది. చినగంజాం తప్ప ఒంగోలు జిల్లాలోని ఇతర ప్రాంతాలలో ప్రశాంతంగా పోలింగ్ జరిగినట్లు కలెక్టరు తెలియజేశారు. (స్వ. వి.)

రాజమండ్రిలో 60 శాతం పోలింగ్

రాజమండ్రి, మార్చి 6 : రాజమండ్రి నియోజకవర్గంలో నిన్న జరిగిన పోలింగులో 55 నుండి 60 శాతం వరకు పోలింగ్ జరిగినట్లు అంచనా వేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో మొత్తము 88828 మంది వోటర్లు గలరు. వీరిలో 44685 మంది స్త్రీలు. (స్వ. వి.)

మైసూరు, మహారాష్ట్రలలో ముమ్మరంగా పోలింగు

బొంబాయి, మార్చి 6 : మహారాష్ట్రలో నిన్న పోలింగు ముమ్మరంగా జరిగింది.

ఉత్తర కరాడ్‌లోని ఏడు గ్రామాలలో నూటికి నూరు వోట్లు పడ్డాయని అధికారులు తెలిపారు. ఈ ప్రాంతంలోనే కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ నిన్న ఉదయం వోటు వేశారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి సొంత గ్రామమైన గార్హాలిలో కూడా పరిస్థితి ఇదే విధంగా ఉంది. ఇక్కడ 95శాతం వోట్లుపోలయ్యాయి. 5.30లకు ఒక అరగంట ముందే పోలింగు ముగిసింది.

సతారాజిల్లాలో మొత్తం మీద 60 శాతం వోట్లు పోలయ్యాయని అంచనా.

నాగపూర్ జిల్లాలోని గ్రామాలలో 65 నుంచి 70శాతం వరకు వోట్లు పోలయ్యాయి. మహారాష్ట్ర ఆర్థిక, కార్మిక మంత్రులు పోటీ చేస్తున్నారు.

ఖండారా జిల్లాలోని దేర్‌గావ్‌లో ఒక పోలింగ్ స్టేషనులో 95 శాతం వోట్లు పోలయ్యాయి.

నిన్న మహారాష్ట్రలో జరిగిన పోలింగులో 424 మంది అభ్యర్థులు పోటీ చేశారు. అన్ని చోట్ల పోలింగు ప్రశాంతంగా జరిగిందనీ, అవాంఛనీయ సంఘటనలు జరుగలేదనీ నిన్న రాత్రి అధికారులు చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీనాయక్, ఆయన మంత్రి వర్గ సహచరులు 18 మంది, ప్రతిపక్ష నాయకులు శ్రీ కె. ఎల్. ధులుప్ (పి. డబ్ల్యు. పి.), శ్రీ ఉద్ధవంతపాటిల్, డాక్టర్ కాల్డాటె (పీషత్వు) ప్రభృతులు 56 మంది మళ్లీ శాసనసభకు పోటీ చేస్తున్నారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి వోటు వేయలేని పరిస్థితి

శ్రీ నాయక్‌కు గత నెల హెలికాప్టర్ ప్రమాదంలో దెబ్బ తగలడం వల్ల, ఆయనను పూర్తి విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సలహా ఇచ్చారు. అందువేత శ్రీ నాయక్ వోటు వేయలేకపోయారు. శ్రీమతి నాయక్ పోస్ట్ ద్వారా వోటు వేశారు.

బాగా తక్కువ పోలింగు జరిగిన ప్రదేశం సంగోలా. ఇక్కడ 38 శాతం వోట్లు పడ్డాయి.

రాష్ట్ర సహకార శాఖా మంత్రి శ్రీ ఎస్. ఏ. పాటిల్ పోటీ చేసిన ఇంధాపూర్ నియోజకవర్గములో పోలింగు ముమ్మరంగా జరిగింది. ఇక్కడ మొదటి మూడున్నర గంటలలోనే ఏభై శాతం వోట్లు పోలయ్యాయి. సాయంకాలానికి ఇది 64 శాతానికి పెరిగింది.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ ధులుప్ పోటీ చేస్తున్న కల్యాన్ నియోజకవర్గంలో 45 నుంచి 50 శాతం వరకు వోట్లు పడ్డాయి. మహారాష్ట్రలో మొత్తము మీద 55 నుంచి 60 శాతం వరకు వోట్లు పోలయినాయి.

బీహార్ లో

బీహారులో నిన్న పోలింగు జరిగిన 86 నియోజకవర్గాలలో 40 నుంచి 45 లక్షల మంది వోటు వేశారని అంచనా.

పాట్నాలో వోటింగ్ మందకొడిగా ప్రారంభమైంది.

ముజఫర్‌పూర్ పట్టణంలో ఉద్రిక్త పరిస్థితివల్ల కొంతసేపు పోలింగ్‌ను సస్పెండ్ చేయవలసి వచ్చింది. అనేక పోలింగ్ బూత్‌లలో కొంతమంది అభ్యర్థులకు ఏజంట్లే లేరు.

మైసూరులో 60 శాతం వరకు పోలింగ్

బెంగుళూరు: మైసూరు రాష్ట్రంలో నిన్న 45 నుంచి 60 శాతం వరకు వోట్లు పోలయ్యాయి. మొత్తం 216 నియోజకవర్గాలలోను నిన్న 107 స్థానాలకు వోటింగు జరిగింది.

తుమ్‌కూర్ పట్టణంలో మినహా రాష్ట్రం అంతటా పోలింగు ప్రశాంతంగానే జరిగింది. ఈ పట్టణంలో జనసంఘ్, కొత్త కాంగ్రెస్ మద్దతు దార్ల మధ్య పెద్ద సంఘర్షణ జరుగవలసిందేకాని పోలీసులు దానిని నివారించారు. ఉభయ పక్షాలవారు రాళ్ళు విసిరికొనడంలో ఒక కానిస్టేబుల్ సహా ఐదుగురు వ్యక్తులు గాయపడ్డారు. 20 మందిని కస్టడీలోనికి తీసుకున్నారు.

అత్యధిక పోలింగు అధిక అక్షరాస్యతగల దక్షిణ కనరాజిల్లా, రాష్ట్రంలోని ఇతర పట్టణాలలో తక్కువ పోలింగ్ జరిగింది.

గ్రామాలలో మహిళలు ముందుకు వచ్చి వోటు వేశారు.

దక్షిణ కనరా జిల్లాలో పురుషుల కన్నా స్త్రీలే హెచ్చుమంది వోటు వేశారు. జాలర్లు, తమ పడవలను కట్టివేసి వోటింగ్‌కు వెళ్ళారు.

అనంతపురం

అనంతపురం, ధర్మవరం, కదిరి, పల్లమడ నియోజకవర్గాలలో పోలింగు మందకొడిగా జరిగింది. ధర్మవరంలో మాత్రం స్త్రీలు చురుకుగా వోటింగులో పాల్గొన్నారు. అనంతపురంలో ఉదయం 11 గంటలకు 11 శాతం వోట్లు మాత్రమే పోలయినాయి. (స్వ. వి.)

నక్సలైట్ల బెడదవున్న పాల్వంచ, ఎల్లందులో 60 శాతం పోలింగ్

కొత్తగూడెం, మార్చి 6 : నక్సలైట్ల బెదరింపులు ఉన్నప్పటికీ పాల్వంచ, ఎల్లందు నియోజకవర్గాలలో సుమారు 60 శాతం వోట్లు నిన్న పోలయినట్లు అంచనా వేశారు. పోలింగ్ కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది.

పాల్వంచ నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలకు విశేషరుల బృందం వెళ్లినప్పుడు కొండ జాతుల ప్రజలు, లంబాడీలు తమ సాంప్రదాయ దుస్తులతో కేంద్రాల ముందు బారులు తీర్చి నిల్చుండటం కనిపించింది.

ములకలపల్లి గ్రామంలో మొదట 3గంటలలో 324 వోట్లు పోలయినవి. వీరిలో ముగ్గురు ఆంధులు కూడా ఉన్నారు.

కొత్తగూడెం బొగ్గు గని పట్టణ ప్రాంతంలో అధిక సంఖ్యలో వోటర్లు పోలింగ్‌లో పాల్గొన్నారు. పోలింగు కార్యక్రమం ప్రారంభం కావటానికి ముందే వోటర్లు బారులు తీర్చి కేంద్రాల ముందు నిల్చున్నారు. అనేక మంది స్త్రీలు పసిపిల్లలను ఎత్తుకుని వోటు వేయటానికి వచ్చారు.

ఎల్లందు నియోజకవర్గంలో మొత్తం 14 మంది గుడ్డివారు వోట్లు వేశారు. గాంధినగర్‌లో ముగ్గురు రెండు వంతుల సంఖ్యలో వోట్లు వేశారు.

మారుమూల గ్రామాలకు కూడా జిల్లా కలెక్టరు శ్రీ పార్థసారథి, పోలీసు సూపరింటెండెంట్ ఆర్. కె. రాం వెళ్లి ఏర్పాట్లను తనిఖీ చేశారు. (స్వ. వి.)

భీమవరం నియోజక వర్గంలో అధిక సంఖ్యలో స్త్రీల వోట్లు

భీమవరం, మార్చి 6 : భీమవరం నియోజకవర్గంలో నిన్న పోలింగ్ చురుకుగా జరిగింది. భీమవరం పట్టణంలో 70 శాతం వోట్లు పోలయినట్లు అంచనా. నియోజకవర్గంలోని గ్రామాలలో సుమారు 80 శాతం వోట్లు పడ్డాయి. నియోజకవర్గంలో పురుషుల కంటే స్త్రీలే అధిక సంఖ్యలో వోట్లు వేశారు. ఏవో కొన్ని చోట్ల చిన్న చిన్న సంఘటనలు తప్పితే మొత్తం మీద పోలింగ్ ప్రశాంతంగా సాగిపోయింది. (స్వ.వి.)

వినండి
జెమినీవారి
రేడియో ప్రోగ్రాం
7—3—72 మంగళవారం
రాత్రి 9—30 గంటలకు
వివిధ భారతిలో
కలెక్టరు
జానకి
ప్రత్యేక కార్యక్రమం

కాశ్మీర్ సమస్యపై అమెరికా, చైనాల కుట్ర

ప్రధాని విమర్శ : భారత్‌కు ప్రమాదం రాబోయే సూచనలు కలవని హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 6 : నిక్సన్—చౌఎన్—లైల సంయుక్త ప్రకటనలో కాశ్మీర్‌సమస్యను ప్రస్తావించడాన్నిబట్టి భారత్‌కు ప్రమాదం రాబోతున్నదని సూచనగా తెలుస్తున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు.

మనదేశ అంతరంగిక వ్యవహారాలతో ఇతర దేశాలకు నిమిత్తం లేదని ఆమె ఖండితంగా చెప్పారు.

ఢిల్లీ శివార్లలోని మెహరౌలీ వద్ద నిన్న జరిగిన ఎన్నికల ప్రచార సభలో శ్రీమతి గాంధి మాట్లాడుతూ పరిష్కృతమైన కాశ్మీర్ సమస్యను పెకింగ్ చర్చలలో చైనా ప్రస్తావించటం పట్ల విచారం వ్యక్తపరచారు.

శ్రీమతి గాంధి తమ ప్రసంగంలో ఇంకా యిలా వివరించారు:

"మనదేశం పటిష్టం కాకుండా వుండేందుకు ఇతర దేశాలు మన అంతర్గంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకుంటున్నవి.

భారతదేశం ఏ దేశం పైనా దాడి చేయాలన్న ఉద్దేశ్యంతో లేదని మనం అనేకసార్లు స్పష్టం చేశాము. పాకిస్తాన్‌తో సహా అన్ని దేశాలతోను స్నేహం చేయడానికి భారత్ కృషి చేస్తున్నది.

అమెరికాతో స్నేహం చేయడానికి భారత్ సదా ప్రయత్నించింది. అయితే మనం మన విధానాలను సిద్ధాంతాలను ఒదులుకునేది లేదు. కాని అమెరికా తన విధానాలకు అనుగుణంగా మనం వ్యవహరించాలని ఉద్దేశపడుతున్నది. ఇందుకు భారత్ ఆమోదించలేదు.

మూడవ దేశం జోక్యం లేకుండా భారత్‌తో నేరుగా చర్చలు జరుపడానికి పాకిస్తాన్ ముందుకు రావాలి. భారత ఉపఖండంలో శాంతి సాధనకు ఈ చర్చలు తోడ్పడతాయి.

నెల్లూరు జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్

నెల్లూరు, మార్చి 6: ఏవో ఒకటి రెండు సంఘటనలు తప్ప నెల్లూరు జిల్లాలో నిన్న 6 నియోజక వర్గాలలో ప్రశాంతంగా పోలింగ్ కార్యక్రమం ముగిసింది. అన్ని నియోజకవర్గాలలో బాగానే వోట్లు పడినట్లు తెలుస్తున్నది.

కావలిలో జరిగిన ఒక సంఘటనలో సమితి అధ్యక్షుడు శ్రీ యానాదిరెడ్డి గాయపడ్డారు. నెల్లూరులో ఇద్దరు అభ్యర్థులకు చెందినవర్గాల మధ్యకొట్లాటలలో ఆరుగురు గాయపడ్డారు.

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది ఊళ్లలో ఆంధ్రపత్రిక దినపత్రిక, నచిత్ర వారపత్రిక మరియు భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు		జిల్లా
జడ్‌చర్ల	—	మహబూబ్‌నగర్
జగిత్యాల	—	కరీంనగర్
కాకుమాను	—	గుంటూరు
డోర్నకల్	—	ఖమ్మంమెంట్

సర్క్యులేషన్ మేనేజరు, ఆంధ్రపత్రిక

అగ్రికల్చరల్ మార్కెటు కమిటీ
మార్కాపురం
ఆఫీసు గిద్దలూరు
ముఖ్య ప్రకటన
ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు పశుగణ) మార్కెట్ల చట్టం 1966 క్రింద, మార్కాపురం, గిద్దలూరు తాలూకాలు ప్రకటిత ప్రాంతముగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే అగ్రికల్చరల్ మార్కెటుకమిటీ, మార్కాపురం 31—12—1969వ తేదిన స్థాపించబడినది.
పై ప్రకటిత ప్రాంతములలో వడ్లు, బియ్యము, జొన్నలు, సజ్జలు, రాగులు, కొర్రలు, శనగలు, కంది, పెసర, మినుములు, ఉలవలు, పచ్చిమిర్చి, యెండు మిర్చి, పొగాకు (నాటు, వర్జీనియా) ధనియాలు, ప్రత్తి, ప్రత్తి గింజలు, వేరుశనగ, ఆముదాలు, నూగులు, ఉల్లిగడ్డలు, బెల్లము, గోధుమ మొదలగువాటిని ప్రకటిత వ్యవసాయ పంటలుగా గజెట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రకటించినది. ఈ పంటలను మార్కెటు కమిటియొక్క ప్రకటిత ప్రాంతములో వ్యాపారముచేయువారు చట్టమునందలి సెక్షన్ 7 (1) మేరకు నిర్ణీత ఫీజుచెల్లించి లైసెన్సు పొందవలెను. చట్టమునందలి సెక్షన్ 12 (1) మేరకు నిర్ణయించబడిన, మార్కెటు ఫీజు చెల్లించవలెను. అట్లు చెల్లించని వారు చట్టమునందలి సెక్షన్ 23 ప్రకారము500రూపాయలవరకు జరిమానాతో శిక్షించబడ గలరు.
మార్కెటు కమిటీ లైసెన్సులు ప్రతి సంవత్సరము ఏప్రియల్ నెలతో ప్రారంభమై మార్చినెలతో అంతమయ్యే ఆర్థిక సంవత్సరమునకు జారీ చేయబడును. లైసెన్సు రిన్యూవలు చేయగోరువారు మార్చి నెల ఆఖరులోగా లైసెన్సు ఫీజు చెల్లించి, లైసెన్సు పొందవలెను. ఆటుల చెల్లించనివారు ఏప్రియల్ 15వ తేదివరకు లైసెన్సు ఫీజు మీద రూపాయకు 0—10 పైసలు చొప్పునను, ఏప్రిల్ 15 నుంచి ఆ నెలాఖరు వరకు రూపాయకు0.25 పైసలు చొప్పునను పెనాల్టీ చెల్లించ వలసియున్నది. పై ప్రకారము 1972—73 సంవత్సరానికి లైసెన్సులు పునరుద్ధరించుకొనని వ్యాపారస్థులు 500 రూపాయల వరకు జరిమానాతో శిక్షించబడగలరని యిందు మూలముగా తెలియచేయటమైనది.
(సం.) యం. సూర్యనారాయణశాస్త్రి,
పర్చేస్‌ఇన్‌చార్జి & అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్, ఇన్‌చార్జి, ఒంగోలు.
(సం.) జె. వి. రాఘవయ్య,
అసిస్టెంట్ సెక్రటరీ.

Printed and Published for Nageswara Rao Estates Pvt. Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad. Phone: Vsa. 75667 & 75228

పోలింగు విశేషాలు

బెంగుళూరు, మార్చి 6 : బసవన్‌గుడి నియోజకవర్గంలోని వినోబా నగర్ వోటర్లు వోటు వేయడానికి సిగ్గుపడినట్లు కనిపిస్తుంది. ఈ గ్రామానికి రవీంద్రభలబ్రైట్ లో పోలింగ్ బూత్ ఏర్పాటు చేశారు. మొత్తం 441 మంది వోటర్లలోను నిన్న పోలింగు నుగానే రికి 48 మంది మాత్రం వోటు వేశారు.

ఈ బూత్‌లోమధ్యాహ్నం 12.30కి మూడేమూడు వోట్లు పడ్డాయి.

✦ ✦ ✦

108 ఏళ్ల వృద్ధ వోటింగ్

నంగళూరులోని ఒక బూత్‌లో 108 ఏళ్ళ వృద్ధు గనేకోటియన్ మరొకరి సహాయంతో వోటు వేశాడు. 84 ఏళ్ళ వృద్ధురాలు ఒకామె ఇక్కడ మరో బూత్‌లో ఎవరిసహాయం లక్కరలేకుండానే వోటు వేసింది.

✦ ✦ ✦

హుబ్లీ—గ్రామీణ నియోజకవర్గంలోని లామింగ్టన్ హైస్కూల్ బూత్‌లో 105 ఏళ్ళ వృద్ధ వోటు వేశాడు.

హుబ్లీ పట్టణంలోని ఒక బూత్‌లో మార్కింగ్ ఇంక్‌లోని లోపంవల్ల పోలింగ్‌ను కొంతసేపు నిలిపి వేయవలసి వచ్చింది.

✦ ✦ ✦

హుబ్లీ పట్టణం నియోజకవర్గంలో అత్యధిక పోలింగ్ జరిగిన వోట్లు ముస్లిం, హరిజన వాడలు. ముస్లిం ప్రాంతాలలో 85 నుంచి 90 శాతం, హరిజన వాడలలో 80 నుంచి 85 శాతం వోట్లు పడ్డాయి.

✦ ✦ ✦

మైసూరు రాష్ట్రంలోని మంకుర్ పట్టణంలోని ఒక పోలింగ్‌బూత్‌లో పోలింగ్ ఆఫీసర్ అప్రమత్తతవల్ల మూడు దొంగవోట్లు దొరికాయి. దొంగ వోట్లు వేయడానికి ప్రయత్నించిన ఆ ముగ్గురిని పోలీసులకు అప్పగించారు.

ఈ దొంగ వోట్లు వేసిన వారిలో ఒకడు ఒక కూలీ. ఆ పట్టణంనుంచి ఒక నెల రోజుల క్రితం బదిలీ అయిపోయిన ఒక ప్రభుత్వోద్యోగి తరపున వోటు వేయవలసినదిగా తనను ఒక రాజకీయ పార్టీ స్థానిక నాయకుడు అడిగినట్లు అతడు పోలింగ్ ఆఫీసర్‌కు చెప్పాడు.

✦ ✦ ✦

దక్షిణ కనరా జిల్లాలోని అనేక పోలింగ్ స్టేషన్ల వద్ద ఆవు, దూడ (కొత్తకాంగ్రెస్ ఎన్నికల చిహ్నం)అను కట్టి ఉంచారు.

గోద్రెజ్ వస్తువులు అమ్ముటకు
డీలర్లు కావలెను
ఈ క్రింది పట్టణములలో గోద్రెజ్ స్టీలు పర్చిషర్సు, బీరువాలు, రిఫ్రిజిరేటర్లు, వగైరా అమ్ముటకు మా డీలర్లుగా పనిచేయుటకు దరఖాస్తులు కోరబడు చున్నవి.
1. పాలకొల్లు, 2. భీమవరం 3. తణుకు 4. తాడేపల్లిగూడెం 5. అమలాపురం 6. రాజోలు 7. తుని 8. అనకాపల్లి 9. పార్వతీపురం 10. బొబ్బిలి 11. సింగపేట.
ఇతర వివరములు ఈ క్రింది వారినుండి తెలుసుకొన వచ్చును.
జనరల్ మేనేజరు,
సదరన్ ఏజన్సీస్, గోద్రెజ్ స్టోర్సు, మెయిన్ రోడ్డు, రాజమండ్రి

వ్యాపార ప్రకటన
డిస్ట్రిబ్యూటర్లు / ఏజంట్లు / సబ్ ఏజంట్లు
నియామకం
ఈ క్రింద తెలిపిన పబ్లిక్ లిమిటెడ్ కంపెనీచే ఉత్పత్తిచేయబడు వనస్పతి, రిఫైన్డ్ ఆయిల్, ఇతర వెజిటబుల్ ఆయిల్ ప్రొడక్టులు, మరియు పశువుల దాణా యితర ఉప—ఉత్పత్తులకు ఆంధ్రప్రదేశ్, మైసూరు, తమిళనాడు, కేరళ రాష్ట్రములలో డిస్ట్రిబ్యూటర్లు/ఏజంట్లు / సబ్—ఏజంట్లుగా నియమించబడుటకు హోల్‌సేల్, రిటైల్ వ్యాపార ప్రముఖుల నుండి దరఖాస్తులు కోరబడ్డాయి.
ఆసక్తిగల డీలర్లు దరఖాస్తులతో పూర్తి వివరములు తెలియ పర్చుతూ రు 25 (ఇరవైయైదు రూపాయలు) మాత్రం మనీ ఆర్డరు ద్వారా లేక డిమాండు డ్రాఫ్ట్ ద్వారా కోరమండల్ మిల్సు లిమిటెడ్, హైదరాబాద్ పేర్న చెల్లించి తమ దరఖాస్తులను రిజిస్టరు చేయించు కొనవలెను. సదరు దరఖాస్తులు మేనేజింగ్ డైరెక్టరుగారికి కంపెనీ రిజిస్టర్డు ఆఫీసు, 6—1—69/2/1, సయీద్ నంజల్, సైఫాబాద్, హైదరాబాద్—4 అను చిరునామాకు 15—3—1972 తేదీలోపు అందునట్లు పంపవలెను.
గమనిక :— ఆమోదించని దరఖాస్తు తాలూకు రిజిస్ట్రేషను ఫీజు వాపసు చేయబడును
రావూరి వెంకటేశ్వర్లు గుప్త
సాల్లేటి నారాయణ శెట్టి

కావేరి బ్రాండ్
స్టేబుల్ బ్లీచింగ్‌పౌడర్
నీటిలో కాలుష్య నిర్మూలనకూ, బట్టలు చలువచేయటానికి పరిసరాల పారిశుద్ధ్యానికి

మెట్టూర్ కెమికల్ & ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్
మెట్టూర్ డామ్-2, సేలం జిల్లా, తమిళనాడు

మీ ఇంటి అందమే మీ ఆనందము

మీరు కట్టించు ఇల్లు, మీ జీవితాంతము కష్టపడి, పొదుపుగా చేర్చబడిన మీ కష్టార్జితముతో కొన్న స్థిరాస్తి. కన్న కలలు నిజమయ్యే శుభసమయము దీనివల్ల కలుగు ప్రయోజనములను, మీ తరువాత తరములవారికికూడా శాశ్వతపరచుటకుగాను, కె.సి.పి. & దుర్గా సిమెంటుతో కట్టండి.
స్థిరముగా శాశ్వతముగా కట్టండి! కె.సి.పి. & దుర్గా సిమెంటునుపయోగించండి. ఆ సిమెంటు మీకు కావలసిన గుణములకంటే అధిక మోతాదులలో కల్గియున్నది. అంతేకాదు, ఇది గట్టిబడుట, బీటలు వారకుండుట. త్వరగ గడ్డకట్టుట, చూడచక్కని మేలురకపు చక్కదనమును కన్పింపజేయుట మొదలగు గుణములను గల్గియున్నది. అంతేకాదు. కె.సి.పి. & దుర్గా సిమెంటుయొక్క ప్రత్యేకత ఏమాత్రం కల్తీ జరిగినా మీకే తెలుస్తుంది!
కె.సి.పి. & దుర్గా సిమెంటు
తయారుచేయువారు:
ది కె.సి.పి. లిమిటెడ్,
38, మౌంటు రోడ్, మద్రాసు-6
ది ఆంధ్రా సిమెంటు కంపెనీ లిమిటెడ్.
సేల్స్ ఆఫీసు—విజయవాడ
SISTA'S-KCP-168-TEL